ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 250, పేజీలు : 12 వెల : 6.50

నటి సోనాలీ హత్యవెనుక రూ. 10కోట్ల డీల్ !
9లో

'కాంగ్రెస్‌కు రాహుల్ ఒక్కడే ప్రత్యామ్నాయం'

# మధ్యతరహా ప్రాజెక్టులకు ప్రాధాన్యం



## నైపుణ్యాభివృద్ధి రంగాల్లో యువతకు ఉపాధికల్పన
## కొత్త పారిశ్రామిక విధానం అమలులో ప్రత్యేక బాధ్యత
## కార్మికుల భద్రతకు చర్యలు: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా (ఎంఎస్ఎంఇ) ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. నైపుణ్యాభివృద్ధి రంగాల్లో యువతకు ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు వీలుగా ప్రభుత్వపరంగా పెట్టుబడి. విద్యుత్తు చార్జీలు తదితరంశాల్లో రాయితీలు కల్పిస్తామన్నారు. ఉద్యోగ అవకాశాలను యువతకు అందుబాటులోకి తీసుకుని రావడానికి అనుగుణంగా పారిశ్రామిక వ్యవస్థను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఆ దిశలో పురోగతిపై ఆయన అధికారులనుంచి ఎప్పటికప్పుడు సమాచార నివేదికలను తెప్పించుకుంటున్నారు. ఈ సందర్భంలోనే సిఎం జగన్ అధికారులు. నూతన పారిశ్రామిక విధానాన్ని ఉపాధి అవకాశాలకల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించాలన్నారు. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.

మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాల జాప్యాన్ని తగ్గించడం, అందుకోసం మౌలిక సదుపాయాలను వృద్ది చేయడం. వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు గత నివేదికలను సిఎం జగన్‌కు ప్రస్తావించి ఆ దిశలో చర్యలు ఎంత వరకు వచ్చింది అడిగి తెలుసుకుంటున్నారు. అధికారులు పారిశ్రామిక విధాన ముసాయిదాలో ప్రతిపాదించిన అంశాలు సంతృప్త స్థాయిలో ఉన్నప్పటికి మరింత వేగవంతంగా ఆ దిశలో కార్యచరణ ఉండాలని అధికారులకు కొన్ని కీలక సూచనలు చేసారు. ఎంఎస్ఎంఈల అభివృద్ధికి పూర్తిగా ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచించారు. వస్త్ర తయారీ పరిశ్రమలకు నెలవైన ఎపిలో 'టోరె' సహా ఎన్నో పరిశ్రమలు ప్రతీకలుగా నిలిచాయని తెలిపారు. వస్త్ర పరిశ్రమ ప్రగతిలో మరింతగా రాణించేందుకు అన్వేషించాల్సిన మార్గాలపై, వనరులను ఉపయోగించుకుని కొరతలు, వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం, ఎంఎస్ఎంఈల పట్ల ప్రత్యేక శ్రద్దను కన్పర్చాలన్నారు.

ఈ క్రమంలో ప్రతిజిల్లాలో మూడో జాయింట్ కలెక్టరుకు ఎంఎస్ఎంఈల బాధ్యతను అప్పగిస్తోందని తెలిపారు. జిల్లా ల్లో పరిశ్రమల అవసరాలు గుర్తించాలన్నారు ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25 శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. ఎంఎస్ఎంఈలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనల నుండి మినహాయింపును ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సూక్ష్మ, చిన్న. మధ్య తరహా పారి శ్రామిక రంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల ≫2



ఆదివారం గుజరాత్‌లోని మోథేరా గ్రామంలో సోలార్ ప్లాంట్లను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# దేశంలో తొలి 'సూర్య గ్రామం'

## గుజరాత్‌లోని మోథేరా అంతటా సౌరవిద్యుత్ వెలుగులే

## నేడు మరిన్ని ప్రాజెక్టులు ప్రారంభం

**గాంధీనగర్, అక్టోబరు 9:** దేశంలోని మొట్టమొదటి సంపూర్ణ సోలార్‌విద్యుత్‌గ్రామాన్ని ప్రధానిమోడీ ప్రకటించారు. మూడురోజుల పర్యటనకోసం గుజరాత్‌కువెళ్లిన ప్రధానిమోడీ ఆదివారం సాయంత్రం దేశంలోనే తొలి 24 గంటలుపనిచేసే సోలార్ విద్యుత్‌గ్రామంగా మెహసానా జిల్లాలోని మోథేరా గ్రామాన్ని ప్రకటించారు. ప్రాంత ప్రజలకు శరద్‌పూర్ణిమ, వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని సూర్యదేవాలయం ఉన్న గ్రామంగా మోథేరా దేశానికి తెలుసనని ఇకపై ≫2



## వికేంద్రీకరణ ఉద్యమం ఉధృతం చేస్తాం
### మా ప్రభుత్వానికే విజన్ ఉంది: మంత్రి ఆదిమూలపు

**ఒంగోలు, అక్టోబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని వికేంద్రీకరణపై మంత్రి ఆదిమూలపు సురేష్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒంగోలులోని క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజధాని కోసం అంటూ పాదయాత్ర చేస్తున్న వాళ్లు రైతుల్లా కనిపించడం లేదని ఆరోపించారు. ఓ అజెండా ప్రకారం చంద్రబాబు చెప్పినట్లుగా వారు చేస్తున్నారన్నారు. పాదయాత్రలో పాల్గొన్న వాళ్ల చంద్ర ≫2

## దేవిక కుటుంబానికి 10 లక్షల సాయం
### సిఎం జగన్ వెల్లడి

**విజయవాడ,అక్టోబరు9, ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ జిల్లా కాండ్రేగుల కురాడ గ్రామంలో పెళ్లికి నిరాకరించదనే కక్షతో ఓ ఉన్మాది హత్య చేసిన దేవిక కుటుంబానికి సిఎం జగన్ రూ.10లక్షల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ హతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. దేవిక కుటుంబాన్ని అధికారులు పరామర్శించి వారికి భరోసా కల్పించాలన్నారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందనే విషయాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. ఇప్పటికే సిఎం ఈకేసులో దిశ చట్టప్రకారం నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కాకినాడ జిజిహెచ్‌లో రిమాండ్ ఖైదీ మృతి

**కాకినాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త బ్యూరో:** రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న కృష్ణా జిల్లాకు చెందిన పళని హరీష్‌కుమార్ (38) కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కాకినాడ 1వ పట్టణ పోలీసులు తెలిపారు. కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన హరీష్‌కుమార్ హత్యా నేరంతో ఈ ఏడాది జూన్ నెలవరకూ కృష్ణాజిల్లా సబ్ జైలులో ఖైదీగా ఉండేవాడు. ఆ తర్వాత రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. ఇతను గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించిన సెంట్రల్ జైలు సిబ్బంది రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఈనెల 7వతేదీన కాకినాడ జిజిహెచ్‌కు తీసుకువచ్చారు. జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్లు జిజిహెచ్ వైద్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మృతిపై స్థానిక 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

# అందరి ఐక్యతకే భారత్ జోడో..



## దేశాన్ని కుల, మతాల వారీగా విభజిస్తున్న బిజెపి
## ఆరెస్సెస్, బిజెపి నేతలు దేశానికి ఏంచేశారు?
## ఇందిర, రాజీవ్ దేశం కోసం ప్రాణాలిచ్చారు
## ఎఐసిసి అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున ఖర్గే

**విజయవాడ, అక్టోబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేసే అరుదైన అవకాశం తనకు వచ్చిందని ఆ పార్టీ సీనియర్ నేత, ఎఐసిసి అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న నాయకులు మల్లిఖార్జున ఖార్గే అన్నారు. తనను ఎన్నుకుంటే, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులను ఆయన కలిసి ఈ మేరకు విజ్ఞప్తి ఏస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రోజు తెలుగు రాష్ట్రాల్లో ఆయన పర్యటించారు. ఉదయం హైదరాబాద్‌కు వచ్చిన మల్లిఖార్జున ఖార్గే మధ్యాహ్నం మూడు గంటల సమయంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఎపి తరపున ఎపిసిసి అధ్యక్షులు సాకే శైలజానాథ్ స్వాగతం పలకగా, సీనియర్ నేతలు కెవిపి రామచంద్రరావు, కొప్పుల రాజు, జెడి శీలం, గిడుగు రుద్రరాజు, మస్తాన్‌వలి, తులసీరెడ్డి, హర్ష కుమార్‌లు వారితో పాటు ఉన్నారు. అక్కడి నుండి ర్యాలీగా విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తీసుకువచ్చారు. ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల్లో ఓటు హక్కు వినియో గించుకోనున్న ఎపి పక్షాన కర్నూలులో ఏర్పాటు చేసి ఎన్నికల కేంద్రంలో 350మంది పిసిసి డెలిగేట్లు ఓటు వేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సీనియర్ నాయకులతో ప్రత్యేకంగా ఆయన సమావేశమయ్యారు. తన మనసులోని బావాలు ఆలోచనలను వారికి వివరించారు. ఈ నెల 17న జరిగే ఎఐసిసి అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం తాను విజయవాడ వచ్చానని, అందరూ మద్దతు తెలపాలని, పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని హామీనిచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేసి అరుదైన అవకాశం తనకు వచ్చిందని, తాను ఇప్పటికే పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా ఉన్నానని గుర్తు చేశారు. సుదీర్ఘ కాలం పాటు కర్ణాటక రాష్ట్రంలో రాజకీయం ≫11

# ప్రతి రూపాయికి లెక్కలున్నాయి..



## రూ.1,70,000 కోట్లను డివిటి ద్వారా ప్రజలకు నేరుగా ఇచ్చాం
## మూల ధన వ్యయం మెరుగుపడింది
## వేస్ అండ్ మీన్స్ అనేది రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన సదుపాయం
## ఓవర్ డ్రాఫ్ట్ అనేది అదనపు అప్పు కాదు
## టిడిపి ప్రభుత్వ హయాంలో 8.49 శాతానికి అప్పు తెస్తే, మేం 6.96 శాతానికి తెచ్చాం
## ప్రతిపక్షాలవన్నీ అసత్య ఆరోపణలు: ఆర్థిక మంత్రి బుగ్గన

**సచివాలయం. అక్టోబరు 9. ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు, రైతులకు అనేక సంక్షేమ పథకాలు నేరుగా అంది వారి అవసరాలు తీరుతుంటే అది చూసి ఓర్వలేక టిడిపి సీనియర్ నేత యనమల రామకృష్ణుడు, ఇతర టిడిపి నేతలు ప్రభుత్వంపై అసత్య అరోపణలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, ఉపాధి శిక్షణ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల సంక్షేమంకోసం అనేక పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. అయితే ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆయన పార్టీ నేతలు ఎపి మరో శ్రీలంకగా మారబోతోందని కొన్ని నెలల క్రితం అసత్య ప్రచారం చేశారు, ఇప్పుడెమో నైజీరియా, జింబాబ్వే అంటూ మరోసారి అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2020-21 సంవత్సరంలో కరోనా మహమ్మారి ప్రపంచ వ్యాప్తంగా విజృంభించింది. మన రాష్ట్రంలో కూడా కరోనా విలయతాండవం చేసింది. కరోనా వలన రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం సుమారు రూ.8 వేల కోట్లు తగ్గింది. కరోనా సమయంలో మహమ్మారి కట్టడికి, కోవిడ్ వైద్యానికి, టెస్టింగ్‌లకు, కోవిడ్ సెంటర్‌ల నిర్వహణకు, ఉచిత బియ్యం సరఫరాకు అదనంగా రూ.7130 కోట్లు అయిందన్నారు. కరోనా వలన పేద, మధ్య తరగతి ప్రజలు ఇళ్ల నుండి బయటకి రాలేక ఉపాధి కోల్పోయారు. ఇలాంటి తరుణంలో ప్రజల ప్రాణాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వానికి ఆదాయవనరులు పడిపోతున్నా డిబిటి ద్వారా ప్రజల ఖాతాల్లో నేరుగా రూ.57,512 కోట్లు జమ చేసి ప్రజలను ఆదుకున్నా ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్ర అప్పులు 8 లక్షలకోట్లు అనే లెక్కలు ఎక్కడ నుంచి వచ్చాయో మాకు తెలీదు, అది పచ్చిఅబద్ధమన్నారు. వాస్తవాలు, గణాంకాలతో రుజువుచేయగలరాని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. రాష్ట్ర అప్పు పబ్లిక్ సెక్టార్‌యూనిట్ల తీసుకున్న అప్పులుతో కలుపుకొని రూ.1,71,176 కోట్లు అనే విషయాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. గత టిడిపి ప్రభుత్వం 2019లో దిగిపోతూ రూ.40 వేల కోట్ల వర్క్సల బిల్లులను పెండింగ్ పెడితే, ఆ బిల్లులు మన ప్రభుత్వంపై పెనుభారం అయినాయన్నారు. విద్యుత్ కొనుగోలు మరియు పంపిణి సంస్థలకు సంబంధించిన అప్పును రూ.46,200 కోట్లు మేర అదనంగా పెంచేసి విద్యుత్ రంగాన్ని కోలుకోలేని రీతిలో దెబ్బతిశారని విమర్శించారు. దురదృష్టకరమైన రాష్ట్ర ≫2

# 3 రాజధానులు ఓ నాటకం

## •ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి •కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 సూత్రాలు అమలు •ఎపికి ప్రథమ ద్రోహి కెసిఆర్



**కుప్పం, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఎపిలో మూడు రాజధానుల అంశం ఓ నాటకమని సచివాలయం ఎక్కడ ఉంటే దాన్నే రాజధానిగా పిలుస్తారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి డా।। తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని అమరావతిలో హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం అన్నీ ఉన్నాయన్నారు. అమరావతి రాజధాని రాయలసీమకే అనుకూలమని విశాఖకు తరలిస్తే నష్టపోయేది రాయలసీమేనన్నారు. కర్ణాటకలోని బెంగళూరు, బెల్గాంలో రెండు అసెంబ్లీలు ఉన్నాయని అలాగని బెల్గాం కర్ణాటక రాజధాని అయిపోతుందా అని ప్రశ్నించారు. అవసరం ఉంటే వైజాగ్‌లో అసెంబ్లీ కట్టుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రభంజనంలా కొనసాగుతోందన్నారు. ఇప్పటికే కేరళ, తమిళనాడులో ప్రజలు బ్రహ్మరథం పట్టారని ప్రజల్లో కాంగ్రెస్ రావాలనే ఆకాంక్ష ఉందన్నారు. ఈనెల 14న రాయదుర్గం మండలం డి.హీరేహాళ్, ఓబుళాపురంలో రాహుల్ పాదయాత్ర ప్రవేశిస్తుందన్నారు. అనంతరం ఈనెల 18-22 తేదీల్లో కర్నూలు జిల్లాలో 98కి.మీ.ల పాదయాత్ర ఉంటుందన్నారు. తెలంగాణా సిఎం కెసిఆర్ ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రథమ ద్రోహి అని నిప్పులు చెరిగారు. కెసిఆర్ ఏర్పాటుచేసిన భారత రాష్ట్ర సమితి '(బిఆర్ఎస్) పార్టీ ఎపిలో విఆర్ఎస్‌గా ఉంటుంద ≫2



## దేశమంతా తిరుమలేశుని వైభవోత్సవాలు
## డిసెంబర్‌లో ఒంగోలు, జనవరిలో ఢిల్లీ
## అహ్మదాబాద్‌లో ఆలయానికి త్వరలో భూమిపూజ : టిటిడి ఇఒ ధర్మారెడ్డి
2లో

## వైఎస్సార్సీ నేత దారుణ హత్య



హత్యకు గురైన రామకృష్ణారెడ్డి (ఫైల్)

### పిఎం రిపోర్టులో 21 చోట్ల కత్తిపోట్లు
### మృతదేహంతో రాస్తారోకో
### కుటుంబానికి సిఎం జగన్ ఫోన్‌లో పరామర్శ

**హిందూపురం, అక్టోబరు 9 ప్రభాతవార్త :** ప్రశాంతతకు మారుపేరు అయిన హిందూపురంలో వైఎస్సార్సీ మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి స్వగ్రామం చౌళూరులో తన ఇంటి వద్ద దారుణహత్యకు గురికావడంతో ఈ ప్రాంతవాసులు ఉలిక్కిపడ్డారు. రాజకీయవర్గాల్లో తీవ్ర కలకలం రేపిన సంఘటనకు సంబంధించి వివరాలు.... వైఎస్ జగన్ పార్టీ పెట్టినప్పటినుండి ఈ ప్రాంతంలో జెండా పట్టిన తొలి నేతగా సమన్వయకర్తగా గుర్తింపుపొందిన చౌళూరు రామకృష్ణారెడ్డి (రాము)ను గుర్తుతెలియని వ్యక్తులు కళ్లల్లో కారం కొట్టి వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరికి చంపగా పోస్టుమార్టం రిపోర్టులో 21 చోట్ల నరికిన గుర్తులు కనిపించాయి. హత్య జరిగిన సమయం దాదాపు 9 గంటలప్రాంతం నుండి ఈ ప్రాంతం వైఎస్సార్సీ కార్య కర్తల ఆందోళనలతో ఉద్రిక్తత తలెత్తింది. ఆసుపత్రికి తరలించేలోపే చనిపోగా రాత్రికి రాత్రి జిల్లా ఎస్పి, ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. కాగా వైఎస్సార్సీ నియోజకవర్గం ఇన్‌చార్జ్, ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ వ్యతిరేక వర్గంలో ఒకరుగా వున్న చౌళూరు రాము హత్యకు గురికా వడం పార్టీ విభేదాలే కారణమని ఇది రాజకీయ కక్షతోనే జరిగిందని మృతుని తల్లి నారాణయమ్మ తీవ్రంగా ఆరోపించింది. ఎంఎల్‌సి ఇక్బాల్‌తో పాటు పిఎ గోపి, రవికుమార్, మాజీ ఎంపిపి నంజుండరెడ్డి, తదితరులు హత్య చేశారని ఆమె తీవ్ర ఆవేదనతో మీడియాకు తెలిపింది. ఆసుపత్రికి వచ్చిన అర్బన్ సిఐ జిటి నాయుడు, ఇతర పోలీసులను ఉద్దేశించి మీరే ఈ హత్య చేయించారని కూడా ఆమె ఆరోపించింది. ≫11





ఆదివారం ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అఖిల భారత వైశ్ మహాసమ్మేళన్‌లో ప్రసంగిస్తున్న సమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు డా. గిరీష్ కుమార్ సంఘీ. హాజరైన ప్రతినిధులను చిత్రంలో చూడవచ్చు.

# రాజకీయాల్లో న్యాయమైన వాటా కోసం ఉద్యమిద్దాం

## వైశ్ సామాజికవర్గానికి డా. గిరీష్‌కుమార్ సంఘీ పిలుపు

**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 9:** వైశ్ సామాజికవర్గం రాజకీయాల్లో తమకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం ఉద్యమం చేయాలని వైశ్ మహాసమ్మేళన్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీసభ్యుడు గిరీష్‌కుమార్ సంఘీ పిలుపునిచ్చారు. అందుకోసం గ్రామాలకు వెళ్లాలని ఆయన సూచించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో వైశ్ సామాజికవర్గం 20 నుంచి 25 శాతం వరకూ ఉన్నారని.. అయితే, జనాభాకు అనుగుణంగా వారికి రాజకీయ ప్రాతినిధ్యం లేదని తెలిపారు. యుపిలో బిజెపి గెలిచిన స్థానాలు మా సామాజిక వర్గానికి వస్తే గెలిచి చూపిస్తామని సంఘీ ధీమా వ్యక్తం చేశారు. బిజెపి యుపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత ఆ రాష్ట్ర జలశక్తి మంత్రి స్వతంత్రదేవ్‌సింగ్ సమక్షంలోనే గిరీష్ సంఘీ ఈ డిమాండ్ చేశారు. దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థల్లో వైశ్ సామాజికవర్గం కీలక పాత్ర పోషిస్తుందని గిరీష్‌సంఘీ గుర్తు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్ సామాజికవర్గానికి మూడు, నాలుగు రెట్లు సీట్లు కేటాయించాలని సంఘీ డిమాండ్ చేశారు. సదస్సులో ప్రసంగించిన స్వతంత్రదేవ్‌సింగ్..భారత సమాజానికి వైశ్ సామాజికవర్గం అందిస్తున్న సేవలను కొనియాడారు. వైశ్ సామాజికవర్గం తమ నైపుణ్యంతో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారని సింగ్ గుర్తు చేశారు. యోగి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత యుపిలో వైశ్ సామాజికవర్గంపై వేధింపులు లేవని ఆయన స్పష్టం చేశారు. కరోనా సమయంలోనూ వైశ్ సామాజికవర్గం పేద ప్రజలకు సాయం చేసిందని తెలిపారు. బీహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తార్కిషోర్ ప్రసాద్ మాట్లాడుతూ..వైశ్ సామాజికవర్గం వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో ఉన్నదని గుర్తు చేశారు. ఈ సామాజికవర్గం వ్యవస్థీకృతం కావాల్సి ఉన్నదని ఆయన సూచించారు.

# ప్రాజెక్టులకు ప్రాధాన్యం

≫ సంక్షేమం,భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక భద్రత కోసం ప్రత్యేక విధానాన్ని అమలులోకి తీసుకుని రావాలని.ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత,పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు.అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్టు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలనుస్వయంగా మూడు నెలలకోసారి తనిఖీ చేసి,నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు,ఖనిజాలు,రసాయనాలు నిల్వచేసే ,తయారు చేసేవి,రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ,తయారీ కర్మాగారాలు,ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కమిటీల్లో చైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టరు,ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్, ఇన్‌స్పెక్టరు ఆఫ్ బాయిలర్స్, కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, డిప్యూటి ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి,జిల్లా పరిశ్రమలశాఖ అధికారులుంటారు.కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికలపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీసారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి,అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత సమయానికి 30రోజులలోపు పరిశ్రమలు నిర్వాహకులకు అందించాలన్నారు.ఈ కమిటీల నివేదికలను ఖచ్చితంగా ఆయా కంపెనీలు, ఫ్యాక్టరీలు అమలు చేసి తీరాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రియల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రియల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్దేశించాయన్నారు.. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.పరిశ్రమల దాఖలు చేసే కాన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇవ్వాలని చూడాలన్నారు.వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు.కేవలం పరిశ్రమల్లోనేకాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కూడా నిబంధనలు అమలు చేయాల్సివుందన్నారు. ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదిక రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అత్యంత త్వరగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాల న్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు.ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీచేసారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు.

# 3 రాజధానులు ఓ నాటకం

≫ న్నారు. రాష్ట్రవిభజనకు ముందు కెసిఆర్ రాయలసీమవారి పంచలూడదీస్తామని, తెలంగాణా నీళ్లు దొంగిలిస్తున్నారని విమర్శలు చేశారన్నారు. నేడు పోలవరం ప్రాజెక్టుకు లిటిగేషన్లు పెడుతున్నారన్నారు. పాలమూరు, రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులను తెలంగాణాలో అక్రమంగా నిర్మిస్తున్నారని ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఎపిలోని శ్రీశైలంకు నీరు రాదన్నారు. తద్వారా ఎపిలోని హంద్రీ-నీవా, గాలేరు - నగరి ప్రాజెక్టులకు చుక్కనీరు వచ్చే అవకాశం ఉండదన్నారు. ఎపికి ప్రత్యేక హోదా ఇస్తే తమకు కూడా ఇవ్వాలని కెసిఆర్ పేర్కొంటూనే మరో పక్క విభజన అంశాలైన 9వ షెడ్యూల్‌కు అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే ఆరు సూత్రాలను అమలు చేస్తామన్నారు. రైతులకు 3లక్షల వ్యవసాయ రుణమాఫీ, 500రూ.లకే వంటగ్యాస్, పేద కుటుంబాలకు నెలకు 6వేల సాయం, ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రకు బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజ్ అమలు, పునర్విభజన చట్టంలో ఉన్న కడప స్టీల్ ప్లాంట్, పోలవరం ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పార్వతారెడ్డి, వెంకటరమణబాబు, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# 'సూర్య గ్రామం'

≫ దేశ ప్రజలంతా దీన్ని సూర్యగ్రామంగానే గుర్తిస్తారని వ్యాఖ్యానిస్తారు. అంతేకాకుండా మోధేరా గ్రామాన్ని భారత్‌లో మొట్టమొదటి సౌరవిద్యుత్‌గ్రామంగా తీర్చిదిద్దేందుకు అన్నివిధాలా సమిష్టికృషి నిలిచిందని ప్రశంసించారు. భూమిపై సోలార్ విద్యుత్‌ప్లాంట్‌తోపాటు 1300కిపైగా రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటుచేసిన గ్రామంగా మోధేరా గ్రామం రూపుదిద్దుకుంది. నివాసితభవనాలు, ప్రభుత్వభవనాలు మొత్తం సోలార్ విద్యుత్‌తోనే నడుస్తాయి. ఇందుకోసం గుజరాత్ ప్రభుత్వంతోపాటు మెహసాణా జిల్లా యంత్రాంగం, మోధేరా గ్రామ ప్రజాప్రతినిధులు కూడా అకుంఠిత దీక్షతో కృషిచేసి గ్రామం మొత్తాన్ని సోలార్‌గ్రామంగా ప్రకటించేందుకు సంపూర్ణ సహకారం అందించారు. అలాగే మోధేశ్వరిమాత ఆలయాన్ని సందర్శిస్తారు. గుజరాత్‌లోని రెండు జిల్లాల్లోపర్యటించి 14,600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఆదివారం మెహసాణా జిల్లాలోని మోధేరా గ్రామంలో 3900 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు ఆదివారం సాయంత్రమే శంకు స్థాపనలు చేసారు. అక్కడే ఉన్న సూర్యమందిరంలోకూడా ప్రార్ధనలు నిర్వహిస్తారు.అలాగే సోమవారం ప్రధాని భరుచ్ జిల్లాలో 8వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితంచేస్తారు. అహ్మదాబాద్‌లో మోడీ షైక్షానిక్ శంకర్ విద్యాసంస్థల కాంప్లెక్స్‌ను కూడా ప్రారంభిస్తారు. అలాగే జామ్‌నగర్‌లో 1460 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టుకు శంకుస్థాపనచేస్తారు. మంగళ వారం పిఎం మోడీ రాజ్‌కోట్ జిల్లాలోని జామ్‌కన్ డోర్నాలో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. అహ్మదాబాద్‌లో 1300 కోట్లతో సివిల్ ఆసుపత్రికి కూడా శంకుస్థాపనచేస్తారు. పొరుగునే ఉన్న మధ్య ప్రదేశ్‌ ఉజ్జయిని మహాకాళేశ్వర్ మాత దేవాలయాన్నిసందర్శిస్తారు. ఈ ఏడాదిచివరిలో గుజరాత్ శాసనసభకు ఎన్నికలు ప్రకటించనుండటంతో ప్రధానిమోడీ స్వరాష్ట్రంపై ఫోకస్‌పెంచారు. పదిరోజుల వ్యవధిలోనే రెండోసారి గుజరాత్‌లోని వివిధ జిల్లాల్లోపర్యటనలకు వచ్చారు. ఎన్నికలు సమీపించేకొద్దీ మోడీ స్వరాష్ట్రంపై ఫోకస్ మరింతపెంచుతారన్న భావన వ్యక్తం అవుతోంది.

# ఉద్ధృతం చేస్తాం

≫బాబుకు అనుకూలంగా నినాదాలు చేయటాన్ని చూస్తుంటే టిడిపి నేతలు ఓ దురుద్దేశంతో చేయిస్తున్న పాదయాత్రలా కనిపిస్తుందని, కొంత మంది పెట్టుబడి దారులు వెనుక ఉండి నడిపిస్తున్నారని విమర్శలు చేశారు. వికేంద్రీకరణ అనేది రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని, రాష్ట్ర వ్యాప్తంగా వికేంద్రీకరణ ఉద్యమాన్ని ఇంకా ఉద్ధృతం చేస్తామని మంత్రి సురేష్ వ్యాఖ్యానించారు.

## వారం - వర్జ్యం

**10-10-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, శరత్ ఋతువు
పాడ్యమి ఉ.01-04; రేవతి సా.04-36
శేష వర్జ్యం ఉ.06-17
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

# దేశమంతా తిరుమలేశుని వైభవోత్సవాలు

**తిరుమల, అక్టోబరు 9ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్య,వారపు ఆర్జితసేవలను దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులచెంత నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ రూపొందించిందని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవోత్సవాల పేరుతో ఐదురోజులు తిరుమల ఆలయంలో జరిపించే తరహాలోనే ఆయా చోట్ల భక్తులు దర్శించుకునేలా జరిపిస్తామన్నారు. ఈనెల 11వతేదీ నుంచి 15వరకు తెలంగాణా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఈఉత్సవాలు జరగనున్నాయన్నారు. 11వ తేదీ వసంతోత్సవం, 12న సహస్రకళశాభిషేకం,13న తిరుప్పావడ,14న నిజపాదదర్శనం, 15న సాయంత్రం 6.30 నుండి 8.30గంటలవరకు స్వామివారి కల్యాణోత్సవంజరుగుతుందన్నారు. ఆదివారం తిరుమల అన్నమయ్య భవనంలో జరిగిన "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం తరువాత ఇఓ ఏవి ధర్మారెడ్డి మీడియాప్రతినిధులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా స్వామివారి వైభవోత్సవాలు నిర్వహించి, తిరుమల ఆలయంలో జరిగే సేవలను వారి కళ్ళకు కట్టినట్లు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్‌లో ప్రకాశం జిల్లా ఒంగోలులో, 2023 జనవరిలో దేశరాజధాని ఢిల్లీలో శ్రీవేంకటేశ్వర వైభవోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పవిత్రమైన కార్తీక మాసంలో గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది విశాఖపట్నం, కర్నూలుజిల్లా యాగంటిలో కార్తీక దీపోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాయణంలో చెన్నైలోని పద్మావతి అమ్మవారి ఆలయం, జమ్మూ లోని శ్రీవారి ఆలయాలకు మహాసంప్రోక్షణ చేపట్టనున్నట్లు వివరించారు. అమహ్మదాబాద్‌లో శ్రీవారి ఆలయంనిర్మాణానికి గుజరాత్‌రాష్ట్రంఐదు ఎకరాలస్థలం కేటాయించిందని, త్వరలోభూమిపూజ చేపడతామన్నారు.

**గదుల కేటాయింపు తిరుపతికి తరలింపు:**

తిరుమలలో ప్రస్తుతం అమలవుతున్న గదుల కేటాయింపు వ్యవస్థను తిరుపతికి తరలించి చేపట్టనున్నట్లు ఇఓ చెప్పారు. తద్వారా తిరుమలలో గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే వసతి పొందే అవకాశం ఉంటుందన్నారు. త్వరలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని మొదలుపెడతామన్నారు. శ్రీవారి దర్శనార్థం రాత్రివేళల్లో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులకు ఉదయం వేళ త్వరగా దర్శనం కల్పించేందుకు వీలుగా ఉదయం ఉన్న విఐపి బ్రేక్ దర్శన సమయాన్ని 10గంటలకు మార్పుచేసి ప్రయోగాత్మకంగా అమలుచేస్తామని ఇఓ ధర్మారెడ్డి వెల్లడించారు. 2023 నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు విడుదల చేసి తిరుమల,తిరుపతిలో అందుబాటులో ఉంచామని, రానున్న వారంనుంచి దేశవ్యాప్తంగా టిటిడి సమాచార కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. గత సెప్టెంబర్‌లో శ్రీవారిని 21.12 లక్షలమంది భక్తులు దర్శించుకోగా,కానుకల ద్వారా హుండీ ఆదాయం 122.19కోట్లు రూపాయలు లభించిందన్నారు. 98.74లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయని ఇఓ ధర్మారెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి వాహనాలను మోసిన మోతదారులకు ఒక్కొక్కరికి 81,500 రూపాయలు సంభావన, జత పంచలు, చీర అందజేశామన్నారు. శ్రీవారి బంగారు డాలర్లు 2,5,10గ్రాములు నిరంతరం ఉండేలా చూస్తామన్నారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, వసతి కల్పన డిప్యూటీ ఇఓ భాస్కర్, పిఆర్ఓ డాక్టర్ తలారి రవి, విజిఓ బాలిరెడ్డి, ఏపిఆర్ఓ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలున్నాయి..

≫ విభజన, అనంతరం టిడిపి పరిపాలనలో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం, కోవిడ్ మహామ్మారి విలయతాండవం వంటి కారణాల వలన ఎపి ఆర్ధిక పరిస్థితి బాగా దెబ్బతిందన్నారు. ఆర్ధిక పరిస్దితి దెబ్బ తిన్నప్పటికీ జగన్ ప్రభుత్వం మెరుగైన ఆర్ధిక నిర్వహణ చేస్తూ పరిస్దితులను చక్కదిద్దుతూ వస్తుందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో ఖర్చు పెట్టిన ప్రతి రూపాయికి లెక్కలున్నాయన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నవరత్నాలలో భాగంగా 26 సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు నేరుగా సుమారు రూ.1,70,000 కోట్లను డీబీటీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. దేశంలో కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రభుత ం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు కడుపు మంటతో అర్ధం లేని అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో మూల ధన వ్యయం మెరుగుపడిందన్నారు. 2014-19లో మూల ధన వ్యయం సంత్సరానికి రూ.15,227 కోట్లు కాగా 2019 నుంచి ఇప్పటి వరకు సగటున రూ.18,362 కోట్లు అన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన మూల ధన వ్యయం ముఖ్యంగా విద్య మరియు ఆరోగ్యంపై చేయడం జరిగిందన్నారు. రోడ్ల నిర్మాణాలు, నాడు-నేడు కింద స్కూల్స్ మరియు ఆసుపత్రుల ఆధునీకరణ, గ్రామ సచివాలయాల నిర్మాణం, హెల్త్ క్లినిక్ల నిర్మాణం, రైతు భరోసా కేంద్రాల నిర్మాణంతో పాటు అనేక అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతున్నామన్నారు. టిడిపి ప్రభుత్వ హయంలో 8.49 శాతానికి అప్పు తెస్తే, మేము అధికారంలోకి వచ్చిన తరువాత 6.96 శాతానికి అప్పు తెచ్చామన్నారు. దీంతో అప్పుపై చెల్లించే వడ్డీ శాతం 1.5 శాతానికి తగ్గిందనా న్నరు. దీనికి కారణం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతున్నామన్నారు. వైపీపీ ప్రభుత్వంలో ఆర్ధిక నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. వేస్ అండ్ మీన్స్ అన్నది రిజర్వు బ్యాంకు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించిన సదుపాయమన్నారు. ప్రభుత్వాల ఆర్ధిక అవసరాలను బట్టి ఎన్ని సారైనా వేస్ అండ్ మీన్స్‌కు వెళ్ల వచ్చునన్నారు. ఓవర్ డ్రాఫ్ట్ అనేది తీసుకోవడం తిరిగి చెల్లించడం, ఇది అదనపు అప్పు కాదన్నారు. 2018-19 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం రూ.1510 కోట్లు ప్రకారం 144 రోజులు ఓడి అనుమతిస్తే మీరు రూ.19,654 కోట్ల ఓడి తీసుకున్నారు. 2019-20 సంవత్సరంలో మాకు రూ.1510 కోట్లు ప్రకారం 144 రోజులు ఓడి అనుమతిసే మేము 17,631 కోట్లు ఓడి తీసుకున్నామన్నారు. 2020-21 సంవత్సరంలో మాకు రూ.2416 కోట్లు ప్రకారం 200 రోజులు ఓడి అనుమతిస్తే, మేము రూ.31,812 కోట్లు ఓడి తీసుకున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సీఎం జగన్ కృషి చేస్తునా న్నరని రాష్ట్ర ఆర్ధిక శాఖ మం త్రి శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు.

## వార్తాఫలం

**మేషం:** చిరకాల కోరిక తీరుతుంది. స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి.

**వృషభం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. ప్రయాణ సూచన.

**మిథునం:** మిత్రులను కలుసుకుంటారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**సింహం:** ముఖ్యమైన పనులు వాయిదా. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. చిరు వ్యాపారులకు పోటీ అధికం.

**తుల:** ఎదురు చూస్తున్న ఉద్యోగం లభిస్తుంది. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**వృశ్చికం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. రుణాలు లభిస్తాయి.

**ధనుస్సు:** శుభ కార్య చర్చలు వాయిదా. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**మకరం:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. సాహస నిర్ణయాలు అమలు.

**కుంభం:** కుటుంబంలో కలతలు. భాగస్వామ్య వ్యాపారులకు లాభం.

**మీనం:** వృత్తి వ్యాపారస్తులకు బాగుంటుంది. వాక్చాతుర్యంతో పనులు పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.65 కోట్లు
మరణాలు-65.60 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2740
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 83
మృతులు -0

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:09/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 225816
2nd Prize Rs.7000/- 44565
3rd Prize Rs.3500/-
00741 31891 38636 47654 61445
70162 73439 82511 89492 97861
4th Prize Rs.200/-
0957 1444 2101 2601 2720 3285 5912
5960 9245 9363
5th Prize Rs.100/-
1604 2772 3130 3359 5040 7169 7225
7441 7883 9334
6th Prize Rs.50/-
0141 1551 2240 4201 5706 7280 8552
0204 1601 2622 4493 5753 7544 8607
0240 1635 3018 4559 5997 7567 8617
0281 1644 3140 4770 6205 7598 8953
0290 1648 3266 4833 6229 7648 9178
0333 1659 3385 4936 6255 7692 9236
0592 1686 3501 5070 6258 7698 9244
0636 1741 3516 5088 6275 8034 9262
0721 1790 3792 5218 6448 8054 9263
0961 1887 3961 5274 6517 8083 9991
0974 1966 3966 5349 6653 8176
1149 2012 3987 5382 6749 8242
1338 2068 4047 5530 6987 8372
1385 2156 4065 5672 7150 8438
1408 2159 4154 5690 7268 8467

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 842397
2nd Prize Rs.7000/- 11844
3rd Prize Rs.3500/-
23156 29735 52859 54439 62022
79197 83524 84433 90710 91252
4th Prize Rs.200/-
0380 0825 1792 2545 3591 3920 4454
5678 8445 8794
5th Prize Rs.100/-
0041 0205 1206 2955 5096 5180 6044
6053 6290 9133
6th Prize Rs.50/-
0057 1821 3006 4631 6185 7991 9032
0089 1822 3188 4712 6258 8155 9092
0230 1957 3195 4786 6304 8183 9254
0468 2008 3243 4892 6327 8289 9263
0492 2161 3408 5249 6354 8292 9511
0505 2232 3505 5254 6728 8321 9727
0629 2266 3808 5373 6743 8429 9851
0862 2420 3979 5471 6750 8463 9854
1029 2431 4122 5503 6810 8602 9897
1110 2441 4249 5569 6817 8773 9959
1211 2498 4395 5730 6911 8817
1221 2510 4417 5776 6984 8876
1280 2626 4490 5820 7417 8892
1310 2660 4534 5892 7838 8917
1352 2668 4552 6024 7900 8975

### ROSA DEER SILVER SUNDAY
DrawDate on:09/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 472252
2nd Prize Rs.7000/- 61276
3rd Prize Rs.3500/-
00972 02465 04238 11420 16631
30298 77920 86040 94194 94526
4th Prize Rs.200/-
0944 2173 2553 3558 4603 4713 5428
6239 7688 9223
5th Prize Rs.100/-
0065 0068 1811 2170 4569 4709 6649
7059 7797 9132
6th Prize Rs.50/-
0081 1715 2904 4592 6443 7756 9025
0290 1843 2908 4632 6657 7939 9066
0322 1945 3064 4665 6844 7974 9282
0378 1965 3360 4762 6862 7983 9322
0418 1988 3387 4824 6872 8016 9397
0441 2081 3465 4889 7144 8047 9507
0451 2091 3643 4971 7246 8112 9656
0461 2255 3658 5082 7371 8218 9827
0570 2366 3735 5161 7382 8393 9855
0584 2411 3774 5386 7430 8434 9986
0664 2519 3791 5416 7451 8449
0981 2596 3807 5818 7485 8647
1006 2663 3859 5932 7511 8690
1161 2664 4006 5991 7562 8821
1558 2772 4571 6183 7614 8928

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 387139
2nd Prize Rs.7000/- 78098
3rd Prize Rs.3500/-
05587 23774 33357 35838 39916
43007 54340 78549 79153 99859
4th Prize Rs.200/-
0343 0542 0985 1474 2068 3432 5957
7568 9595 9719
5th Prize Rs.100/-
2018 2372 2489 5822 7332 7775 7889
8112 8588 9359
6th Prize Rs.50/-
0204 1172 2353 4126 6273 7625 8931
0272 1199 2406 4168 6335 7675 8991
0464 1221 2548 4188 6369 7724 9080
0509 1308 2645 4468 6503 7735 9373
0519 1310 2655 4832 6592 7768 9416
0645 1587 3195 5006 6837 7830 9604
0649 1672 3225 5029 6901 7962 9620
0730 1676 3415 5270 6909 8141 9684
0802 1686 3620 5323 6928 8328 9807
0807 1842 3719 5409 7019 8387 9861
0829 2001 3746 5432 7157 8443
0841 2060 3777 5446 7171 8598
1002 2152 3861 5499 7229 8770
1016 2172 3977 5670 7249 8867
1119 2347 4068 6122 7504 8918

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:09/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 561748
2nd Prize Rs.7000/- 55405
3rd Prize Rs.3500/-
00985 02411 03084 16098 27924
34205 42235 70701 89848 94448
4th Prize Rs.200/-
2331 2894 2950 3596 4755 9405 9473
9593 9601 9815
5th Prize Rs.100/-
1567 2027 3665 5231 6165 6477 7402
8934 9066 9226
6th Prize Rs.50/-
0050 1938 3187 4343 6197 7777 8989
0059 1969 3254 4456 6270 8173 9021
0243 1970 3378 4612 6323 8195 9215
0451 2055 3391 4616 6351 8217 9342
0478 2126 3393 4661 6501 8526 9699
0534 2248 3711 4673 6594 8637 9751
0604 2292 3736 5004 6602 8733 9802
0694 2467 3760 5054 6970 8744 9896
0744 2630 3816 5228 7010 8773 9901
0821 2702 3872 5357 7445 8791 9911
0912 2761 3883 5375 7447 8800
1000 2860 3902 5471 7586 8816
1639 2932 4071 5771 7655 8821
1890 2991 4118 6014 7661 8869
1913 3024 4209 6062 7740 8955

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 243426
2nd Prize Rs.7000/- 22341
3rd Prize Rs.3500/-
00558 06576 22483 32857 37519
53988 57632 60007 60983 64986
4th Prize Rs.200/-
1821 2950 3357 7430 7702 8211 8325
8987 9575 9675
5th Prize Rs.100/-
0147 2727 3361 5208 5591 5821 7061
7187 9510 9751
6th Prize Rs.50/-
0022 1698 3283 5022 6515 7826 9225
0025 1709 3459 5070 6643 7837 9404
0272 1768 3517 5532 6749 7845 9584
0516 1812 3610 5534 6938 7930 9634
0597 1927 3635 5577 7003 7937 9718
0734 1984 3710 5582 7011 8260 9793
0750 2062 4046 5700 7069 8327 9872
0908 2100 4089 5732 7131 8508 9915
1051 2412 4866 5801 7167 8515 9957
1142 2414 4883 5979 7203 8710 9981
1374 2505 4933 6051 7293 8770
1391 2537 4942 6158 7437 8821
1465 2676 4944 6204 7552 9144
1666 2763 4974 6217 7586 9150
1695 2955 5006 6437 7820 9200

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:09/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 191719
2nd Prize Rs.7000/- 37270
3rd Prize Rs.3500/-
01014 05030 07132 25375 34782
44854 68207 92219 92268 93770
4th Prize Rs.200/-
2206 4116 4471 6545 7145 7263 7855
8100 8878 9841
5th Prize Rs.100/-
0467 2438 3452 3682 3899 3977 5580
6816 7552 8897
6th Prize Rs.50/-
0066 1806 3761 4556 5987 7577 8806
0320 1810 3762 4615 6211 7631 9028
0492 2234 3763 4651 6379 7678 9167
0509 2306 3771 4931 6803 7787 9265
0631 2664 3835 4992 6831 7801 9331
0834 2769 3838 5047 6898 7860 9405
0846 2796 3906 5086 6975 8143 9463
1076 2917 3935 5176 7012 8225 9481
1205 2958 3981 5496 7095 8231 9526
1303 3277 4040 5572 7108 8404 9713
1341 3352 4074 5635 7158 8478
1367 3376 4137 5652 7185 8509
1600 3477 4395 5674 7226 8716
1628 3562 4407 5708 7278 8719
1682 3659 4432 5935 7547 8720

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 637327
2nd Prize Rs.7000/- 06747
3rd Prize Rs.3500/-
45122 47096 51598 64104 68067
79693 83560 95830 95966 97447
4th Prize Rs.200/-
3868 4253 4344 4825 7249 7630 8208
9082 9370 9553
5th Prize Rs.100/-
0311 0693 1783 2489 3820 4030 4289
6574 8985 9465
6th Prize Rs.50/-
0332 1474 2850 4686 6457 8252 9470
0400 1825 2967 5150 6482 8366 9573
0572 1854 2979 5216 6843 8451 9581
0591 1953 3011 5314 6886 8483 9613
0688 2008 3091 5432 7007 8495 9678
0779 2069 3305 5558 7276 8597 9682
0801 2093 3375 5612 7349 8606 9739
0828 2231 3530 5638 7392 8666 9795
1153 2241 3637 5695 7529 8667 9926
1177 2546 3735 5777 7651 8779 9930
1393 2583 3826 5780 7837 8794
1420 2595 4170 5988 7911 9031
1442 2635 4207 6090 8165 9129
1445 2645 4439 6161 8187 9302
1452 2784 4441 6179 8193 9449

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:09/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 736245
2nd Prize Rs.7000/- 23331
3rd Prize Rs.3500/-
04362 43274 62066 74034 78008
83052 87438 87532 98222 99549
4th Prize Rs.200/-
0176 0965 1632 1819 3504 3631 3804
6514 6571 8469
5th Prize Rs.100/-
0584 0862 3205 4089 4221 6287 6405
9102 9722 9980
6th Prize Rs.50/-
0025 1080 2850 4309 5578 7294 9011
0074 1418 3030 4614 5599 7317 9142
0162 1422 3191 4682 5617 7332 9548
0190 1565 3418 4853 5640 7404 9634
0279 1610 3427 4951 6093 7448 9647
0376 1804 3589 5011 6168 7833 9698
0427 1811 3647 5068 6316 7998 9785
0594 2040 3733 5082 6577 8085 9789
0597 2190 3819 5297 6701 8174 9878
0738 2308 3826 5327 6706 8231 9937
0945 2343 3953 5373 6877 8517
0980 2490 4050 5425 6944 8527
1001 2498 4052 5433 6982 8604
1006 2503 4086 5535 7065 8900
1079 2788 4097 5553 7270 8977

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 837934
2nd Prize Rs.7000/- 45129
3rd Prize Rs.3500/-
01355 05253 09005 19299 25973
43630 49294 79386 87359 94220
4th Prize Rs.200/-
0793 1881 2100 3160 3666 4384 7642
7740 8283 9026
5th Prize Rs.100/-
0816 1955 2148 3434 3712 5037 6096
6248 8434 9065
6th Prize Rs.50/-
0006 1044 2574 4666 6018 7767 9446
0103 1171 2621 4735 6187 7859 9524
0158 1225 2744 4958 6294 7928 9603
0217 1281 2819 5151 6407 8049 9642
0427 1720 2855 5284 6776 8070 9694
0438 1781 2894 5316 6953 8205 9758
0472 1987 3142 5362 7006 8324 9808
0605 2225 3247 5407 7055 8402 9905
0622 2362 3268 5472 7194 8579 9957
0684 2398 3377 5617 7198 8606 9998
0832 2432 3577 5642 7214 8614
0982 2527 3785 5723 7269 8679
0987 2560 3904 5759 7530 9109
0997 2564 4177 5764 7573 9237
1022 2565 4457 5815 7730 9398

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:09/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 532292
2nd Prize Rs.7000/- 76172
3rd Prize Rs.3500/-
19638 21374 32199 32955 43534
54449 65331 76599 87438 98916
4th Prize Rs.200/-
0659 3302 4040 4644 6080 6264 6472
7195 8098 8952
5th Prize Rs.100/-
0986 1284 1789 2009 3421 3735 4684
5191 9987 9995
6th Prize Rs.50/-
0093 1383 2590 5174 6627 7645 8801
0117 1432 2644 5356 6691 7703 9021
0171 1481 2906 5596 6754 7794 9033
0362 1634 3064 5762 6898 7801 9046
0383 1655 3309 5770 6927 7911 9076
0466 1723 3437 5795 7029 8127 9105
0570 1779 3816 5874 7079 8235 9505
0572 1807 3993 5890 7165 8270 9567
0608 1845 4484 5950 7315 8384 9733
0768 1866 4611 6094 7368 8517 9769
0774 1894 4656 6266 7394 8543
0958 1964 4670 6288 7508 8697
1015 2044 4786 6386 7529 8710
1166 2400 4901 6442 7582 8734
1363 2431 5110 6600 7592 8752

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 929121
2nd Prize Rs.7000/- 31704
3rd Prize Rs.3500/-
18792 29406 31229 42778 53202
64849 75327 86415 86759 97631
4th Prize Rs.200/-
0917 1497 1999 3839 5421 5472 5626
6301 8155 9901
5th Prize Rs.100/-
0383 2381 2473 4608 4794 4993 5792
6519 8752 9018
6th Prize Rs.50/-
0029 1126 2456 3224 4643 6156 7984
0097 1218 2462 3287 4683 6212 8029
0133 1397 2471 3300 4689 6386 8172
0230 1436 2519 3593 4891 6647 8257
0449 1692 2643 3930 4966 6687 8616
0477 1705 2702 4051 5025 6864 8768
0527 1771 2717 4190 5278 6877 9013
0592 1946 2871 4194 5338 6946 9092
0613 1983 2955 4201 5339 7265 9130
0687 1995 2970 4375 5364 7392 9567
0703 2001 3026 4396 5457 7447
0871 2042 3049 4465 5594 7575
0887 2061 3113 4471 5675 7732
0939 2379 3117 4488 5689 7745
1008 2446 3142 4523 6037 7859

# అచ్చంపేటలో టిటిడి కల్యాణమండపాన్ని ఆధునీకరించండి

## శ్రీవారిసేవ ఆన్‌లైన్ బుకింగ్‌కు దళారులు బెడద

## అన్నప్రసాదం బియ్యం నాణ్యతగా లేదు

## 'డయల్ యువర్ ఇఒ'కు ఫిర్యాదు



**తిరుమల, అక్టోబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** అచ్చంపేటలో టిటిడి నిర్మించిన కల్యాణ మండపంలో సంవత్సరానికి ఒక పెళ్లికూడా జరగడం లేదని, దానిని ఆధునీకరించి అభివృద్ధిచేయాలని అచ్చంపేటవాసి నాగ కోరారు. దీనిపై ఇఒ ఏవి ధర్మారెడ్డి స్పందిస్తూ టిటిడి అధికారులు సందర్శించి నిర్ణయం తీసుకుంటారని, టిటిడి కల్యాణ మండపాలను వివిధ వ్యక్తులు, సంస్థలకు 10 సంవత్సరాలు లీజుకు ఇస్తున్నామన్నారు. కరీంనగర్ నుంచి మహేందర్‌రావు మాట్లాడుతూ ఇదివరకు శ్రీవారిసేవకు ఆఫ్‌లైన్‌లో ఉండేదని, ఆన్‌లైన్ చేయడం ద్వారా దళారులు ఒక్కొక్కరికి 400 రూపాయలు వసూలుచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై స్పందించిన ఇఒ చాలా మంది సేవకులు ఈ విషయంగా ఫిర్యాదు చేశారు. ఆన్‌లైన్‌లో నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించాం. ఇంటర్‌నెట్ కేంద్రాల వాళ్లు కొంత చార్జ్ చేస్తారని, దళారులకు డబ్బులు ఇవ్వకండన్నారు. విశాఖపట్నంనుంచి వెంకటరమణ మాట్లాడుతూ అన్నప్రసాదంలో వినియోగించే బియ్యం నాణ్యత లేదని, నాణ్యతను పెంచాలని కోరారు. ఈ ప్రశ్నకు స్పందించిన ఇఒ ధర్మారెడ్డి అన్నప్రసాదాలు రుచిగా, శుచిగా అందిస్తున్నారు. బియ్యం నాణ్యతను పెంచేందుకు మిల్లర్స్‌తో మాట్లాడి చర్యలు చేపడతామన్నారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు తమ సూచనలు, సలహాలు, ఫిర్యాదులుచేశారు. చెన్నైనుంచి మహేష్ బాబు మాట్లాడుతూ టిటిడి విశ్రాంత ఉద్యోగులకు వారివారి స్వస్థలాలలో వడ, లడ్డూ ,డైరీ క్యాలండర్ ఇచ్చే అవకాశం కల్పించండని కోరారు. దీనిపై ఇఒ సానుకూలంగా స్పందిస్తూ ఇచ్చే అవకాశం పరిశీలిస్తామన్నారు. జమ్మలమడుగునుంచి పుల్లయ్య, హైదరాబాద్‌నుంచి పురుషోత్తం మాట్లాడుతూ శ్రీవారి ఆర్జితటిక్కెట్లు ఆఫ్‌లైన్‌లో ఇవ్వండని కోరారు. ఈ విషయంగా ఇఒ సమాధానమిస్తూ తిరుమలలో ప్రతిరోజూ లాటరీ విధానంలో టిక్కెట్లు పొందవచ్చు.ప్రతి శుక్రవారం 10 అభిషేకం, 2 వస్త్రం సేవా టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. మడకశిరనుంచి రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం సర్వదర్శనానికి 48గంటలు పడుతుండటంతో విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేసి సామాన్యులకు పెద్దపీటవేయగలరని కోరారు. ఇందుకు స్పందించిన ఇఒ ధర్మారెడ్డి వారాంతంలో శుక్ర, శని,ఆదివారాలు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశామన్నారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహాకిశోర్,సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, రవాణా జిఎం శేషారెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, కేటరింగ్ అదికారి శాస్త్రి, వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, విజిఒ బాలిరెడ్డి, ఏపిఆర్‌ఒ నీలిమారావు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో అనూహ్య రద్దీ

**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు...పెరటాసి మాసం వారాంతంలో రెండవ శని,ఆదివారాలు కావడం,జోరు వాన కురుస్తున్నా తిరుమలలో ఆదివారం ఉదయం కూడా భారీగా భక్తులు ఉన్నారు. గత నాలుగురోజుల నుంచి పెరిగిన అనూహ్యభక్తుల రద్దీతో ఆదివారం సాయంత్రానికి 24గంటలు సర్వదర్శనానికి నిరీక్షిస్తున్నారు. అనూహ్య భక్తుల రద్దీతో కొండ కిటకిటలాడుతోంది. నాలుగుకిలోమీటర్లు శిలాతోరణం వరకు చేరాయి. ఏడుకొండలవాడ ఎక్కడున్నావయ్యా... తమకు నీ దర్శనమెప్పుడుస్వామీ అంటూ చేతులెత్తి మొక్కుతున్నారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు అల్లంతదూరం వరకు చేరాయి. ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతుండగా సాయంత్రానికి ఈ రద్దీ మరింతగా పెరిగింది. టిటిడి అధికారులు శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. అడపాదడపా జోరువాన, చిరుజల్లులు కురుస్తుండటంతో క్యూలైన్లలో భక్తులు తడుస్తూ, చలికి వణుకుతూ అవస్థలు పడుతున్నారు.



# ప్రపంచంలోనే ఎపి నంబర్‌వన్

## రాజ్యసభ సభ్యుడు కృష్ణయ్య

**తిరుమల,అక్టోబరు 9ప్రభాతవార్తప్రతినిధి:** రాబోయే 20ఏళ్లలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే కాదు... ప్రపంచంలోనే నంబర్1 రాష్ట్రంగా రూపుదిద్దు కుంటుందని రాజ్యసభసభ్యుడు ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. సిఎం జగన్ మోహన్‌రెడ్డి పాలన దేశంలోనే ఆదర్శవంతంగా ఉందన్నారు. పేద వర్గాలు ఎలా అభివృద్ధి చెందుతారో సిఎం జగన్ ఆలోచనచేసి,ఎంతో అనుభవమున్న సంస్కరణ వాదిగా, విప్లవవాదిగా బ్రహ్మాండమైన పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. జగన్ పేదవర్గాల సిఎం అని అన్నారు. లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఏపిలో సంక్షేమపథకాలు ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఏపికి మరింత బడ్జెట్ వచ్చేలా చేసి,రాష్ట్రప్రజల సర్వతోముఖాభివృద్ధికి ఆశీర్వదించాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కృష్ణయ్య తెలిపారు .వైసిపి నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తొలిసారిగా ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సామాన్యుల చెంతకు అంతరిక్ష ప్రయోగాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 9 ప్రభాతవార్త:** దేశంలో సామాన్య జనాలకు అంతరిక్ష ప్రయోగాల వల్ల ఫలితాలు అందుబాటులోకి వచ్చాయని పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి పేర్కొన్నారు. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. పాండిచ్చేరిలోని కరైకల్ స్పోర్ట్స్ స్టేడియంలో ఆదివారం అక్కడి విద్యార్థుల మధ్య ప్రసంగించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాండిచ్చేరిలో మూడురోజుల పాటు అంతరిక్ష విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. అక్కడ పలు ఎగ్జిబిషన్లలో రాకెట్లు, ఉపగ్రహాల నమూనాలను ఏర్పాటు చేసి విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాపై ఆసక్తి పెంచారు. ఈ సారి పుదుచ్చేరిలోనూ ఈ ఉత్సవాలు జరపడంతో దక్షిణాదిలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు అంతరిక్ష కార్యక్రమాలు తీసుకెళ్లినటయింది. ఇదిలావుంటే తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) కళాశాలలో ఆదివారం ముగింపు వేడుకలు కన్నులపండుగలా జరిగాయి. ఎంతో ప్రసిద్ధి చెందిన విట్ కళాశాలలోని చెన్నారెడ్డి ఆడిటోరియంలో షార్ ఆధ్వర్యాన ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. షార్ సీజీఎం ఎస్.శంకరన్, ఆర్.రామకుమార్‌ల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరగ్గా, అక్కడి కలెక్టర్ కుమారవేల్ పాండియన్, విట్ అధికారులు పాల్గొన్నారు. చెన్నైలోని హిందుస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (హిట్స్) కళాశాలలోనూ ఆదివారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు.



ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న పుదుచ్చేరి సిఎం ఎన్.రంగస్వామి

ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొనడంతో పాటు ప్రసిద్ధి చెందిన అన్నా యూనివర్శిటీ వైస్ ఛాన్స్‌లర్ ఆర్.వేల్‌రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హిట్స్ ఛాన్స్‌లర్ ఎలిజిబెత్ వెర్గీస్, ఇతర అధికారులతో పాటు షార్ డిప్యూటీ డైరెక్టర్ జి.గ్రహందొరై, టి.సుబ్బనాథన్, జి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరులోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీ రింగ్ అండ్ టెక్నాలజీకళాశాలలో ఆదివారం వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కళాశాల అధికారులు, అధ్యాపకులతో పాటు షార్ డిప్యూటీ డైరెక్టర్ జి.రమేష్‌బాబు, కార్యక్రమాల ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఎస్.శింబుప్రసాద్‌తో పాటు షార్ శాస్త్రవేత్తలు శ్రీనివాసులురెడ్డి, లీలా నాగ శ్రీనివాసరావు, జి.మునిరాజా తదితరులు పాల్గొన్నారు. మొత్తంమీద సెలవు రోజు అయిన ఆదివారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో వివిధ చోట్ల అంతరిక్ష పరిశోధనలపై ప్రచారాలు విస్తృతంగా నిర్వహించారు.

# శివయ్య సన్నిధిలో టెక్ మహేంద్ర సిఎండి పూజలు

**శ్రీకాళహస్తి,అక్టోబరు 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది.వచ్చిన అతిధులకు ఓ వైపు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులుఅతిధి స్వాగతాలు ఏర్పాటు చేస్తున్నారు.వారి చొరవతో సంతృప్తి చెందుతున్న అతిధులు భూరి విరాళాలను అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం టెక్ మహేంద్ర ప్రైవేటు లిమిటెడ్ సిఎండి సిపి గుర్నాని కుటుంబ సభ్యులతో శివయ్యసేవలకు వచ్చారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు చేసారు.గుర్నాని కుటుంబసభ్యులతో రాగా శాసనసభ్యునితో పాటు ఆయన కుమార్తె పవిత్రారెడ్డి, కుమారుడు ఆకర్షరెడ్డి దక్షిణగోపురం వద్ద ఘనస్వాగతం పలికారు.ఆలయానికి వచ్చిన గుర్నాని కుటుంబసభ్యులు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే వారికి శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించారు. కాగా వారికి అంతరాలయం దర్శనం ఏర్పాటు చేసారు. దర్శనాల అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయానికి అతిధిగా వచ్చిన గుర్నానిని ఎంఎల్ఏ



ఘనంగా సత్కరించారు.శ్రీకాళహస్తిలో ప్రసిద్ది చెందిన కలంకారి కళాఖండంతో సత్కరించారు.శ్రీకాళహస్తిలో కలంకారి కళ, కళాకారులకు సంబంధించి వివరించారు.ఎంఎల్ఏతో పాటు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు బుల్లెట్ జయశ్యాం పాల్గొన్నారు. ఏర్పాట్లను ఆలయ ఇ ఓ వికె సాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు రాజు తదితరులు పర్యవేక్షించారు.



## కృత్రిమ అవయవ మార్పిడి పూర్తి

**నెల్లూరు అక్టోబరు 9, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్‌లో గతంలో దివ్యాంగులు 400మందికి కృత్రిమ అవయవాల మార్పిడికి కొలతలు తీసుకున్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ నెలలో తొలివిడతగా జైపూర్ సంస్థ, ఇండియన్ రెడ్‌క్రాస్ నెల్లూరు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందులో 200 మందికి ఉచితంగా కృత్రిమ కాళ్ళు, చేతులు మార్చడంజరిగింది. శనివారం 100మందికి, మిగిలిన 100 మందికి ఆదివారం కాళ్ళు, చేతులు మార్చి అవయవ మార్పిడి కార్యక్రమాన్ని పూర్తిచేశారు. ఈ సందర్భంగా జైపూర్ సంస్థవారు మాట్లాడుతూ మును ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలు రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి చేపడతామని వెల్లడించారు.

# రామాయణం గొప్ప ఇతిహాసం... ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. అక్టోబర్ 9. ప్రభాతవార్త:** ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో మహర్షి వాల్మీకీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బంది మహర్షి వాల్మీకీ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎండి తిరుమలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వాల్మీకీ రచించిన రామాయణం గొప్ప ఇతిహాసమని, ఇది ప్రతి ఒక్కరికీ ఎంతో ఆదర్శమన్నారు. రామాయణం ప్రస్తుత తరంలోని మనకేకాకుండా రానున్న తరాలకుకూడా స్పూర్తిగా, దిక్సూచిలా నిలుస్తుందన్నారు. వాల్మీకీ మహర్షి గొప్పతనాన్ని కీర్తించుకోవడం, మననం చేసుకోవడం సంతోషదాయకమన్నారు. కుటుంబ విలువలు, వాటి గొప్పతనాన్ని తెలియజేసే విధంగా రామాయణాన్ని రచించిన వాల్మీకీ జయంతి వేడుకలను అధికారింకగా జరుపుకునే అవకాశాన్ని ప్రభుత్వం మనకి కల్పించినందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (అపరేషన్) కే.ఎస్.బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథం మన దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ప్రాముఖ్యత కలిగి ప్రపంచ దేశాలకూ ఆదర్శంగా నిలిచిందన్నారు. జీవన విధానం ఎలా ఉండాలో నేటి తరాలకు, భవిష్యత్ తరాలకు కూడా రామాయణం మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జోన్ ఎగ్జిక్యూ టివ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు, డిప్యూటి సిపిఎం (ఏ) జయశంకర్, విజిలెన్స్ ఏ.డి. శోభా మంజరి, ఆర్టీసీ హౌస్ ఉన్నతాధికారులు, హెచ్‌ఓడిలు, వివిద అసోసియేషన్ల ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వంజంగి మేఘాలకొండ ఘాట్‌లో మినీ టూరిస్ట్ బస్సు బోల్తా

## మహిళకు గాయాలు, మిగిలిన పర్యాటకులు సురక్షితం

**పాడేరు, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి పర్యాటకులతో విశాఖపట్నం నుంచి వచ్చిన మినీ టూరిస్ట్ బస్సు వంజంగి మేఘాల కొండఎక్కుతున్న సమయంలో మినీబస్సుకు సంబందించిన బ్రేకులు ఫెయిల్ కావడంతో లోయలోకి బస్సు దూసుకుపోయి బోల్తాపడింది. మేఘాల కొండలను తిలకించడానికి వస్తున్న మినీ టూరిస్ట్ బస్సులో విశాఖపట్నంకు చెందిన డ్రైవర్‌తో పాటు 14 మంది పర్యాటకులు ఉన్నారు. ఒక మహిళ భుజంకు గాయం తప్ప మిగిలిన వారంతా సురక్షితంగా ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ప్రముఖ పర్యాటక కేంద్రం మేఘాల కొండను తిలకించడానికి ఆదివారం తెల్లవారుజామును 6 గంటల సమయంలో మినీ టూరిస్ట్ బస్సులో విశాఖపట్నం నుంచి పాడేరు మండలం వంజంగి మేఘాల కొండకు వస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే ప్రయత్నం చేస్తుండగా మినీ బస్సు బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో అదుపు తప్పిన మినీ బస్సు వంజంగి ఘాట్‌లో ఉన్న లోయలోకి దూసుకు పోయి బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదం గమనించిన స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటనా ప్రదేశానికి చేరుకున్నారు. బస్సు ప్రమాదంలో ఉన్న 14 మంది కూడా విశాఖపట్నంకు చెందిన వ్యక్తులే. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇందులో విశాఖపట్నం ఆదర్శనగర్‌కు చెందిన బసవబోయిన గౌరి (30) అనే మహిళలకు కాలర్‌బోన్ గాయం



వంజంగి కొండలోయలోకి దూసుకువెళ్లి మినీ బస్సు

కావడంతో పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం విశాఖకు తరలించారు. బస్సుప్రమాదంలో ఒక మహిళకు గాయం తప్ప అందరూ సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారని దీనిపై బస్సులో ఉన్న వారందరినీ జిల్లా ఆస్పత్రికి తరలించి ఎవరికీ ఎటువంటి గాయాలు లేకపోవడంతో పర్యాటకులంతా విశాఖపట్నం వెళ్లిపోయారని బస్సు ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు స్థానిక విలేకరులకు తెలియజేశారు. మినీ బస్సు డ్రైవర్ చాకచక్యంగా బస్సును కంట్రోల్ చేస్తూ ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పిందని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. బస్సు దూసుకువెళ్తున్న సమయంలో బోల్తాపడుతూ లోయలోకి వెళితే ఈ బస్సు ప్రమాదం తీవ్రతరంగా ఉండేదని ఎస్ఐ స్పష్టం చేశారు.

# 'జగత్ ప్రవక్త బోధనలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి'



మిలాదున్నబి ప్రపంచశాంతి కోరుతూ ముస్లింల బారీ ప్రదర్శన

**ఎ కొండూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో ముస్లిం సోదరులు జగత్ ప్రవక్త హజరత్ మొహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివసల్లం జన్మదిన వేడుకలు ఈద్‌మిలాదున్నబి సల్లాల్లాహు అలైహివసల్లం పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో, సాంప్రదాయబద్దంగా, ఘనంగా శనివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్బంగా మండలంలోని చీమలపాడు, కృష్ణారావుపాలెం, ఎ కొండూరు, కంభంపాడు గ్రామాల్లోని మస్జిద్‌లలో మత గురువులు, ఇమామ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి తెల్లవార్లు జాగారం చేశారు. ఆదివారం ఉదయం చీమలపాడు గ్రామంలో ముస్లిం సోదరులు ఈద్ మిలాద్ ప్రదర్శన నిర్వహించి జగత్ ప్రవక్తకు ఘనంగా నివాళులర్పిస్తూ యావత్ ప్రపంచ శాంతిని కోరుతూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదీనామస్జిద్ ఇమామ్ హజరత్ ఎంఎంకె ఖాద్రీతో పాటు ఎఎంటికె దర్బార్ నఖీబుల్ ఔలియా సూఫీ హజరత్ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాగ్దాది బాబా మహాత్ముల ఆధ్యాత్మిక వారసుడు, రెండో పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ పాల్గొని మాట్లాడుతూ ఇస్లాం అంటేనే శాంతి అని ప్రతి ఒక్కరూ శాంతి, పరమత సహనం, సోదరభావం, ప్రేమతత్వాన్ని అలవర్చుకొని జగత్ ప్రవక్త చూపిన బాటలో నడచుకోవాలని, అప్పుడే జగత్ ప్రవక్తకు నిజమైన నివాళి అర్పించినట్లు అని ఖాజా మొహియుద్దీన్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ముస్లీం పెద్దలు ఎండి జాఫర్ సాదిక్, అబ్దుల్ ఖాదర్, ఎస్‌కె సుభాని, ఎస్‌కె జాఫర్, అక్బర్, మగ్బూల్, షేక్ షరీఫ , ఎండి సోను, ఎస్‌కె షాజు, జర్నలిస్టులు ఎండి అబ్దుల్లా, ఎండి అసదుల్లా, ఖాజా మొహిద్దీన్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియానాయక్ ముస్లీం మత పెద్దలకు మిలాదున్నబి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం: 3-6-666, బర్కాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389, మొబైల్: 8885002445.

**ఇ-టెండర్ ద్వారా హ్యాండిలింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం**

ప్రీమియర్ CPSU అయిన M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) వారు రెండు సంవత్సరాల కాలానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ల నియామకం చేయగోరుచున్నారు. ప్రతీ రేక్ పాయింట్ యొక్క టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్: www.national fertilizers. com మరియు http://etenders.gov.in/eprocure/app నుండి డౌన్‌లోడ్ చేసుకొని చూడవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | దరఖాస్తు చివరి తేదీ |
|---|---|---|
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 31.10.2022 |
| ఆంధ్రప్రదేశ్ | పడుగుపాడు, చీరాల | 03.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం,శ్రీకాకుళంరోడ్ | 08.11.2022 |

కేవలం ఇ-టెండర్లు మాత్రమే ఆమోదించబడతాయి. టెండరుకు ఏదైనా సవరణ/ చేర్పులు పై వెబ్‌సైట్లలో మాత్రమే డిస్‌ప్లే చేయబడును.

జోనల్ మేనేజరు


# మరోసారి ఛలో విజయవాడ రానీయొద్దు

## ప్రభుత్వం చెప్పేదొకటి...చేసేదొకొటి: ఎపిఆర్‌ఎస్‌ఎ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దని.. మరోసారి ఛలో విజయవాడ వంటి కార్యక్రమానికి తమను దిగనీయవద్దని ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్‌ఎస్‌ఏ) రాష్ట్ర అధ్యక్షుడు-ఏపిజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. ఏపిఆర్‌ఎస్‌ఏ నెల్లూరుజిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొనేందుకు ఆదివారం నెల్లూరుకు వచ్చిన ఆయన కలెక్టరేట్‌లోని సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక, ఆర్థికేతర విషయాలను వరుసగా వివరిస్తూ ఆయా సమస్యల పరిష్కరించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. ప్రభుత్వం తమతో చెప్పేదొకొటిగా..చేసేదొకటిగా వుందన్న ఆయన ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వశాఖల మధ్య తమ మధ్య అంతరాలు వచ్చే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. వేతన సవరణ (పీఆర్‌సీ) విషయంలో ప్రభుత్వం అందుకు సంబంధించి ఏర్పాటుచేసిన మంత్రులు-అధికారుల కమిటీతో ఉద్యోగసంఘ నాయకుల మధ్య జరిగినచర్చలలో ఒప్పుకొని వ్రాత పూర్వకంగా ఇచ్చిన అంశా లను సైతం ప్రభుత్వం నేటికీ అమలుచేయలేదన్నారు. ఆర్థికేతర అంశాలను వెంటనే ప్రకటిస్తామని.. ఆర్థిక అంశాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని పేర్కొన్న ప్రభుత్వం ఆ దిశగా నేటికీ అడుగులు వేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం గురుకుల పాఠశాలల ఉద్యోగులు, కార్పోరేషన్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు వయోపరిమితి పెంచలేదన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు ఈ విషయమై తమకు హామీ ఇచ్చి అందుకు విరుద్ధంగా జీఓ విడుదల చేసిందన్నారు. సిపిఎస్ రద్దుపై ఉద్యోగ సంఘనాయకులను రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్ తీసుకువెళ్లి ఆశ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ రద్దు కుదరదని చెబుతుండడం దుర్మార్గంగా వుందన్నారు. ఇక కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో పనిచేసే ఉద్యోగులకు 16 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇస్తామన్న ప్రభుత్వం ఆ విషయాన్నీ పట్టించుకోవడం లేదన్న ఏపిఆర్‌ఎస్‌ఏ రాష్ట్రనేత కారుణ్య నియామకాల విషయంలోనూ మాట తప్పు తోందన్నారు. రాజకీయనేతలు, ఐఏఎస్ అధికారులు మరణిస్తే వారి వారసులకు డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఇస్తున్న ప్రభుత్వం ఉద్యోగులు మరణిస్తే వారి వారసులకు గ్రామ-వార్డు సచివాలయాలలో ఉద్యోగాలిస్తామనడం ఎంత వరకు సమంజసమన్నారు.

**జీతాలే సక్రమంగా ఇవ్వడం లేదు..**

ఉద్యోగులకు ప్రస్తుతం జీతాలు తప్ప మరే ఇతరాలు రావడం లేదన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆ జీతాలు కూడా సకాలంలో ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో అక్టోబర్ నెలకు సంబంధించి ఉద్యోగులకు ఇవ్వాల్సిన జీతాలు-పెన్షనర్లకు ఇవ్వాల్సిన పెన్షన్లు నేటికీ పూర్తిగా ఇవ్వలేదన్నారు. ఇక ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, సరెండర్‌లీవ్ తదితరాలు రావడం లేదని..రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి దాదాపు రూ. 15 వేల కోట్లు రావాల్సివుందన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగుందని స్వయానా ముఖ్యమంత్రి శాసనసభలో పేర్కొన్న నేపథ్యంలో ఆయా బకాయిలన్నీ విడుదల చేయాలన్నారు. ఉద్యోగుల సహనాన్ని పరీక్షించవద్దన్న ఆయన మరోసారి ఛలో విజయవాడ వంటి కార్యక్రమానికి ఉద్యోగులు దిగకుండా ప్రభుత్వం చూసుకోవాలన్నారు.

ఉద్యోగులలో ఆగ్రహం పెల్లుబికితే ఉద్యోగ సంఘనాయకులుగా తామేమీ చేయలే మన్న ఆయన ఉద్యోగుల వెనుక తాము నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కాగా ఈ సమావేశంలో ఏపిఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లాశాఖ అధ్యక్ష కార్యదర్శులైన అల్లంపాటి పెంచలరెడ్డి, మురళి, సతీష్, అనిల్, శేషయ్య, డేనియల్, లక్ష్మి, ప్రదీప్, బాలకోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త

మూర్ఖుని వాదనతో
జయించడం అసాధ్యం.

-బైరన్

# భారత్ వ్యూహాత్మక అడుగులు

భారత్ చైనాల మధ్య దౌత్యపరమైన చర్చలు కొనసాగుతూనే ఉన్నా రెండు దేశాలమధ్య అంతకంతకూ అంతరం పెరుగు తోంది. అందులోనూ భారత్ అంతర్జాతీయ ప్రతిష్టను ఇనుమడింపచేసుకునేందుకు కొన్ని అంశాల్లో ఆచితూచి వ్యవహరిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు. చైనా లోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌లోని ఉయ్‌గర్‌ముస్లింలు, కజక్‌లపై అక్కడి పాలకులు అనుసరిస్తున్న అణిచివేత పాశవిక చర్యలపై ఐక్యరాజ్యసమితిలో నిర్వహించిన ఓటింగ్‌లో భారత్ పాల్గొనకపోవడం ఈసారి విచిత్రంగా మారింది. ఇప్పటివరకూ భారత్ ఉగ్రవాదంపరంగా చేప ట్టిన అన్ని ప్రతిపాదనలను కూడా చైనా తన అభ్యంతరా లను వ్యక్తంచేస్తూ తిప్పికొట్టింది. ప్రత్యేకించి సరిహద్దు ఉగ్రవాదంపై భారత్‌పట్ల చైనా అనుసరించిన విధానానికి ప్రతిగా ఉయ్‌గర్ ముస్లింల అణిచివేతకు సాక్షాత్తూ సమితిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి మద్దతివ్వాలి. ఓటింగ్‌లో పాల్గొని తీరాల్సిందే. అయితే ఈ తీర్మానంపై నిర్వ హించిన ఓటింగ్‌కు భారత్‌తోపాటు పదిదేశాలు మిన్న కుండిపోయాయి. అలాగని ఉయ్‌ఘర్‌ముస్లిలు, కజక్‌లపై జరుగుతున్న సాచివేత, అణిచివేత ధోరణులను సమర్థించ నూలేదు. ఓటింగ్‌కుమాత్రం హాజరుకాలేదు. చైనాలోని జిన్ జియాంగ్‌ప్రావిన్స్‌ లో ఉయ్‌ఘర్, కజక్, ఇతర ముస్లిం మైనార్టీలపై చైనా ప్రభుత్వం ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో కఠినాతీకఠినంగా అణిచివేతను కొనసాగిస్తోంది. ఇందుకు సంబంధించి ప్రపంచదేశాలనుంచి వెల్లువెత్తిన నిరసనలతో సమితి మానవహక్కు విభాగం ఓటింగ్‌కు ప్రతిపాదించింది. భారత్‌సహా ప్రపంచదేశాలన్నీ పాల్గొ నాల్సి ఉన్నా చివరినిమిషంలో భారత్‌తోపాటు మొత్తం 11 దేశాలు ఓటింగ్‌కు దూరం అయ్యాయి. కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్, ఐస్‌లాండ్, నార్వే, స్వీడన్, యుకె, యుఎస్‌లతోకూడిన కీలక దేశాలగ్రూపు ఈ తీర్మానంపై ఓటింగ్‌కు మద్దతిచ్చింది. మానవహక్కుల ఉల్లంఘన ఆరోపణలపై చర్చలకు మద్దతిచ్చేందుకు దేశాలుప్రయత్నిస్తే కేవలం 17 మంది మాత్రమే అనుకూలంగా ఓటువేసారు. చైనా, పాకిస్థాన్, నేపాల్‌తోసహా 19 దేశాలు వ్యతిరేకంగా ఓటువేసాయి. భారత్, బ్రెజిల్, మెక్సికో, ఉక్రెయిన్‌తో సహా 11 మంది సభ్యులు అసలు ఓటింగ్‌కే హాజరు కాలేదు. దీనివల్ల ఏ ఒక్కరు వ్యతిరేకత లేక ఓటింగ్‌లో పాల్గొనకపోయినా సమితిలో తీర్మానం వీగిపోతుందన్న సంగతి తెలిసిందే. భారత్‌తోపాటు ఇతర దేశాలు ఈ ఓటింగ్‌కు హాజరుకాకపోవడంపై భిన్నస్వరాలు వ్యక్తం అయ్యాయి. అయినా చైనా ఇవేమీ లక్ష్యపెట్టడంలేదు. ఉయ్‌ఘర్ ముస్లింలవద్ద చైనాలో వేర్పాటువాదం ప్రభలి పోతోందని, ఇరుగుపొరుగు సరిహద్దులనుంచి చొరబడిన ఇతరముస్లిం మైనార్టీలను కలుపుకుని వీరంతా తిరుగుబాటుకు ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని చైనా పాలకులు ఆరోపణలు, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితిలో పలుపర్యాయాలు చర్చకు వచ్చినా చైనాకు మద్దతిచ్చే దేశాలు అధ్యక్షస్థానంలో ఉండటంతో వీటోతో వీటన్నింటిని పక్కకు నెట్టేసేలా చైనా వ్యూహాత్మక అడుగులు వేసింది. ఓవైపు పెట్టుబడులు, మరోవైపు పారిశ్రామిక వాణిజ్య సామ్రాజ్యాలను ఇతర దేశాల్లో విస్తరించడం వంటి వ్యూహాలతో చైనా ముందుకుపోతోంది. అందువల్లనే చిన్నదేశాలు చైనా పెట్టుబడులు నిలిచిపోవచ్చన్న భావనతో ఓటింగ్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. మరికొన్ని దేశాలకు చైనా భారీ రుణసాయం కూడా అందిస్తున్నది. అందులో పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలుకూడా ఉన్నాయి. చైనా ఇచ్చే ఈ భారీ రుణసాయం నిలిచిపోతే ఆయా దేశాలకు మను గడసైతం కష్టం అయ్యే అవకాశాలు న్నాయి. అందువల్లనే మానవహక్కుల విభాగం ఓటింగ్‌లో ఈ దేశాలు పాల్గొన లేదని తెలుస్తోంది. పైగా చైనా పాలకులు కూడా జిన్ జియాంగ్‌ప్రావిన్స్‌ లో ఉయ్‌ఘర్, కజక్, ఇతరముస్లిం మైనార్టీలపై అణిచివేత ఒట్టిమాటలేనని, ఉగ్రవాదంపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, ప్రపంచ దేశాలు అన్ని కూడా ఉగ్రవాదాన్ని ఉమ్మడిపోరుతో అణిచివేయాలన్న నినాదానికి అనుగుణం గానే తాము నడుచుకుంటున్నామని సమర్థించుకుంటోంది. అంతే కాకుండా చైనా అంతర్గత విషయాల్లో బయటి శక్తుల ప్రమేయాన్ని ఎన్నటికీ సహించబోమని, తమ దేశ సార్వభౌమత్వాన్ని అడ్డుకునే ఎలాంటిశక్తులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామని పరోక్షంగా అమెరికా వంటి దేశాలను కూడా హెచ్చరిస్తూవస్తోంది. అయితే చొరబాట్లు, సరిహద్దుల ఆక్రమణ వంటి అంశాలు వేరు. సరిహద్దుల్లో నివసిస్తున్న మైనార్టీవర్గాలపై అణిచివేత చర్యలు ఒక ఎత్తుఅని, మానవ హక్కుల ఉల్లంఘనను సమితి తీవ్రంగా పరిగణిస్తుందని యూఎన్ మానవహక్కుల విభాగం హెచ్చరిస్తూవస్తోంది. తమదేశంలో ఉగ్రవాదాన్ని మాత్రమే తీవ్రంగా అణిచివే స్తామని, మానవ హక్కుల ఉల్లంఘన ఎక్కడా జరగలేదం టూ చైనా బుకాయింపులకు ఇపుడు కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ఓటింగ్‌కు గైర్హాజరు ద్వారా మద్దతిచ్చినట్లు భావించాలి. అయితే భారత్ ఈ ఓటింగ్‌కు దూరంగా ఉండటంపైనే ఇపుడు అంతర్జాతీయంగా చర్చనీ యాంశం అవుతోంది. రెండు దేశాలమధ్య కొనసాగుతున్న సరిహద్దు వివాదం, ఇరుదేశాల మిలిటరీల విన్యాసాలతో ఉద్రిక్తతలతో నిండి ఉన్న తరుణంలో చైనాకు వ్యతిరే కంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై ఓటింగ్‌కు భారత్ లాంటి ప్రజాస్వామిక దేశాలు దూరంగా నిలవ డంపై సమితిలో కూడా విమర్శలు వెల్లువెత్తాయి. భారత్ మాత్రం ఇతర దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం మంచిదికాదన్న సత్సంప్రదాయంతోనే ఈ ఓటింగ్‌కు దూరం అయిందని తెలుస్తోంది. అయితే విమర్శలకు భారత్ మాత్రమే ఇపుడు జవాబుదారీ అయిందనడంలో సందేహంలేదు.



వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే
తమ కష్టాల ద్వారానే ఎక్కువ
నేర్చుకుంటారు.

వివేకానందుడు



సంపద ప్రారంభంలో సుఖాన్ని,
మధ్యలో భయాన్ని, చివరలో
పశ్చాత్తాపాన్ని కలిగిస్తుంది.

జాన్సన్

## ప్రజావాక్కు

### ఎన్నికల హామీలు నీటిపై రాతలు కారాదు

వర్తమానంలో రాజకీయపాలకులే రాజ్యాంగనిర్మాతలు. ఎందు చేతనంటే రాజ్యాంగబద్ధమా? కాదా? అనే ఆలోచనను దరికి చేరనీయకుండా ప్రజలకు ఎంతో మేలు చేయాలనే తపనతో ఎన్నికలముందు పలు సంక్షేమ, ఉపాధి కల్పన కంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటిఅనేక హామీలు అప్యాయంగా ఇస్తుంటారు. పదవిలోకొచ్చాక వారికనుకూలమైనవైతే ఆఘ మేఘాల మీద మంత్రిమండలి సమావేశాలలో ఆమోదింపచేసి జివోల రూపంలో అమలు చేస్తుంటారు. దానికి ఏ అడ్డంకులు ఉండవు. అదిపాలకుల కర్తవ్యం. అందకు వారు అభినందనీ యులు. కాంట్రాక్టు లెక్చరర్ల వంటి ఉద్యోగులకిచ్చిన హామీలకు మాత్రం కమిటీల మీద కమిటీలు వేసి ఇక్కడ రాజ్యాంగబద్ధ సాకులతో కాలయాపన చేస్తూ, ముందున్న సదుపాయాలను కూడా రద్దు చేసి హామీలకు తూట్లు పొడుస్తూ రాజ్యాంగబద్ధ హక్కులను కాలరాస్తున్నారు.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### వారితో పోల్చడం తప్పు

ఎవరికి వారు తాము అభిమానించే నాయకులు గొప్పవారని దేవుళ్లని అనుకుంటూ ఉంటారు. అనుకోవడమే కాదు వాళ్లు నిజంగా అలాంటి వారే కావచ్చు. వారిలో ఏవో కొన్ని ప్లస్ పాయింట్స్ ఉండిఉండవచ్చు. మంచి పనులు చేసి ఉండవచ్చు. అంతమాత్రానికే వారిని దేవుళ్లతోను, అంబేద్కర్‌తోను, గాంధీతోనుపోల్చడంకరెక్ట కాదు. వారు నిస్వార్థపరులు, త్యాగజీవులు. ప్రతిఫలంఆశించకుండా సమాజహితం కోసం పాటుపడిన మహానుభావులు. వీరేమో నిలువెల్లా స్వార్థమున్న రాజకీయ నాయకులు పదవులు, అధికారంకోసం ఏమైనా చేసే రకాలు. వారికి నేటిపాలకులకి నక్కకినాగలోకానికి ఉన్నంతతేడా ఉంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి!

రాష్ట్రంలో రుణాల ఊబిలో చిక్కుకున్న రైతుల ఆత్మహత్యల వార్తలు నిత్యం పత్రికల్లో చోటు చేసుకుంటున్నాయి. ఈ ఆత్మ హత్యలు ఎక్కువగా రాయలసీమ, బాపట్ల, ప్రకాశం, జిల్లాలోనే చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం ఇప్పటికైనా సమస్య మూలాల్లోకెళ్లి ఈ ఆత్మహత్యలకు తెరదించాలి. కారణాలు తెలుసుకొని, వాటిని అధిగమించడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలి. అంకెల గారడీతో, రైతు భరోసా అంటూ భారీ ప్రకటనలతో రైతుల ఆత్మహత్యలను ఆపలేరు సరికదా, ఆయా రైతు కుటుంబాలు మరింత సంక్షోభంలో చిక్కుకుంటాయి. ప్రజా ప్రతినిధులు ఈ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఆ ఇద్దరు..

ఇద్దరు నాయకులకి పడకపోవడం వారి మధ్య విబేధాలు, గొడవల కారణంగా వివాదాలు చెలరేగి పరిస్థితి రచ్చరచ్చగా తయారవుతోంది. మధ్యప్రదేశ్‌లో కమల్‌నాథ్, సింధియా, పంజాబ్‌లో సిద్దూ, అమరీందర్ మూలంగా ఈ రాష్ట్రాలలో ఏం జరిగిందో తెలిసిందే. చాలా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇలానే ఉంది. ఇద్దరి నాయకుల మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం కాంగ్రెస్ పార్టీ దెబ్బతినిపోవడానికి కారణమవుతోంది. అధికారంలోకి రాలేని పరిస్థితులను సృష్టిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో కూడా ఇద్దరు నాయకులకు పడకపోవడం వారిద్దరు ఎడమొహం, పెడమొహంతో ఉండడం కీచులాటలు జరగడం అన్నది ఎప్పటి నుంచో ఉంది. వీటికి స్వస్తిపలకాలి. తమ వ్యక్తిగత విషయాలకంటె పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని గ్రహించాలి. రాజస్థాన్‌లో కాంగ్రెస్‌పార్టీని విజయతీరాలకు చేర్చే బాధ్యతనూ ఇద్దరు నాయకులు తీసుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

### ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రకటించాలి!

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిన పడిందని ముఖ్యమంత్రిగారు చెప్పడం చాలా సంతోషకరం. అయితే వివిధ శాఖలకు బడ్జెట్ ఆమోదించి విడుదల చేసిన 40వేల కోట్ల రూపాయలు అసలు ఖర్చు చేయలేదని, ఆ డబ్బు ఏమైందో కూడా ఆయా శాఖాధిపతులు చెప్పలేకపోతున్నారని పత్రికల్లో వార్తలువచ్చాయి. అలాగే కాగ్ అడిగిన వివరాలనుకూడా రాష్ట్రఅధికారులు సరిగాచెప్పడం లేదన్న కథనాలు కూడా పత్రికల్లో చూస్తున్నాం. ఉద్యోగుల జీతాలు కూడా ఆలస్యంగా ఇస్తున్నట్లుఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రఆర్థిక పరిస్థితిపై ముఖ్యమంత్రి ఓ శ్వేతపత్రం విడుదల చేసి విమర్శలకు ధీటుగా సమాధానం చెప్పాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మొక్కలు నాటుదాం

నేడు జనాభా పెరిగే కొద్దీ పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుంది. పచ్చదనం కరవైపోతున్నది. స్వచ్ఛమైన గాలి కూడా పీల్చుకోలేకపోతున్నాం. కొందరు ఏళ్లతరబడి ఉన్న చెట్లను సైతం కొట్టివేస్తూ ఎంతో చేటు చేస్తున్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కని నాటితే వారు సమాజానికి ఎంతో మేలు చేసినవారవుతారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించే బాధ్యతని కూడా తీసుకోవాలి. అప్పుడే పర్యావరణం పరిరక్షించబడుతుంది. ఏదో మొక్కలు నాటాము కదా మన పని అయిపోయిందనుకోకూడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# దేశంలో భాషా సమతౌల్యం అవసరం

**రాజ్యాంగకర్త అంబేద్కర్ దీర్ఘదర్శి. ఆయన భారతదేశ మొత్తాన్ని సమతుల్యంగా చూశారు. భారతదేశంలోని అన్నిభాషల, అన్ని సంస్కృతుల, అస్తిత్వ సమతుల్యతను పాటించిన రాజ్యాంగ నిపుణుడు. దేశీయ భాషల్లో సజీవమైన శక్తి ఉంటుందని తెలుసుకున్నాడు. భాషలు విద్యాపరంగా ఎన్నినేర్చుకున్నా తల్లిభాషే అభివ్యక్తిలో ప్రతిభను తీసుకురాగలదని తెలిసినవాడు. ఆయన విశ్లేషణ సమన్వయం తప్పక భారతదేశంలో నెరవేరుతాయి. పాలకులెవరైనా భారత రాజ్యాంగమే పాలనాదిక్సూచి. అంతిమ విజయం రాజ్యాంగ సూత్రాలదే.**



డా॥కత్తి పద్మారావు

భారతదేశంలో భాషల ఉనికి గురించి పెద్ద చర్చ జరుగుతుంది. భాష, సంస్కృతి, జాతి పరస్పర సంబంధితమైనవి. జనజీవనంలో భాష ప్రాధాన్యత చాలా గొప్పది. భాష ప్రజల నుండి పుడుతుంది. పై నుండి రుద్దబడిన భాషలు ప్రజల గుండెల్లోకి మనస్సుల్లోకి చేరలేవు. ఒక జాతిలో అనేక కులాలు ఉన్నా కూడా భాష అనేక సందర్భాల్లో వారు ఐక్యంగా పోరాడే జాతి భావాన్ని వ్యక్తం చేస్తాయి. నేడు హిందియే భారతదేశ ప్రజలందరు తప్పక మాట్లాడాలి, నేర్చుకోవాలి అనే దృక్పథంతో జాతీయత లేదు కదా ఫెడరలిజానికి ఈ ఆలోచన గొడ్డలిపెట్టు అవుతుంది. పెరియార్ రామస్వామి నాయకర్ హిందీని కట్టడి చేసి తమిళ భాషాభివృద్ధి కలిపి చేయడం వల్ల దక్షిణాది అస్తిత్వం నేటికీ వెల్లివిరుస్తుంది. అంతమాత్రన హిందీ భాషకు దక్షిణాది వారు వ్యతిరేకులు కాదు. ఏ భాషయైన అది నేడు తన ప్రాధాన్యత నుండి ప్రపంచవ్యాప్తమవుతుంది. డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్రాల ఉనికి మీద రాజ్యాంగంలో నొక్కిపెట్టారు. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల యంపిలు, ఢిల్లీలో ఉన్న పార్లమెంట్‌లో తమ స్వరాన్ని వినిపించలేకపోవడానికి భాషే కారణం. అందుకే ఆయన హైదరాబాద్‌ను ఉపరాజధానిగా చేయాలని డిమాండ్ చేశారు. హిందీ వచ్చిన మామూలు రాజకీయ నాయకులు కూడా ఢిల్లీలో లాబీయింగ్ చేయగలుగుతున్నారు. తెలుగు, తమిళ, మళయాళ, కన్నడ, ఒరియా భాషల్లోని గొప్ప ఉపన్యాసకులు, వాదనా పటిమ ఉన్న వారు అక్కడ మాట్లాడలేకపోతున్నారు. భాష గురించి ఇచ్చిన నిర్వచనాలన్నింటిలో సామాజిక పునాది పటిష్టంగా మనకు కన్పిస్తుంది. భాష జంతువుల నుంచి మనిషిని విడదీయడమే కాకుండా మనిషిని నాగరికుడిగా మలచి మనిషి అవగాహనను అభివ్యక్తి చేయాలనే కోరిక నుంచి మరింత విస్తృతం చేసింది. భాషలోని పదాలు పలికే పద్ధతి, భావవ్యక్తీకరణలో శ్రావ్యత భాషను ఉన్నతీకరించింది. ప్రపంచాన్ని అల్లుకుంటున్న భాషలన్నీ సమకాలీనంగా మనగలడంలో ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న పదజాలాలను ఇముడ్చుకోవడంలో చొరవ చూపుతున్నాయి. లిఖిత భాషలో ఎంత సామాజిక సంపద దాగుందో అంతకంటే లోతైన చారిత్రాత్మకమైన భావజాల పదబంధాలు, నుడికారాలు మౌఖిక జాతుల్లో, వారి భాషల్లో వారి ఉచ్చారణలో శృతిపేయమైన వారి సామెతల్లో దాగి ఉన్నాయి. ప్రపంచం ఉపరితలంలో ఎంత ఎదుగుతుందో మౌఖిక జాతులు తమ జీవన వ్యవస్థలను ప్రాకృతికంగా అంత విస్తరింపచేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా భాషా సంస్కృతులు విస్తరించి చేయడంలో ఆసియా వాసులకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అనేక దేశాల్లో మూలవాసుల భాషా సంస్కృతులు కప్పివేయబడ్డాయి. అందువల్ల వారి భావజాలం ఇతర దేశీయులకు, జాతీయులకు అందకుండాపోయింది. భాషలోని మూల ప్రకృతి జాతీయతలో ఉంది. ఒక జాతికుండే, జీవన మూలాలన్నీ తమ భాషలో వ్యక్తీకరించబడతాయి. ఇటువంటి దక్షిణ, భాషల గిరిజన భాషల మూలాలను దెబ్బతీయడం భారత దేశం ఉనికిని దెబ్బతీసే ప్రమాదం ఉంది. భాష ప్రధాన సూత్రం ఎక్కువ మందికి అర్థం కావడం జరుగుతుంది. పరిపాలన కూడా అందరికి అర్థం కావడం కోసమే అంబేద్కర్ రెండు రాజధానుల ఉనికిని తీసుకొచ్చా డు. అంబేద్కర్ దక్షిణాది రాష్ట్రాల అస్థిత్వం కోసం ఎంతో పోరా డారు. భాషా రాష్ట్రాల ఉనికి కోసం ఆయన రెండవ రాజధాని అవశ్యకతను ఇలా నొక్కి వక్కాణించారు. మరొక రాజధానిని భారత దేశం భరించగలదా? భారతదేశానికి ఇప్పుడు ఒక రాజధాని ఉంది కదా అన్న జవాబుతో ఈ ప్రశ్నకు




సమాధానం పూర్తికాదు. భారత రాజధాని సంతృప్తికరమైన స్థానంలో లేదు అని భావించినట్లయితే, ఈప్రశ్నను పరిశీలించ దానికి ఇదే సరైన సమయం. బ్రిటిష్ వారి నిష్క్రమణ తర్వాత భారతదేశానికి ఒకే ఒక రాజధాని ఉంది. అది ఢిల్లీ. బ్రిటిష్ వారు రాకముందు భారతదేశానికి ఎప్పుడూ రెండు రాజధానులుండేవి. మొగలాయిల కాలంలో భారతదేశానికి ఢిల్లీలో ఒక రాజధానీ, కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో మరొక రాజధాని ఉండేది. బ్రిటిష్‌వారు వచ్చిన తరువాత వారు కూడా రెండురాజ ధానులను ఏర్పాటు చేసుకున్నారు. ఒకటి కలకత్తా, మరొకటి సిమ్లా, కలకత్తా నుండి ఢిల్లీకి రాజధానిని మార్చుకున్న తరువాత కూడా వారు సిమ్లాను వేసవి రాజధానిగా అట్టేపెట్టుకున్నారు. వాతా వరణ పరిస్థితుల కారణంగానే మొగలాయిలు కాని అవిరామంగా 12 నెలలపాటు ఢిల్లీలో కానీ, కలకత్తాలోకానీ ఉండలేకపోయే వారు. ఢిల్లీలో వేసవి కాలాన్ని మొగలాయిలు భరించలేకపోయే వారు. వేసవి నెలల కోసం వారు శ్రీనగర్‌ను తమ రెండవ రాజధానిగా చేసుకున్నారు. దక్షిణాది ప్రజలకు ఢిల్లీ పూర్తి అసౌకర్యంగా ఉంటుంది. దూరాభారం, చలి ఈ రెండింటి వల్ల వారు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఉత్తరాది ప్రజలుకూడా వేసవి నెలల్లో ఇబ్బంది పడతారు. అయితే అధికార పీఠానికి దగ్గర కావడమూ రాజధానికి సమీపంలో ఉండటంవల్ల వారు వ్యతిరేకతను చూపరు. ఆలోచించాల్సిన రెండో అంశమేమంటే దక్షిణాదిప్రజల మనోభావాలగురించి మూడవ అంశం దేశ రక్షణకు సంబంధించినది. దేశ రాజధాని తమకు చాలా దూరంలో ఉందనేదీ తాము ఉత్తరభారత దేశ ప్రజలచేత పాలింపబడుతున్నామనేదీ, దక్షిణాది ప్రజల అభిప్రాయంగాఉంది. ఇక పరిశీలించాల్సిన మూడోఅంశం అతి ముఖ్యమైనది. అది దేశరక్షణ, ఢిల్లీ దాడికి అనువైనప్రాంతం. ఇరుగుపొరుగు దేశాలు బాంబింగ్ చేయగలిగే దూరంలో ఉంది. ఇరుగు పొరుగు దేశాలతో శాంతియుతంగా ఉండేందుకే భారతదేశంప్రయత్నిస్తోంది. అయినప్పటికీ ఏదో ఒక సమయంలో యుద్ధాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం రాదనుకోవడానికి వీలులేదు. యుద్ధం వచ్చినట్లయితే భారత ప్రభుత్వం ఢిల్లీ వదలి పెట్టాల్సివస్తుంది. భారత ప్రభుత్వం తరలి వెళ్లగలిగే అటువంటి ప్రాంతం ఏది? కలకత్తాను అటువంటి ప్రాంతంగా కొందరు అనుకోవచ్చు. కానీ కలకత్తా కూడా టిబెట్ నుండి బాంబు దాడు లకు ఆమడదూరంలోనే ఉంది. భారత్, చైనాలు నేడు స్నేహదేశాలుగానే ఉన్నప్పటికీ ఈ స్నేహం ఎంత కాలం నిలుస్తుందనేది ఎవరూ ఖచ్చితంగా చెప్పలేరు. భారత్, చైనాల మధ్యసంఘర్షణకు అవకాశం ఎప్పుడూ ఉంది. అటువంటి పరిస్థితుల్లో కలకత్తా నిరుపయో గమవుతుంది. కేంద్రప్రభుత్వం తరలిరాగల సురక్షిత ప్రాంతంగా కలకత్తా తరువాత ఆలోచించతగినది బొంబాయి. అయితే బొంబాయి అనేది రేవుపట్టణం. మన నౌకాదళం మరీ దుర్బలమైంది. కేంద్రప్రభుత్వం బొంబాయికి వచ్చినట్లయితే దానినిపరిరక్షించలేనంత బలహీనంగా ఉంది. మరిక రాజధానిగా ఆలోచించగలిగే నాలుగో ప్రదేశమేదైనా ఉందా? డా॥ బి.ఆర్. అంబేద్కర్ అన్నట్టు హైదరాబాద్‌గాని, విశాఖపట్నంగాని భారతదేశానికి 2వ రాజధానిగా రూపొందించుకోగలిగితే అన్ని రాష్ట్రాలకి సెంటర్‌గా ఉంటాయి. అంతేగాక అన్నిభాషల యంపిలు పార్లమెంటులో స్వేచ్ఛగా మాట్లాడగలుగుతారు. రాజ్యాంగకర్త అంబేద్కర్ దీర్ఘదర్శి. ఆయన భారతదేశ మొత్తాన్ని సమతుల్యంగా చూశారు. భారతదేశంలోని అన్నిభాషల, అన్ని సంస్కృతుల, అస్తిత్వ సమతుల్యతను పాటించిన రాజ్యాంగ నిపుణుడు. దేశీయ భాషల్లో సజీవమైన శక్తి ఉంటుందని తెలుసుకున్నాడు. భాషలు విద్యాపరంగా ఎన్నినేర్చుకున్నా తల్లిభాషే అభివ్యక్తిలో ప్రతిభను తీసుకురాగలదని తెలిసినవాడు. ఆయన విశ్లేషణ సమన్వయం తప్పక భారతదేశంలో నెరవేరుతాయి. పాలకులెవరైనా భారత రాజ్యాంగమే పాలనాదిక్సూచి. అంతిమ విజయం రాజ్యాంగ సూత్రాలదే. ●

# తెలంగాణ ఆత్మగౌరవ పతాక సంగంరెడ్డి

**సాధం వెంకట్**

చావు పుటకల మధ్య జరిగే జీవనయానం ప్రజల జీవనాన్ని, జీవితాన్ని ప్రభావితం చేస్తే అదిఒక అద్భుతం. చారిత్రాత్మకం తెలంగాణ సాధనే జీవితాశయంగా, ఆది నుంచి తుదివరకు తెలంగాణ కల సహకారం కోసం మనసా, వాచ కర్మేనా దశాబ్దాలుగా పోరాటం చేసిన చారిత్రక వ్యక్తిత్వం సంగంరెడ్డి సత్యనారాయణ యాదవ్ సొంతం. ఊరిపేరే ఇంటి పేరుగా గల ముచ్చర్ల సత్యనారాయణగా పిలువబడే ఈయన వరంగల్ జిల్లా ముచ్చర్ల గ్రామంలో జనవరి 01-1933లో సంగంరెడ్డి నర్సయ్య, నర్సమ్మల దంపతులకు జన్మించారు. 2016 అక్టోబర్ 10న మరణించారు. ముచ్చర్ల సత్యనారాయణ మల్టీ డైమన్షల్ పర్సనాల్టీ. తెలంగాణ కోసం జీవితాంతం పరితపించిన మహోన్నత వ్యక్తిత్వం ఆయన సొంతం. తెలంగాణ సాధన కోసం కవి, గాయకుడు, జర్నలిస్ట్ నాయకుడు (మాజీ మంత్రి)గా విస్తృతమైన కృషి చేశారు. ఆయన రాసిన, పాడిన పాటలు తెలంగాణ ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి ఉసిగొల్పాయి. ఆయన రచనలో గానంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం, వివక్ష, ఆత్మగౌరవం ప్రస్ఫుటంగా కనిపించేవి. వివక్ష గురించి ఆయన రాసిన 'మా పెంట మీద కోడి మీకు వంటయినప్పుడు మేము అంటరానోళ్లం ఎట్లయితం' దళిత బహుజనుల పట్ల వివక్షను ముక్కుసూటిగా ప్రశ్నించిన సంగంరెడ్డి సత్యనారాయణ కవితం తీరు ఆయన ముక్కుసూటితత్వానికి, ఖచ్చితత్వానికి నిదర్శనం. ఇలాంటి రాతలతో సమాజంపై తనదైన ముద్రవేశారు. తెలంగాణ సాధన కోసం ఐదు దశాబ్దాలు పోరాడిన నిత్యకృషివలుడు సత్యనారాయణ. ఆయన నడిపిన జై తెలంగాణ పత్రికను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసేవారు. తన మాటలు, పాటలు, ఉపన్యాసాల ద్వారా ప్రజల జీవనం జీవితంలోకి తెలంగాణ కల ఆకాంక్షనుబలంగా చొప్పించారు.




నేడు సంగంరెడ్డి సత్యనారాయణ వర్ధంతి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆశయ సాధనే లక్ష్యంగా, ఆశగా, శ్వాసగా జీవించారు, పరితపించారు. నిజాయితీతో బతుకును గెలిచినవాడు ముచ్చర్ల సత్యనారాయణ 10న జరగాల్సిన వర్ధంతిసభ దసరా పండుగ వల్ల ఈ నెల 16న వరంగల్‌లో ఆయన తనయుడు డాక్టర్ సంగంరెడ్డి పృద్వీరాజ్ ఆధ్వర్యంలో ఆరోవ వర్ధంతిసభను నిర్వహించనున్నారు. ఆయన జీవితం నల్లేరుపై నడక కాదు. కవిగా ఎన్నో రాజకీయ రచనలు చేశారు. కౌలు రైతుల సమస్యలను పాటలతో ధ్వనింప చేశారు. తెలంగాణ ప్రజాసమితిని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నప్పుడు ముచ్చర్ల అంగీకరించలేదు. చెన్నారెడ్డి ముఖం మీదే విమర్శించాడు. ఆయన పాటలు విమర్శలు నాయకులకు కంటగింపులయ్యాయి. ఆయన్ని పక్కనబెట్టారు. 1969-72 తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించారు. 1982లోతెలుగు దేశం పార్టీ ఏర్పాటు తర్వాత ముచ్చర్లశక్తియుక్తుల గురించి ఎన్టీఆర్‌కు తెలిసి హయగ్రీవాచారిని ఓడించే దమ్ము నీకేఉందంటూ టిడిపి తరపున నిలబెట్టారు. తానేనాయకుడు, గాయకుడై ఒంటిచేత్తో ఎన్నికల సభలను ఉర్రూతలూగించి గెలిచారు. రవాణాశాఖ మంత్రిగా నియమితులైన నాటినుంచి ముచ్చర్ల సుఖంగా లేరు. ఫైళ్ల మీద బలవంతంగా సంతకాలు చేయవలసి వచ్చిన ప్రతిసారి ముఖ్యమంత్రితో విబేధించాడు. వాస్తవాలు ఆయన దృష్టికి తెచ్చి కంటుఅయ్యారు. ఆగ్రహంతో నాదెండ్ల వర్గంలో చేరాడు. అది విఫలమయ్యాక జీవితం కోసం చిన్నవ్యాపారం చేశాడు. ఆయన జీవితాంతం సెక్రటేరియట్ మెట్లు ఎక్కనని శపథం చేసి ఆచరించారు. ●

# పెనుభారంగా మారిన వైద్యం

**మేకిరి దామోదర్**

అందరికీ ఆరోగ్యంతోనే ఆనందం, సంతోషానికి మించిన సంపద లేదు. సేవకు మించిన భాగ్యం లేదు. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం' అనిఅంటారు. ఇది నినాదం మాత్రమే కాదు. ప్రభుత్వాల విధానం కావాలి. ఇన్నాళ్ల ప్రజాపాలనలో ఆరోగ్యమనే మహాభాగ్యం దేశ ప్రజలకు అందని ద్రాక్షల మిగిలిపోతుంది. దీన్నిమన ప్రజాపాలకులు సాధించలేరా!లోపం ఎక్కడుంది? విద్యా, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని నిర్దేశించుకున్నాం. అంతర్జాతీయంగా వైద్యరంగంలో ప్రగతి పదాన పయనిస్తున్న దేశాల పాలకుల, పాలన విధానాల స్ఫూర్తిని పొందాల్సిఉంది. చిత్తశుద్ధితో ఆచరణలో నిబద్ధతో ముందుకెళ్లాల్సిఉంది. మనదేశంలోని ప్రజాజీవితాలకు వైద్యం పెనుభారంగా మారింది. 2004-2009 సంవత్సరాల మధ్య ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వ, ప్రైవేట్ పద్దుల కింద నమోదైన మొత్తం వ్యయం లెక్కిస్తే జిడిపిలో 4.2 నుంచి 3.2 శాతానికి తగ్గిపోయినట్లు కేంద్ర నివేదికే తెలిపింది. అంతేకాకుండా మరింత ఆందోళన కలిగించే అంశం ఏమిటంటే? ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వాలు చేస్తున్న వ్యయంతో పోలిస్తే ప్రజానీకం సొంతంగా మోస్తున్న భారం మరీ భారంగానే ఉంది. ఇలా తడిసి మోపెడు అవుతున్న జేబులో నుంచి ఖర్చు చేస్తున్న భరించలేని ఆస్పత్రుల బిల్లుల కారణంగా మనదేశంలో ప్రతియేటా ఆరుకోట్ల మంది దుర్భర దారిద్ర్యంలోకి నెట్టివేయబడుతున్నారు. ప్రజల ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా దేశ ప్రజలందరికీ ఆరోగ్యసేవలు అందించాలని అనేక కమిటీలు సూచించినాయి. మరోవైపు వైద్యచికిత్సల వ్యయం అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని మానవీయకోణంలో సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం వైద్యారాష్ట్రాల పరిధిలోని అంశం అంటూ అరకొర కేటాయింపులతో చేతులు దులుపుకుంటుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వారు చేసిన సూచనలు ఇలా ఉన్నాయి. మనదేశంలో ప్రభుత్వాలు దశాబ్దాలుగా వైద్యరంగంపై నిర్లక్ష్యం వీడి మౌలిక వసతులు, ఆధునిక యంత్రపరికరాలు, పెట్టుబడులు పెంచాలని, నిపుణులను వైద్యసిబ్బందిని సహాయకులను అవసరమైన మేరకు అన్ని వైద్యవిభాగాల్లో తగినంత నియమించాలి. అలాగే జిడిపిలో మూడుశాతాన్ని ప్రజారోగ్యానికి వ్యయం చేస్తే ప్రజలపై వైద్య భారం సగం తగ్గిపోతుందని ఆర్థిక సర్వే సూచనలు 'అడవి కాచిన వెన్నెల్లా' ఉంది. ఈమధ్య కేంద్రం బడ్జెట్లో వైద్య ఆరోగ్య కేటాయింపులు జిడిపిలో 1.8శాతానికే పరిమితమవడం చూస్తుంటిమి. మూడో వంతు జనాభాకు బీమాసౌకర్యాలు లేవు. యూకె, అమెరికా, స్వీడన్, జపాన్, జర్మనీ దేశాలు జిడిపిలో 10 శాతం అంతకుమించి కేటాయించి ప్రజారోగ్యానికి రక్షణ నిలుస్తున్నాయి. ప్రపంచంలోని ఆయా దేశాలు ప్రజారోగ్యానికి వెచ్చిస్తున్న నిధులను, ఆరోగ్యరక్షణకు వారు చేస్తున్న విధానాల నుండి స్ఫూర్తి పొందాల్సి ఉంది. దేశంలోని మహానగరాలు, నగరాలు, పట్టణాలు జిల్లా కేంద్రాలకు అధునాతన ప్రభుత్వ వైద్యాన్ని ఏర్పరుస్తున్న పాలకుల విధానాలు అభినందనీయం. అదేవిధంగా మండల స్థాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, తాలూకా



స్థాయి వైద్యశాలలను అన్ని స్థాయిల్లో బలోపేతం చేస్తే గ్రామీణ ప్రజాజీవితాలకు మంచి వైద్యాన్ని అందించిన వారు అవుతారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాలు అవినీతికి, అక్రమాలకు అడ్డగా మారినాయని, ప్రభుత్వానికి పెద్దఎత్తున ఫిర్యాదులు అందడంతో వెంటనే తనిఖీఆదేశించింది. జిల్లాస్థాయిలో ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులు, ప్రభుత్వ వైద్యసిబ్బంది నియామకాలు, బదలీలు, ఒప్పంద వైద్యులకు వేతనాలు చెల్లింపులో ఇలా ఏపని జరగాలన్నా పలు జిల్లాల్లో వైద్య ఆరోగ్య అధికారి ఓ కార్యాలయానికి అవినీతి ముడుపులు అందాల్సిందే అని ఆరోపణలు, విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రులు ముడుపులు ఇస్తే ఎలాంటి తనిఖీలు జరపకుండా అనుమతిలిస్తున్నారని, ఎన్ని తప్పులున్నా చూసిచూడనట్లు ఆ తప్పులను కప్పిపుచ్చుతున్నారని విమర్శలున్నాయి. కొన్ని ఆస్పత్రుల్లో అగ్నిప్రమాదాలు జరిగిన, నిబంధన విరుద్ధంగా నడిపిన, నకిలీ వైద్యులను బయట పడిన, పారిశుద్ధ్యం పాటించకపోయినా తాత్కాలికంగా చర్యలు తీసుకొని మళ్లీ కొన్నాళ్లు యధాస్థితిలోనే నడవడం వెనుక ముడుపులు చేరుతున్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి వేళ ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ, ప్రైవేట్ వైద్య కేంద్రాలను తనిఖీలకు ఆదేశించడంతో 18 జిల్లాల్లో ఐదు రోజుల్లో 311 ఆస్పత్రులను తనిఖీచేశారు. అందులో 21 ఆస్పత్రులు మూసివేశారు. ఇంకొన్నింటికి జరిమానాలు వేశారు. ఇంకా 15 జిల్లాల్లో తనిఖీలు చేయాల్సి ఉంది. ఈ అవినీతి అక్రమాలపై నిశితంగా దృష్టి సారించాలని ప్రజాభిప్రాయం వెలువెత్తుతుంది. ప్రభుత్వ ఆదేశాలతో జరుగుతున్న తనిఖీలవల్ల ప్రజారోగ్యం పరిఢవిల్లాలి. అలాగే ఉద్యోగ ఆరోగ్య పథకం నిలిచిపోయి మూడేళ్లు అవుతున్నా దీని గురించిప్రభుత్వం శ్రద్ధపెట్టడం లేదు. ఉద్యోగులు అధికారులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రభుత్వ పాలన సజావుగా సాగుతుంది. మాది ఉద్యోగుల స్నేహపూర్వక ప్రభుత్వం అనిఘనంగా చెప్పుకుంటున్నప్పటికీ, ఉద్యోగుల ఆరోగ్య పథకం అమలు విషయంలో మీనమేషాలెక్కిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాలు ఎన్నిసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వ విధానంలో మార్పురాలేదు. ఈ ఆరోగ్యపథకం నెట్‌వర్క్ ఆస్పత్రుల వీరిని గడప తొక్కనివ్వడం లేదని ఆవేదన చెందుతున్నారు. మరోవైపు మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీం కింద వైద్య సేవలు పొందితే అట్టి బిల్లులు మంజూరికి నెల సమయం పడుతుంది. అంతేకాకుండా మంజూరు అయిన బిల్లులు నిధులులేని పేరిట మరింత కాలయాపనచేస్తున్నారు. సాధారణ ప్రజలకు వైద్యం చికిత్సలు అందిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా దీనిని అమలు చేసేవారు. దీని ద్వారా నెట్‌వర్క్ ఆస్పత్రులకుపంపించే బిల్లులను ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేయడం లేదు. ఇప్పటికే సుమారు 300కోట్లకుపైగా బకాయిలు రావాల్సి ఉందని ఆస్పత్రుల యాజమాన్యాలు అంటున్నాయి. ఇందులో కొన్ని ఆస్పత్రులు దొంగ బిల్లులు పెట్టి ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశాయని ప్రభుత్వం అంటుంది. అందువల్లే నిలిపివేశామని చెప్తుంది. బిల్లులజాప్యం ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు గత్యంతరం లేకపోవడంతో ప్రస్తుతం మెడికల్ రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌పైనే ఆధారపడుతున్నారు. అప్పోసప్పో తెచ్చి ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకొని సంబంధితశాఖ అధికారులకు బిల్లుల ప్రతిపాదనలు పంపినప్పటికీ అవి నెలకొద్ది మంజూరు కావడం లేదు. అంతేకాదు సరైన పత్రాలు లేవని ఏదో కొర్రిపెట్టి విభాగాధిపతి కార్యాలయాలు, వైద్య విద్యాసంచాలకుల కార్యాలయాలు తిరస్కరిస్తున్నాయని బాధితులు గోడు వెలబోసుకుంటున్నారు. ఇలాఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల వైద్యాన్ని సొంత డబ్బులతో చేయించుకొని వాటిని రాబట్టుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వంచిత్తశుద్ధితో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి వెంటనే అమలు చేస్తే నిరాటంకంగా వైద్యాన్ని సకాలంలో అందించి ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యానికి భరోసా కల్పించాలి. ●

# వాల్మీకి రచించిన రామాయణం అన్ని శాస్త్రాల సమాహారం

**నరసరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** వాల్మీకి రచించిన రామాయణం అన్ని శాస్త్రాల సమాహారం అని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వాల్మీకి మహాఋషి జయంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహాత్ముల జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో అందరూ పాల్గొని వారి జీవిత విశేషాలను, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. వాల్మీకి పుట్టిన తెగ దొంగతనాలు, హత్యలు చేసే వారిగా ఆ నాడు సమాజంలో ఉన్నట్లు తెలిపారు. అయితే నారద మహాఋషి సూచనలతో వాల్మీకి మహాఋషిగా మారారని తెలిపారు. అన్నదమ్ములు, భార్యభర్తలు, తండ్రి కొడుకుల అనుబంధాలను తెలిపే మహా గ్రంథాన్ని వాల్మీకి రాశారని కలెక్టర్ శివశంకర్ గుర్తు చేశారు. రామాయణంలోని ప్రతి అంశం ఒక మంత్రంలా ఉంటుందని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసరావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

# బిసీ ప్రజాప్రతినిధులతో బిసీల ప్రయోజనాలు శూన్యం

### --కేశన శంకరరావు

**గుంటూరు , అక్టోబర్ 9, ప్రభాతవార్త :** వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బిసి సామాజిక వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధుల వల్ల బీసీలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక చుట్టుగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా నూతన అధ్యక్షుడిగా మంగళగిరి ప్రాంతానికి చెందిన పారేపల్లి మహేష్‌ను



మహేష్‌కు నియామకపత్రం ఇస్తున్న కేశన శంకరరావు

నియమిస్తున్నట్లు కేశన ప్రకటించిన అనంతరం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేశన మాట్లాడుతూ బిసి సామాజిక వర్గం పేరు చెప్పుకొని వారి ఓట్లతో ప్రజాప్రతినిధులుగా గెలిచి,వారి వారి స్వార్థంకోసం ఉన్నత పదవులు సాధించేందుకు బిసి సామాజిక వర్గాన్ని ప్రజాప్రతినిధులు పావుగా వాడుకుంటున్నారని ఎద్దేవ చేశారు.ఆధిపత్య కుల పార్టీలకు తాకట్టుపెట్టి బిసి సామాజిక వర్గాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రలో ఏర్పడిన ప్రభుత్వం,సామాజికంగా,ఆర్థికంగా బలమైన మరో సామాజిక వర్గాన్ని బిసి లో చేర్చాలని ఆమేరకు అసెంబ్లీ తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు ఆ పార్టీలో కొనసాగుతున్న బిసి సామాజిక వర్గ శాసనసభ్యులు నోరెందుకు మెదపలేదని ఆయన ప్రశ్నించారు.ఆనాడు బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంజునాథ కమీషన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి బిసి ప్రజా ప్రతినిధులు కనీస మద్దతు తెలపక పోవడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.ఆదిపత్య కుల పార్టీల మెప్పుకోసం సొంత సామాజిక వర్గాలనే తాకట్టు పెట్టిన ఘనత నాడు అధికార పక్షంలో కొనసాగిన బిసి సామాజిక ప్రజాప్రతినిధులకే చెల్లిందని కేశన తీవ్రంగా విమర్శించారు.కార్యక్రమంలో సంఘ యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్,రాష్ట్ర నేతలు డాక్టర్ నిమ్మల శేషయ్య,తన్నీరు ఆంజనేయులు,అన్నవరపు నాగమల్లేశ్వరరావు,ముప్పన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.3లక్షల పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

**గుంటూరు క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** కారులో అ క్రమంగా తరలిస్తున్న పొగాకు ఉత్పత్తులను ఆదివారం అరండల్‌పేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగాఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. కారులో పొగాకు ఉత్పత్తులు తరలిపోతున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. సీఐ రామానాయక్ ఆధ్వర్యంలో ఎస్సై రామాంజనేయులు సిబ్బందితో కలసి శ్రీనగర్ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేశారు. అదే సమయంలో వస్తున్న ఇన్నోవా కారులో సోదాలు జరపగా గుట్టురట్టయ్యింది. సుమారు రూ.3లక్షల విలువైన బోల్ట్ ఫిల్టర్ ఖైని ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారును స్వాధీనం చేసుకొని ప్యాకెట్లను తరలిస్తున్న నల్లచెరువు ఒకటో లైనుకు చెందిన వేల్పూరి ఆదిత్య, పాతగుంటూరు బూర్లెవారి వీధికి చెందిన శికాకొలి మణికంఠసాయిలను అరెస్ట్ చేశారు. కేసులో ఆర్‌టీసీ కాలనీకి చెందిన ఉడతా రాజశేఖర్ అనే వ్యక్తిని అరెస్ట్ చేయాల్సి ఉందనిసీఐ తెలిపారు.



గుంటూరు వార్త



రోటరి ఉచిత ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

# చిలకలూరిపేట రోటరిక్లబ్ సేవలు ప్రశంసనీయం

## : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, అక్టోబరు9,ప్రభాతవార్త:** చిలకలూరిపేట రోటరీక్లబ్ సేవలు ప్రశంసనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో ఉన్న రోటరి కమ్యూనిటి భవనంలో నూతనంగా ఎర్పాటు చేసిన రోటరి ఉచిత ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారంమంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సభకు రోటరి క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి విడదల రజిని మాట్లాడుతూ చిలకలూరిపేట ప్రాంతంలో రోటరిక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు.

తొలుత రోటరి భవనానికి స్థలాన్ని దానం చేసిన తోట భరతుడు చిత్రపటానికి మంత్రి విడదల రజిని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రోటరీ ఉచిత ఆరోగ్య కేంద్రానికి తన సహకారాన్ని అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి హరిదాసులు శ్రీనివాసరావు, కోశాధికారి గోగినేని నాగేశ్వరరావు, రోటరి హెల్త్ డైరక్టర్ డాక్టర్ కందిమళ్ల వాసుదేవ్ అంకమ్మచౌదరి, డాక్టర్ గిరికుమార్, డాక్టర్ రంగారావు, రోటరి డైరక్టర్లు దండా లక్ష్మీనారాయణ, పొట్టి శ్రీరాములు, పోట్రు పూర్ణచంద్రరావు, మానం శ్రీనివాసరావు, గట్టా హేమకుమార్, పండరీపురం రోటరిక్లబ్ అధ్యక్షుడు పోలిశెట్టి రాఘవయ్య, లంకా ఆదినారాయణరెడ్డి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లపాటి రాజ్యలక్ష్మీ, యస్ జయలక్ష్మీ, గట్టు సరోజని, వైసిపి పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, రోటరి సభ్యులు పాల్గొన్నారు.



రోగులకు మందులు అందచేస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని

# ఏపీ ట్రాన్స్‌కో నెట్ వర్క్‌ను బలోపేతం చేయాలి

## - రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరరెడ్డి
## - సజావుగా ఏపీపీడీఈ అసోసియేషన్ ఎన్నికలు

**గుంటూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:** విద్యుత్తుశాఖ ఏపీ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం ఘనంగా జరిగింది. పెదపలకలూరురోడ్డు గుంటూరు క్లబ్‌లో రాష్ట్ర అధ్యక్షులు వి.వి.మహేశ్వరరెడ్డి అధ్యక్షతన కొనసాగింది. విశిష్ఠ అతిధిగా రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఎం.అర్జునుడు, రాష్ట్ర ప్రధాన




కార్యదర్శి కె.వి.శేషారెడ్డితో పాటుగా రాష్ట్రం నలుమూలల నుంచి డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కామ్, ట్రాన్స్ కో, జెన్ కో నాయకులు విచ్చేశారు. చర్చలు, నివేదికల అనంతరం2023-24 సంవత్సరానికి అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి పి.నరసింహ మూర్తి పర్యవేక్షణలో ఎన్నుకొన్నారు. ఛీఫ్ అడ్వైజర్‌గా ఎ.సుబ్బారావు, ప్రెసిడెంట్‌గా వి.వి.మహేశ్వరరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.హుస్సేన్‌ఖాన్, సెక్రటరీ జనరల్‌గా కె.వి.శేషారెడ్డి, వైస్ ప్రసిడెంట్‌గా కె.వి.రమణరావు, డిప్యుటీ సెక్రటరీ జనరల్‌గా పి.సన్యాసిరావు, డిప్యుటీ సెక్రటరీ జనరల్(ఏపి ట్రాన్స్‌కో)గా బి.కె.మిశ్రా, ఫైనాన్స్ సెక్రటరీగా కె.వీరయ్య చౌదరి, ఆఫీసు సెక్రటరీగా ఆర్.సాంబశివరావు, జాయింట్ సెక్రటరీలుగా ఏపీ ఎస్‌పీడీసీఎల్, ఏపీ సీపీడీసీఎల్, ఏపీ జెన్ కో, ఏపీ ట్రాన్స్‌కోల నుంచి వరుసగా సి.గోపినాథ్, సీహెచ్ అమలేశ్వరరావు, ఎన్.సురేష్‌బాబు, డి.చిన్నా మద్దిలేటి, కె.ఫైడిరాజు, జి.నాగరాజా, జి.రామయ్య, కె.వై.రమేష్, యం.ఉదయ కిరణ్, డి.యన్.డి ప్రసాద్, చక్రవర్తి, టి.సోమశేఖరరెడ్డి, పి.వి.యన్.ఆర్.ప్రసాద్, కె.రోహిణిలు ఎన్నికైనారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సర్వీసులు త్వరగా రిలీజ్ చేయడానికి అవసరమైన ట్రాన్స్ పార్మర్లు, లైన్ సామాగ్రిని వెంటనే సమకూర్చాలని కోరారు. జూనియర్ ఇంజనీర్లకు, అసిస్టెంట్ ఇంజనీర్లకు మద్య ఉన్న ఇంక్రిమెంట్ల వ్యత్యాసాన్ని 15 నుంచి 5కు తగ్గించాలని, విద్యుత్తు సవరణ చట్టం-2022ను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేషారెడ్డి మాట్లాడుతూ పనిభారం ఎక్కువైనందున 20వేల సర్వీసులు కంటే ఎక్కువగా ఉన్న సెక్షన్‌లను విభజించి కొత్త సెక్షన్‌లను ఏర్పాటుచేయాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో విద్యుత్తు సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లుగా జిల్లా కేంద్రాల్లో కొత్త సర్కిల్స్ ఏర్పాటు చేసి కొత్త పోస్టులను కూడా మంజూరు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డి.ఎ లను వెంటనే మంజూరే చేయాలని సూచించారు. ముఖ్య సలహాదారు సుబ్బారావు మాట్లాడుతూ విద్యుత్తు సంస్థలో ఉన్న డిప్లమో ఇంజనీర్లు వ్యవసాయదారులకు 9 గంటలు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు అందించాలని కోరారు. అలాగే వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికైన వారిని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

# రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన

**గుంటూరు ,అక్టోబర్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా జనసేన పార్టీ రానున్న కాలంలో కీలకపాత్ర పోషిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్రాణమ్ మార్కొండేయబాబు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక జనసేన నగర పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షుడు నేరెళ్ళ సురేష్ ఆధ్వర్యంలో 49,50,53,54,55వార్డులకు చెందిన ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీ వర్గాలకు చెందిన వివిధ రాజకీయపార్టీలకు చెందిన కార్యకర్తలు భారీ సంఖ్యలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు.ఈ



జనసేనలో చేరిన మహిళలతో నేతలు నేరెళ్ళ,మార్కండేయులు తదితరులు

సందర్భంగా మార్కండేయబాబు మాట్లాడుతూ వైకాపా అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో అవినీతి,అరాచకం పెట్రేగిపోతుందన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే ఏకైక పార్టీ జనసేన మాత్రమేనన్నారు.తమ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని 19డివిజన్ల నూతన అధ్యక్షులను నేరెళ్ళ సురేష్ నియమించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమల్,47వ డివిజన్ కార్పొరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి, 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ,జిల్లా ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లికా,జిల్లా నేతలు ఉప్పు వెంకటరత్తయ్య, ఆళ్ళహరి,నగర ఉపాధ్యక్షులు చింత రేణుకారాజు,కొందూరు కిషోర్‌కుమార్,నగర ప్రధాన కార్యదర్శి కటకంశెట్టి విజయలక్ష్మీ, ఎడ్ల నాగమల్లేశ్వరరావు,సూరిశెట్టి ఉపేంద్ర,నగర కార్యవర్గ సభ్యులు,వీరమహిళలు,జనసైనికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 12న విజయవాడలో జరిగే సెమినార్‌ను జయప్రదం చేయండి

**గుంటూరు విద్య, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ఈనెల 12న బుధవారం మధ్యాహ్నం 3గంటలకు విజయవాడలోని గాంధీనగర్‌లో ఉన్న ప్రెస్‌క్లబ్‌లో "100సంవత్సరాల భారత కమ్యూనిస్టు ఉద్యమం-బహుజన శ్రామిక వర్గ దృక్పథం" అనే అంశంపై సెమినార్ జరుగుతుందని హైకోర్టు న్యాయవాది,సామాజిక న్యాయకేంద్రం రాష్ట్ర కన్వీనర్ వైకె అన్నారు.ఈ మేరకు ఆదివారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెమినార్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం వైకె మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 12న జరిగే సెమినార్‌కు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.వై.రత్నం,ఏఎన్‌యు ప్రొఫెసర్ అబ్దుల్ నూర్‌భాషా,ఉద్యమ నాయకులు సాధు మాల్యాద్రి తదితరులు పాల్గొని సెమినార్‌పై చర్చించనున్నారని వెల్లడించారు.కమ్యూనిస్టు ఉద్యమకారులు,మేధావులు,ఆలోచనాపరులు,కారల్‌మార్క్స్ వాదులు,అంబేడ్కర్ వాదులు,ఫూలే అభిమానులు పాల్గొని సెమినార్‌ను జయప్రదం చేయాలని వైకె కోరారు.ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్,భీమ్‌సేన సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం,సామాజిక ఉద్యమకారులు,గంటా ప్రభుదాస్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక జనసేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు,న్యాయవాది వై.వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# సమస్యల సుడిగుండంలో పత్తి రైతు

## ..అధిక వర్షాలకు రంగుమారుతున్న పత్తి పంట..పెట్టుబడి బారెడు..ఆదాయం మూరెడు..విలవిల లాడుతున్న రైతులు

**యడ్లపాడు, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** తొలకరి ప్రారంభమై మూడు మాసాలు కావస్తున్నప్పటికీ అశాజనకమైన వర్షాలు పడినప్పటికి సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయని పలు గ్రామాల రైతులు విలవిలలాడుతున్నారు. దానికి తోడు ఒక దాని వెంట మరొకటి వరుసగా అల్పపీడన ద్రోణులు నెలకొని పడిన అధిక వర్షాలకు తొలకరి సమయంలో అశాజనకంగా ఉన్నాతదుపరి వర్షాలకు పంటకు ఇబ్బందులు తప్పటం లేదని అంటున్నారు. ప్రత్తి పంటకు కావలసినంత వర్షపాతం కన్నా సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో అధికమవ్వటంతో పల్లపు ప్రాంతాలలో ఉన్న ప్రత్తి పొలాలు ఎదుగుదల లేక గిడసబారి పోయాయని, ఏపుగా పెరిగిన పొలాలలో పాయలు తొక్కవల్సిన అవసరం వచ్చిందంటున్నారు. పడుతున్న వర్షాలకు పడిన పూత, కాయ రాలిపోవటం తప్ప అది పక్వానికి వచ్చే పరిస్తితులు లేవని, దీనికితోడు మొక్కలతోపాటు కలుపు అధికంగా పెరుగుతుందని, అంతర్ వ్యవసాయ పనులు నిర్వహించే అవకాశాలు లేక ఇబ్బందులు పడవల్సి వచ్చిందని, గత సంవత్సరం కంటే కొంత మేర అశాజనకంగా ఉన్నాయని అనుకుంటే వీటికి తోడు అధిక వర్షాలకు దెబ్బతింటున్నాయని, ఏపుగా పెరగటంతో మొక్కకు ఉన్న క్రింద కాపు సరిగా లేకపోవటంతో తీవ్ర నష్టాలను చవిచూడవల్సి వచ్చిందని,ఇప్పటి వరకు పండిన కూరగాయల పంటలు నట్టేట ముంచాయని, వాటికి పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవటం వల్ల చేతిలో ఉన్న పైసలుసైతం ఖర్చు అయ్యాయని, మరలా అదే దిశగా ప్రత్తి పంట చేరుతున్నదని అంటున్నారు. అరుంగాలం కష్టపడి పండించిన ప్రత్తి పంట చివరకు పురుగులు పీల్చి పిప్పి చేస్తున్నాయని, వీటి కారణంగా కాయలు పరిపక్వతకు రాకముందే దెబ్బతింటున్నాయని, వీటి వల్ల దిగుబడులు సగానికి పైగా పడిపోవటం జరుగుతుందన్నారు. అన్నిటికి ఎదుర్కొని వచ్చిన కొద్దిపాటి కాయలు తడిచిపోవటం వాటిని అరబెట్టిన కాయలు చివరికి పగిలినా అందులోని ప్రత్తి నాణ్యతలేకపోవటం వల్ల అదీను ధరపలకదంటున్నారు, ఖర్చులు ఎక్కువైనాయని, కాని దిగుబడులు లేకపోవటంతో అప్పుల పాలవటం తప్పదంటున్నారు.. ఏటా వర్షాలు లేక ఇబ్బందులకు గురయ్యేవారమని, నేడు మాత్రం అధిక వర్షాలకు ఇబ్బందులు తప్పటం లేదంటున్నారు.



ప్రత్తి పంట

.ప్రభుత్వం రైతులను అదుకోవాలి, డివిజన్ రైతు సంఘం నాయకులు కారుచోల రోశయ్య డిమాండ్ చేస్తున్నారు. ఉన్నదికాస్తా విత్తనాలు, ఎరువులు, పైమందులు కొనుగోలు చేసి చివరికి అవి చాలక అప్పులుచేసి ఖర్చుచేసినా చివరికి అధిక వర్షాల బారిన పడి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అదుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతు భరోసాతోపాటు పంట నష్టపోతున్న రైతులకు పంట నష్టపరిహారం అందేవిధంగా చూడాలని అంటున్నారు. కొత్తపాలెం రైతు సాంబయ్య వివరిస్తూ ఒకేడు అతివృష్టి మరొక ఏడు అనావృష్టితో ఇబ్బందులు పడక తప్పటం లేదని, పంట చేతికి అందుతుందా లేదా అన్న అనుమానాలతోనే వ్యవసాయం చేయటం తప్ప మరొకటి లేదన్నారు. సమయానికి ఏదోరకంగా అప్పుచేసి పొలం చేస్తున్నామని, ఖర్చులుకూడా రాని పరిస్తితులు నెలకొంటున్నాయని అంటున్నాడు. ఖర్చులు అధికమవుతున్నాయి ఉన్నవ రైతు శ్రీనివాసరావు వివరిస్తూ వర్షాలు పడినా పడకపోయినా ఖర్చుల లో తేడాఏమి లేదని, పైమందులు, బలం మందులు పెట్టాలంటే ముందు సమయానికి డబ్బులు అందాలని, వాటిని సమకూర్చేలోపే మరలా వర్షాలు అధికమవ్వటంతో పంటలో ఉన్న కలుపు నివారణకు చర్యలు తీసుకోవటం వంటివాటిపై దృష్టి సారించవల్సి వస్తుందని అంటున్నారు. ఈ విధంగా వ్యవసాయం చేయాలంటే కష్టంగా ఉన్నదని, చివరికి వ్యవసాయం చేయలేని పరిస్థితులు నెలకొంటున్నాయని అంటున్నారు. ప్రభుత్వాలు రైతులను అదుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.



గుడ్డి కాయలను అరబెట్టిన రైతులు

# మత్తు వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి

**గుంటూరు , అక్టోబర్ 9, ప్రభాతవార్త :** మత్తు వైద్యుల సంఘం (Indian association of anasthesiologists)రాష్ట్ర అధ్యక్షురాలిగా గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ మత్తు వైద్యనిపుణురాలు,తులసీ హాస్పటల్ నిర్వహకురాలు డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి ఎన్నికయ్యారు.గుంటూరు వైద్య కళాశాలలో ఈనెల 7నుండి 9వరకు మత్తు వైద్యుల 31వ రాష్ట్రస్థాయి వార్షిక సదస్సు జరిగింది.సదస్సులో డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి సంఘ నూతన రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన మత్తు వైద్యులు సదస్సుకు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా సంఘ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.ఎం.వెంకటగిరి మాట్లాడుతూ యువ మత్తు వైద్యుల నైపుణ్యాభివృద్ధికి రాష్ట్ర సదస్సు ఎంతగానో దోహద పడుతుందన్నారు.సీనియర్ వైద్యుల అనుభవాలు యువవైద్యులకు ఉపయుక్తమన్నారు. డాక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో మత్తు వైద్యుల పాత్ర కీలకంగా మారిందన్నారు.నూతన ఆవిష్కరణల ఫలితంగా మత్తు వైద్య విభాగం ఆధునికతను



నూతన కార్యవర్గంతో మత్తువైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ ప్రశాంతి

సంతరించుకుందన్నారు.రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి సంఘం మరింతగా బలోపేతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానన్నారు.అన్నీ జిల్లాల్లో మత్తు వైద్యంపై ప్రజల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.సీనియర్ వైద్యులను సమన్వయం చేసుకుంటూ వారి విలువైన సూచనలతో రానున్న కాలంలో ఐఎస్ఏ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టంచేశారు.ఐఎస్ఏ రాష్ట్ర నూతన కార్యవర్గంలో అధ్యక్షురాలిగా డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి,ఉపాధ్యక్షుడుగా డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాస్,కార్యదర్శిగా డాక్టర్ అచ్యుతరామయ్య,స్టేట్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ తారక్ ప్రసాద్,కోశాధికారిగా డాక్టర్ వి.శ్రీనివాసరావు,కార్యవర్గ సభ్యులు డాక్టర్ సతీష్ (వైజాగ్),డాక్టర్ చిట్లా కిరణ్(కాకినాడ),డాక్టర్ శ్రీనివాస్ యాదవ్(తిరుపతి),డాక్టర్ దీపక్(విజయవాడ), డాక్టర్ మహేష్(గుంటూరు), డాక్టర్ రామ్ శివనాయక్ (కర్నూలు),డాక్టర్ లోకేష్‌రెడ్డి(నెల్లూరు),డాక్టర్ కె.వినీల(భీమవరం), డాక్టర్ మదుసూదనరెడ్డి (నంద్యాల)ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ ఎం.వి.భీమేశ్వర్,రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డిప్రసాద్,సదస్సు కార్యనిర్వహక చైర్మన్ డాక్టర్ మోహన్ భాస్కర్ ,కమిటీ సభ్యులు డాక్టర్ ఆళ్ళ ప్రశాంతి,డాక్టర్ మహేష్,డాక్టర్ బి.వి.మహేష్‌బాబు,డాక్టర్ కె.రమేష్‌బాబు,డాక్టర్ ఉదయ్‌శంకర్,డాక్టర్ కళ్యాణ్‌రామ్,డాక్టర్ మహేశ్వరరావు,పెద్దఎత్తున మత్తు వైద్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మిలాద్ ఉన్ నబి

**కొల్లూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మొహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబిగా ఆదివారం ముస్లిం సోదరులు కొల్లూరు జెండా చెట్టు వద్ద అత్యంత భక్తి శ్రద్ధలతో,



ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింలతోపాటు హిందువులు కూడా పాల్గొని మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల మాజీ ఎంపిపి కనగాల మధుసూధనప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ రోడ్డు వేస్తుంటే అడ్డుకోవడం దారుణం

**మంగళగిరి, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
నిడమర్రు గ్రామంలో స్థానికుల అభ్యర్థన మేరకు నారా లోకేష్ రోడ్డు బాగు చేస్తుంటే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని తెదేపా నాయకులు పోతినేని శ్రీనివాసరావు అన్నారు.మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో గత రెండురోజుల క్రితం గ్రామపార్టీ నాయకులు ద్వారా తమ రోడ్డును బాగు చేయించవలసిందిగా నారా లోకేష్‌కు స్థానిక బిసి కాలనీ వాసులు విన్నవించుకున్నారు.స్పందించిన నారా లోకేష్ ఆదివారం ఉదయం నాలుగు ట్రాక్టర్ల సిమెంట్ డస్ట్ జేసిబిని పంపి అక్కడ పనులు మొదలుపెట్టే ప్రయత్నంలో,మంగళగిరి రూరల్ పోలీస్ వారు అడ్డుకొని నాలుగు ట్రాక్టర్లు జేసిబిని



రూరల్ పోలీస్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా మీడియాతో పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ..స్థానిక నాయకులు చినకాకాని లోని ఎస్ వి ఎస్ రెడిమిక్స్ పాయింట్ యాజమాన్యంతో మాట్లాడి డస్ట్ మెటీరియల్‌ను నాలుగు ట్రాక్టర్ల ద్వారా నిడమర్రు గ్రామ బీసీ కాలనీకి తరలించడం జరిగిందని చెప్పారు.పేద,బడుగు బలహీన వర్గాలు నివసించే ప్రాంతం నిడమర్రు బీసీ కాలనీలో రోడ్లు సరిలేక ప్రజల ఇబ్బందులు పడుతుంటే,వారి అభ్యర్థన మేరకు నారా లోకేష్ రోడ్డు వేయిస్తుంటే,పోలీసులను పంపి 4ట్రాక్టర్లు,ఒక జేసిబి ని అడ్డుకోవడం ట్రాక్టర్ జేసిబి డ్రైవర్లను అదుపులోనికి తీసుకోవటం దుర్మార్గమైన చర్య అని అన్నారు.రాజధాని ప్రాంతంలో కొన్ని వేల ట్రక్కుల లారీల ద్వారా మట్టి,ఇసుక,గ్రావెలు,పైపులు,కంకర అక్రమంగా తీసుకువెళ్తుంటే ఈ ప్రభుత్వానికి అది కనబడదు,స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోదు,కానీ పేదల కోసం మంచి పని చేస్తుంటే అడ్డుకుంటున్నారని విమర్శించారు.వైసిపి ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే చేయని పనులు,నారా లోకేష్ చేస్తుంటే అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు.మంగళగిరి రూరల్ పోలీస్టేషన్ వద్ద జరిగిన ఈ మీడియా సమావేశంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య,మంగళగిరి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తోట పార్థసారథి,గోవాడ దుర్గారావు మంగళగిరి పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,పట్టణ కమిటీ కార్యదర్శి జైరాబోయిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# భూలక్ష్మి కేసులో నిష్పక్షపాతంగా దర్యాప్తు

**గుంటూరు క్రైం, అక్టోబరు 9, ప్రభాతవార్త:** ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గుంటూరు రూరల్ మండలం వెంగళాయపాలెంకు చెందిన యర్రాశెట్టి భూలక్ష్మి కేసుకు సంబంధించి నిష్పక్షపాతంగా దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్పీ సుప్రజ వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీసులు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆగస్టు 20 నుంచి తన కుమార్తె భూలక్ష్మి కన్పించడం లేదని తల్లి నాగలక్ష్మి సెప్టెంబరు 10న నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తుచేస్తుండగా భూలక్ష్మి 12న తల్లిదండ్రులతో కలసి స్టేషన్‌కు వచ్చి గ్రామానికి చెందిన ఈపూరి



శ్రీను అనే వ్యక్తి అంటే ఇష్టం అని... అతనితో కలసి వెళ్లినట్లు ఫిర్యాదు చేసింది. ఆమె మేజర్ కావడంతో ఆమె ఇష్ట ప్రకారం ఇంటికి పంపించాం. మరళా భూలక్ష్మి 16వ తేదీన తల్లితో కలసి సౌత్ డీఎస్పీ కార్యాలయంకు వెళ్లి శ్రీనుతో పాటుగా మరికొందరి పేర్లతో ఫిర్యాదు ఇచ్చింది. ఆమె మైనర్ అయిన నాటి నుంచి శ్రీనుతో శారీరక సంబంధం కలిగి ఉండటం వల్ల అతనిపై ఫోక్సో యాక్ట్ కేసు నమోదుచేసి అరెస్ట్ చేశాం. కేసులో ఇతర ముద్దాల గురించి దర్యాప్తు కొనసాగుతోంది. అనుమానితుల సెల్‌ఫోన్ లను కూడా సాంకేతిక పరీక్షల కోసం పంపించడం జరిగింది. వాటికి సంబంధించిన రిపోర్టులు రావాల్సి ఉంది. భూలక్ష్మి చెప్పిన నేరస్థలాల్లో సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించడం జరుగుతోంది. ఇంతలో బాధితురాలు భూలక్ష్మి 7వ తేదీన ఆత్మహత్య లేఖ వ్రాసి ఇంట్లో ఉరేసుకొని మృతి చెందినది. ఆ లేఖలో...'శ్రీను తనని పెళ్లి చేసుకుంటాను అని నమ్మి మోసపోయాను. తన చావుకు శ్రీనే కారణం' అని వుంది. ఆ సూసైడ్ నోట్‌లో శ్రీను పేరు తప్పా ఇంకెవరి మీదగాని, పోలీసుల మీదగాని ఎలాంటి ఆరోపణలు లేవు. ప్రస్తుతం మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నల్లపాడు పోలీసులు కేసు నమోదుచేసి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నిష్పక్షపాతంగా దర్యాప్తుచేస్తున్నారని సుప్రజ వివరించారు. సమావేశంలో సౌత్ డీఎస్పీ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠ్యాంశ బోధన శిక్షణ

**గుంటూరు విద్య, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
వివిధ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సంయుక్తంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సిలబస్ పరమైన పాఠ్యాంశాలతో కూడిన వివిధ అంశాలపై పేరొందిన పుస్తక



రచయితలతో,రిసోర్స్ పర్సన్‌తో ఆయా సబ్జెక్టులపై బ్యాచీలవారిగా గుంటూరు నవీన పాఠశాలలో ఆదివారం శిక్షణ తరగతులు జరిగాయి.విశ్రాంత డిప్యూటీ డిఈఓ కొల్లా దళపతిరావు సహకారంతో జరిగిన ఈ శిక్షణ తరగతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగాయి.దాదాపు 200మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు.నవీన,కాటూరి పబ్లిక్ స్కూల్, కొండవీటి,సెయింట్ ప్యాట్రిక్స్,పలకలూరు చైతన్య,పుల్లడిగుంట సరోజిని విద్యాలయం,తెనాలి నవోదయ,పర్చూరు శారదా స్కూల్ డైరెక్టర్లు అందరూ గత కొన్ని సంవత్సరాలుగా ఐకమత్యంతో ఆయా ఉపాధ్యాయులకు ఈ తరహా శిక్షణను అందిస్తూ,విద్యార్థులకు సబ్జెక్టు పరమైన విషయాలను బోధన పద్దతుల ద్వారా అందించడానికి చేస్తున్న కృషి అభినందనీయం.కరోనా 2సంవత్సరాల కాలంలో శిక్షణ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడినప్పటికీ మరల శిక్షణ తరగతులను నిర్వహించడం పట్ల ఆయా ఉపాధ్యాయులు సైతం హర్షం వ్యక్తంచేస్తున్నారు.శిక్షణ పొందిన ఉపాధ్యాయుల్లో చాలామంది ఇటీవల జరిగిన టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావటం గమనించదగిన విషయం.కాటూరి పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కాటూరి శ్రీనివాసరావు వ్యక్తిగత శ్రద్ధతో మొత్తం శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# నిరుపేదలకు చేయూతనివ్వాలి

**- ముస్లీం మైనార్టీ యూత్ నాయకుడు సైఫుల్లా**

**పొన్నూరు, అక్టోబరు 9,ప్రభాతవార్త:** నిరుపేదలను, అనాథలను, వృద్దులను ఆదుకోవాల్సిన బాధ్యత నేటి సమాజంపై ఎంతైనా ఉందని దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు షేక్



గోతాలస్వామి ఆశ్రమానికి బియ్యాన్ని అందజేస్తున్న ముస్లీం యూత్ నాయకుడు షేక్ సైఫుల్లా తదితరులు

సైఫుల్లా అన్నారు. పట్టణంలోని వడ్డిముక్కల రోడ్డులో ఉన్నటువంటి గోతాలస్వామి ఆశ్రమానికి మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమానికి బియ్యాని ్న, నిత్యావసరాలను అందజేశారు. ఈ సందర్భంగా సైఫుల్లా మాట్లాడుతూ గోతాలస్వామి చేస్తున్న సేవలను కొనియాడారు. గోతాలస్వామి మానవ సేవే మాధవ సేవగా భావించి ఎందరికో ఆసరాగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహ్మద్(మాము), ఎస్ఎం బాషా, పుట్లా సంపత్, కొలిపర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 9,ప్రభాతవార్త:** దైవ ప్రవక్త మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జన్మదినం సందర్భంగా పొన్నూరు పట్టణంలో ముస్లీం మత పెద్దలు, నాయకులు, భక్తులు భారీ ర్యాలీ



మహ్మద్ ప్రవక్త జన్మదినోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లీం నాయకులు, పెద్దలు

నిర్వహించారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, అల్లాహ్ ప్రపంచ శాంతి కోరుతూ చివరి ప్రవక్తగా, మహమ్మద్ ఎంపికయ్యారు. ముస్లీంలందరూ అత్యంత పవిత్ర గ్రంథంగా భావించే ఖురాన్ గ్రంథంలో వీటి గురించి పేర్కొనబడినట్లు పలువురు పెద్దలు చెప్పారు. ప్రవక్త మహమ్మద్‌ను విశ్వశాంతి కోసం అల్లాహ్ నియమించారని, అందుకే తను జన్మించిన రోజున...ఆయనను స్మరించుకొంటూ ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ పండుగను జరుపుకొంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది, షేక్ వాహిదుల్లా, మొల్లా కరీమ్, సంధాని, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కినాగరాజును పరామర్శించిన ఎమ్మెల్యే

**పొన్నూరు, అక్టోబరు 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నండూరు గ్రామ సర్పంచి అక్కి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు.



నాగరాజును పరామర్శించి అనారోగ్యానికి గల కారణాన్ని అడిగి తెలుసుకొన్నారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట ములుకుదురు ఉపాధ్యక్షులు కందుల వెంకట సుబ్బారావు, ములుకుదుటి రఘురాం విద్యాసాగర్ తదితరులున్నారు.

# మార్కెట్ యార్డు ఛైర్మన్ ముస్లీంలకు కేటాయించాలి

**- వైకాపా ముస్లీం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి వాహిదుల్లా**

**పొన్నూరు, అక్టోబరు 9,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న ముస్లీం మైనార్టీలకు పొన్నూరు వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ పదవిని ఇవ్వాలని వైకాపా ముస్లీం మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ వాహిదుల్లా కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోనూ, ఆ తర్వాత ఆవిర్భవించిన వైకాపాకు ముస్లీం మైనార్టీలు వెన్నుదన్నుగా ఉండి అధికారంలోకి వచ్చేందుకు కృషి చేశారన్నారు. అలాంటి ముస్లీం మైనార్టీలకు వ్యవసాయ మార్కెట్ పదవి ఇవ్వడం సముచితమన్నారు. ఇప్పటికే అనేక సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఛైర్మన్ గిరీ



చేశారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ పదవి ఖాళీగా ఉండడంతో ఆ పదవిని ముస్లీం మైనార్టీలకు ఇవ్వాలన్నారు. ముస్లీంలు ఎప్పుడూ వైకాపాకు, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి అండదండలు అందిస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఇక మీదట కూడా జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుకొంటున్న ముస్లీం మైనార్టీలకు ఛైర్మన్ పదవి ఇచ్చిన గౌరవించాలని వాహిదుల్లా కోరారు

# అన్నిదానముల కన్న అన్నదానమె మిన్న

**పొన్నూరు, అక్టోబరు 9,ప్రభాతవార్త:** అన్నిదానముల కన్న అన్నదానమె మిన్నయని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ముస్లీం మైనార్టీ యూత్‌నాయకుడు షేక్ సైఫుల్లా అన్నారు. స్థానిక సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో బాబా పుణ్యతిథి ఉత్సవాల ముగింపు సందర్భంగా అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైఫుల్లా మాట్లాడుతూ తన తండ్రి దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ ఈ మందిరంలో ప్రతి ఏటా అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొని ఉదారత్వాన్ని చాటుకొనేవారని, అదే విధంగా ఆయన ఆశయాన్ని కొనసాగిస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. మానవ సేవే మాధవసేవ అనే సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ సర్వమానవ సేవ చేయాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ



స్వరూపమని, ఇలాంటి అన్నదానాలు నిర్వహించడం ద్వారా లోకం క్షేమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి, అంజుమన్ కమిటి ఛైర్మన్ షేక్ మహమ్మద్(మాము), ఎస్ఎం బాష, కొలిపర్తి సురేష్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# క్రియేటివ్ టెక్నిక్స్ విద్యార్థి భవిష్యత్తుకు పునాది

**--డాక్టర్ డికే రావు (మోటివేషనల్ స్పీకర్,ట్రైనర్,సైకాలజిస్టు)**

**గుంటూరు విద్య, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో టీచర్స్‌కు "కెపాసిటి బిల్డింగ్ ఆన్ పెడగాగి అండ్ క్రియేటివ్ టెక్నిక్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ మంగళగిరిలో గుడ్ షెఫర్డు కాన్వెంట్లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డాక్టర్ డికె రావు (మోటివేషనల్ స్పీకర్,ట్రైనర్,సైకాలజిస్టు)




ముఖ్యఅతిథిగా పాల్గొని టీచర్స్‌కు శిశువు దశ నుంచి టీనేజ్ వరకు చదువుకునే విద్యార్థులకు సృజనాత్మకమైన పద్ధతులతోటి విద్యను అభ్యాసన చేయాల్సిన అవసరం ఉపాధ్యాయులకు ఉందని చెప్పటమే కాకుండా,సృజనాత్మకమైన పద్దతులను,బోధనాశాస్త్ర పద్దతులను ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కి వచ్చిన టీచర్స్‌కు బోధించడం జరిగింది.పురాతన కాలంలో ఉపాధ్యాయ కేంద్రంగా టీచర్ చెబుతూ ఉంటే విద్యార్థి వల్లేవేయడం జరుగుతుంది కానీ ఆధునిక యుగంలో తరగతి గదిలో విద్యార్థి కేంద్ర బిందువుగా ఉన్నాడు కాబట్టి విద్యార్థికి సంబంధించి అనువంశిక లక్షణాలు ప్రజ్ఞసామర్థ్యాలు,మూర్తిత్వం,వైఖరులు,వికాసం,ప్రజ్ఞా లబ్ధి,కుటుంబ పరిస్థితులు విద్యార్థుల గురించి సమూలంగా ఉపాధ్యాయుడికి అవగాహన కలిగి ఉండాలి అప్పుడే మనం చెప్పే బోధన విద్యార్థులకు చేరుతుందని చెప్పడం జరిగింది.

# మానసిక సమస్యలు తట్టుకోలేక చెడువ్యసనాలకు లోనౌతున్న బాధితులు

**--డాక్టర్ ఐవిఎల్ నరసింహారావు**

**గుంటూరు , అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని,మానసిక సమస్యలు తట్టుకోలేక నేడు అధికశాతం మంది బాధితులు మాదకద్రవ్యాలను అలవాటుచేసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సీనియర్ సైక్రియాట్రీషియన్,మానస హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ ఐవిఎల్ నరసింహారావు పేర్కొన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఓల్డ్ క్లబ్



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న మానసిక వైద్యనిపుణులు ఐ.వి.ఎల్. ఐ.శరత్‌చంద్ర

రోడ్డులోని మానస హాస్పటల్లో డాక్టర్ నరసింహారావు,డాక్టర్ శరత్‌చంద్ర సంయుక్తంగా మానసిక ఆరోగ్యంపై రోగులకు అవగాహన శిబిరం ఏరా ్పటుచేసిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ కరోనా ప్రళయం తర్వాత మానసిక జబ్బుల సంఖ్య అనూహ్యంగా 25శాతం వరకు పెరిగాయన్నారు.మనదేశంలో 14కోట్లమంది రకరకాల మానసిక జబ్బులతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు.ఇందులో కోటి మంది వరకు అతితీవ్రమైన మానసిక సమస్యలు ఎదుర్కొంటూ తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.మానసిక జబ్బులకు గురి అయ్యేవారు కుటుంబంలో మానసిక జబ్బులు ఉన్నవారు,మందు,మాధక ద్రవ్యాలకు బానిసలై గృహహింస,లైంగిక దాడులకు పాల్పడుతూ క్రూరంగా ప్రవర్తిస్తున్నారన్నారు.దీర్ఘకాలిక మానసిక సమస్యలు తలెత్తినప్పుడు ఆర్థిక సమస్యలు,వృత్తి,కుటుంబ,వ్యక్తిపరంగా సాంఘీక సమస్యలు ఎదురై ఇబ్బందులు పడేవారి సంఖ్య నానాటికీ పెరిగిపోతుందన్నారు.ప్రతి ఒక్కరూ ఒత్తిడిని అధిగమించి మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.మానసిక సమస్యలతో బాధపడే వారికి కౌన్సిలింగ్,మందుల ద్వారా సాధారణ స్థితికి తేవచ్చన్నారు.అలాగే మానసిక సమస్యలతో బాధపడేవారికి కుటుంబ సభ్యుల ఆదరణ ఎంతో అవసరమని స్పష్టంచేశారు.

# పోస్టుమెన్,పోస్టాఫీసులను ఎప్పటికీ మర్చిపోలేం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
పోస్టుమెన్,పోస్టాఫీసు,పోస్టు మాస్టార్లను ఎప్పటికీ మరి ్చపోలేమని,ఆ రోజుల్లో తమకు ప్రధాన కమ్యూనికేషన్ సాధనంగా పోస్టుకార్డులు,పోస్టల్ ఎన్వలప్ ఎంతో ఉపయోగపడేవని అవగాహన సంస్థ సభ్యులు గుర్తు చేసుకున్నారు.ఆదివారం సాయంత్రం స్థానిక అరండల్‌పేటలోని సంస్థ



కార్యాలయంలో ప్రపంచ తపాలా దినోత్సవ కార్యక్రమాన్ని సంస్థ సీనియర్ సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా గాయకుడు,ఇటీవల రిటైరైన పోస్టుమాస్టర్ ఆర్.పి.ఎల్.నరసింహారావును సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విశ్రాంత అధ్యాపకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ పోస్టాఫీసు గురించి తెలియని వారుండరని దాంతో ప్రతిఒక్కరికీ అవసరం ఉండేదని పేదల నుండి ధనికుల వరకు ఏదైనా సమాచారం తెలుసుకోవడానికి ఉత్తరమే ఆధారంగా ఉండేదన్నారు.విద్యావేత్త చంద్రయ్య మాట్లాడుతూ గత ప్రేమానుబంధాలకు గుర్తుగా పోస్టుకార్డు ఉండేదని మనుషులు దూరంగా ఉన్నా తమ బంధాన్ని పోస్టుద్వారా బలపరచుకునేవారన్నారు."పోస్ట్" అనే పిలుపుకి ఇంటిల్లిపాది బయటకు వచ్చేవారన్నారు.సత్కార గ్రహీత నరసింహరావు మాట్లాడుతూ పోస్టాఫీసులు ఇప్పటికీ సేవలందిస్తున్నాయని పోస్టుమెన్‌లు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు.గాయకులు సాయిబాబు,మొగిలి,కె.సాంబయ్యలు ప్రసంగించారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**గుంటూరు, అక్టోబరు 9, ప్రభాతవార్త:** గుంటూరు నగరంలోని అరండల్‌పేట పరిధి జిల్లా గ్రంథాలయ సంస్థలో ఆదివారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్‌తో



పాటుగా పలువురు పూల మాలలువేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి, ఉపగ్రంథపాలకులు కందుల ఝాన్సీ లక్ష్మి, మల్లంపాటి సీతారామయ్య, చిన్నప్పరెడ్డి, శ్రీనివాసరావు, యాజలి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## గోరంట్ల కోటయ్య చిత్రపటానికి ఘననివాళి

**నాదెండ్ల, అక్టోబరు9,ప్రభాతవార్త:** మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు గోరంట్ల కోటయ్య, నక్కా కోటేశ్వరరావులు ఇటీవల మరణించారు. కాగా ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి వారి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మంత్రితో పాటు నాదెండ్ల జడ్పిటిసి కాట్రగడ్డ మస్తాన్‌రావు, మాజీ యంపిపి కంజుల వీరారెడ్డి, సొసైటి ఛైర్మన్ సింగారెడ్డి కోటిరెడ్డి, గ్రామ సర్పంచి బత్తుల సీతారామిరెడ్డి, వైసిపి నాయకులు వెంకటరెడ్డి, లూర్ధ్ రెడ్డి, సెల్వ రెడ్డి, ఏసురత్నం, మోహన్‌రావు, గోరంట్ల బాస్కర్, మురళి, కాటం లక్ష్మయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఏఐసిసి అధ్యక్ష అభ్యర్ధి మల్లిఖార్జున ఖర్గేను కలసిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ

**చిలకలూరిపేట, అక్టోబరు9,ప్రభాతవార్త:** విజయవాడ విమానాశ్రయం ఆవరణలో ఏఐసిసి అధ్యక్ష అభ్యర్ధి మల్లిఖార్జున ఖర్గేని చిలకలూరిపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ కలిశారు. ఎన్నికలలో తమ మద్దతును ఖర్గేకి పార్టీ నాయకులతో కలసి రాధాకృష్ణ ప్రకటించారు.

## తన్నీరు హిమబిందుకు బహుమతి అందించిన శ్రీహరికోట డిజియం

**చిలకలూరిపేట, అక్టోబరు9,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ అంతరిక్ష పరిశోధనశాఖ వారిచే నిర్వహించిన స్పేస్ టాలెంట్ టెస్ట్‌లో పసుమర్రు మద్దికామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్న తన్నీరు హిమబిందు ప్రధమ బహుమతి సాధించింది. కాగా ఆ బహుమతిని



ఆదివారం గుంటూరు పట్టణంలోని చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న అంతరిక్ష వారోత్సవాలలో పాల్గొన్న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం డిజియం ఎ బాలమురళి హిమబిందుకు బహుమతి అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదం డ్రుల కమిటి వైస్ ఛైర్మన్ తన్నీరు నాగవర్ధిని, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మొహ్మద్ యాసిన్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ప్రత్యేక హోదాకోసం రాజీనామా చేస్తే బాగుండేది

**చిలకలూరిపేట టౌన్, అక్టోబరు9, ప్రభాతవార్త:** చౌడవరం వైయస్ఆర్‌సిపి శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ ప్రత్యేక హోదాకోసం రాజీనామా చేస్తే బాగుండేదని, మూడు రాజధానుల కోసం ఆయన రాజీనామా చేయటంతో వైయస్ఆర్‌సిపి బేలతనం బయటపడిందని నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని ప్రగల్బాలు పలికి తేలేకపోయిన జగన్ వైఖరికి నిరసనగా వైయస్ఆర్‌సిపి ఎంఎల్ఏలు రాజీనామాచేస్తే హుందాగా ఉంటుందని ఆయన అన్నారు. అమరావతి రైతుల చేస్తున్న పాదయాత్ర సెగకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కుర్చిలో కూర్చోలేక పోతు న్నారని ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి గతంలో అధికారంలోకి రావాలనే స్వార్ధంతో పాదయాత్ర చేశారని, ఇప్పుడు రైతులు నిస్వార్ధంగా అమరావతి రాజధానికోసం పాదయాత్ర చేస్తున్నారు కనుకే ముఖ్యమంత్రి కుర్చి కూసాలు కదులుతాయనే భయంతో రాజీనామల నాటకానికి తెరతీసారని ఆయన విమర్శించారు.



మాట్లాడుతున్న నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం

## రాజాపేట గురుకుల బాలుర పాఠశాలలో ఖాళీల బర్తీకి చర్యలు

**చిలకలూరిపేట, అక్టోబరు9,ప్రభాతవార్త:** మండలంలోని రాజాపేట గురుకుల పాఠశాలలో ఈ విద్యాసంవత్సరానికి సంబందించి 5,6,7,8, తరగతులలో గల ఖాళీ సీట్లను బర్తీ చేయుటకు




ప్రత్యక్ష ప్రవేశాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డి ఉషారాణి ఆదివారం తెలియచేశారు. 5వ తరగతిలో 8 సీట్లు, 6వ తరగతిలో 7 సీట్లు, 7వ తరగతిలో 2 సీట్లు, 8వ తరగతిలో 3 సీట్లు ఉన్నాయని ఆమె వివరించారు. ఈ నెల 12వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ముందుగా ఎవరైతే దరఖాస్తు చేస్తారో వారికి సీట్లను కేటాయించడం జరుగుతుందని ఆమె వివరించారు.

## శారీరక రుగ్మతలకు మానసిక స్థితే కారణం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితుల్లో నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక శారీరక రుగ్మతలకు మానసిక స్థితే కారణమని శీరరం-మనస్సు ఒకదాని ప్రేరేపణకు అనుగుణంగా మరొకటి ప్రతిస ్పందిస్తుందనే విషయాన్ని అందరూ తెలుసుకోవాలని అవగాహన సంస్థ నిర్వహించిన ఆరోగ్యసభలో ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ కోట సురేష్‌కుమార్ మాట్లాడుతూ అన్నారు.ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్స వాన్ని పురస్కరించుకొని కాటూరి మెడికల్ కాలేజీ సైక్రియాట్రీ విభాగం సహకారంతో స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మానసిక సమస్యలపై అవగాహన సభ జరిగింది.సభలో డాక్టర్ కోట సురేష్‌కుమార్ మాట్లాడుతూ మన ఆలోచనలు,ఆచరణలు అన్నీ మెదడుతోనే ముడిపడి ఉంటాయని,మన కర్తవ్యాలను,లక్ష్యాలను నెరవేర్చుకుంటూ ఆనందంగా జీవించాలంటే శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు.నేను బాగున్నాను అనే ఆలోచన మనిషిని శక్తివంతం చేస్తుందన్నారు.సభలో మరో సైక్రియాట్రీస్టు డాక్టర్ మౌనిక పిల్లల్లో వచ్చే మానసిక సమస్యల గురించి వివరిస్తూ తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని మందులు ఏవీ వాడవద్దని ఎక్కువ సమయం వారితో గడపాలని అన్నారు.డాక్టర్ హరి మానస కార్యక్రమానికి సమన్వకర్తగా వ్యవహరించారు.కార్యక్రమంలో డాక్టర్ సురేష్‌కుమార్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఇండియన్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సేవలు ప్రశంసనీయం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** పదవీ విరమణ అనంతరం ఇండియన్ బ్యాంక్ ఉద్యోగులు గ్రూపుగా ఏర్పడి తమ ఉద్యోగుల సామాజిక,ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషిచేయడం అభినందనీయమని ఇండియన్ బ్యాంక్ అమరావతి జోన్ డిప్యూటీ జోనల్ మేనేజర్ చుండూరు జగన్మోహనరావు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక ఇండియన్ బ్యాంక్ బ్రాడీపేట శాఖ ఆవరణలో ఇండియన్ బ్యాంక్ రిటైర్డ్ గ్రూప్ గుంటూరు ఆధ్వర్యంలో ఉద్యోగులకు కాకాని శంకర ఐ హాస్పటల్ సహకారంతో ఉచిత నేత్ర వైద్య పరీక్షలతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర ఐ హాస్పటల్ వైద్యులు డాక్టర్ నఫీజ్ ఫాతిమా మాట్లాడుతూ ఏ వయస్సు వారికైనా కంటి సంబంధ దృష్టిలోపాలతో పాటు కళ్ళనుండి నీరు కారటం,ఎరుపు ఎక్కటం తదితర అనేక సమస్యలు గమనించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో బ్యాంకు చీఫ్ మేనేజర్ విజయకుమార్,విశ్రాంత ఉద్యోగులు ఎం చంద్రమౌళి,అమర్‌నాథ్,ఆర్ సాంబయ్య,మాధవరావు,బాలాజీ శ్రీనివాస్,అబ్రహం లింకన్,శంకర నేత్రాలయం పిఆర్వో పిఎస్ఎల్ కాళీప్రసాద్,వైద్య సిబ్బంది,బ్యాంకు ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.ఈ నేత్ర వైద్య శిబిరంలో 125మంది రిటైర్డు బ్యాంకు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి జయంతి

**నరసరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి జయంతిని నిర్వహించారు. ఆదివారం ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి



వాల్మీకి నివాళులర్పిస్తున్న ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి

నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం, మానవతా విలువలు ప్రతిబింభించే విధంగా మహాకావ్యం రామాయణాన్ని ఆయన రచించారన్నారు. ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే మధురకావ్యం రామాయణం అని తెలిపారు. ఆయన ప్రబోధించిన ఆశయాలను, ఆలోచనలను ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. సన్మార్గంలో నడవాలన్నారు. ఆదర్శంగా ముందుకు సాగాలని ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్, రామచంద్రరాజు, డిఎస్పీలు, సి.ఐ.లు పాల్గొన్నారు.

## ఎం.పి.కృష్ణయ్యకు వినతిపత్రం

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** బొందిలి సంఘీయుల సమస్యలపై రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్యకు ఆదివారం బొందిలి సంఘం నాయకులు శ్రీనివాససింగ్ వినతిపత్రం అందజేశారు. వివరాలను ఆయన తెలియజేశారు. బొందిలి సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం తిరుపతిలో నిర్వహించామన్నారు. ముఖ్యఅతిథిగా ఎం.పి.కృష్ణయ్య హాజరయ్యారని తెలిపారు. తమ సంఘం నాయకులు బొందిలి కులాన్ని ఓబిసిలో చేర్పించాల్సిందిగా వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. తమ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎం.పి.కృష్ణయ్య హామీ ఇచ్చారని తెలిపారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు డాక్టర్ అరవింద్‌బాబు పరామర్శ

**నరసరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** పట్టణంలోని గుంటూరు రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందిన వారి కుటుంబసభ్యులను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పరామర్శించారు. తిరుమల ఇంజనీరింగ్ కళాశాల వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న డాక్టర్ అరవింద్‌బాబు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అదే విధంగా గాయపడిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులతో మాట్లాడారు. బ్లాక్ స్పాట్స్ వద్ద థర్మోప్లాస్టిక్ పెయింట్స్, రేడియం స్టిక్కర్లు, వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ లేజర్ గన్నుతో తనిఖీలు చేసి కేసులు నమోదు చేయాలని, వేగాన్ని నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తం చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు.

## చదలవాడ ధనమ్మకు ఘనంగా నివాళి

**నరసరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాతృమూర్తి ధనమ్మకు తెలుగుదేశంపార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు, వైద్యులు



ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంతాప సభలో వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రజా సంఘాలు, మహిళా సంఘాల నాయకులు ధనమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ దాసరి రాజా మాస్టారు, వేములపల్లి వెంకటనరసయ్య, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, కొల్లి బ్రహ్మయ్య, కడియాల రమేష్, కొట్టా కిరణ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పేదరికంలో జన్మించిన తమ సంతానాన్ని ఉన్నత చదువులు చదివించి ఆమె చేసిన కృషిని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. కార్యక్రమానికి హాజరైన వారికి డాక్టర్ అరవింద్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి...మరో ఇరువురికి గాయాలు

**నరసరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** మండలంలోని జొన్నలగడ్డ గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన ఇరువురు మృతిచెందారు. మరో ఇరువురు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వినుకొండ డిపోకు చెందిన హయ్యర్ బస్సు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మస్తాన్, ఆయన కుమారుడు జీవన్‌ను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో వారు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు, కుటుంబసభ్యులు అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. మృతిచెందిన మస్తాన్ గ్రామంలో అందరికీ సోడా బండి మస్తాన్‌గా అందరికి తెలిసినవారు. కాగా గ్రామీణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నేడు అవగాహన...లో మనమూ పాడుదాం రండి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ క్రమం తప్పకుండా ప్రతినెలా ఔత్సాహిక గాయనీ గాయకుల కోసం నిర్వహిస్తున్న మనమూ పాడుదాం రండి కార్యక్రమం అక్టోబర్ 10వ తేది సోమవారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.వయస్సు,అర్హత,అనుభవంతో సంబంధం లేకుండా పాటలు,పద్యాలు ,ప్రైవేట్,సినిమా,భక్తి,దేశభక్తి పాటలు పాడాలనే ఆసక్తి ఉన్నవారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని అందరికీ నచ్చే విధంగా పాడిన ఇద్దరికి బహుమతులు అందజేయబడతాయన్నారు.

## పరుగులో రాణిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థి

**వినుకొండ,అక్టోబర్9,ప్రభాతవార్త:** విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని స్థానిక గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డా॥ కొల్లు శ్రీనివాసరావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్య అభ్యసిస్తూ పరుగు పందెంలో పోటీల్లో రాణిస్తున్న షేక్ అబ్దుల్లా ఈ నెల 16న మహారాష్ట్రలో జరగబోయే అమరావతి హాఫ్ మారథాన్ పరుగుపందెం పోటీలకు ఎంపికైనట్లు చెప్పారు. అలాగే నవంబర్ 13న వైజాగ్ నేవీ మారథాన్ పాల్గొనబోతున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పలు రకాల నేషనల్ స్థాయి పరుగుపందెం పోటీల్లో అబ్దుల్లా పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ వైస్ ప్రిన్సిపల్ సిహెచ్ హరిబాబు, పిడి డా॥ ఏ. కృష్ణవేణి, కాలేజీ సిబ్బంది అబ్దుల్లా విజేతగా నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు.



## ఘనంగా మిలాద్ ఉన్ నబి

**వినుకొండ,అక్టోబర్9,ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త బోధనలు సర్వ మానవాళికి అనుసరణీయమని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ షేక్ దస్తగిరి సతీమణి 30వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీలా అన్నారు. మిలాద్ ఉన్ నబి సందర్భంగా పట్టణంలోని వెన్నెల నేత్రాలయంలో ప్రవక్త జీవిత పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ షకీలా మాట్లాడుతూ మానవులంతా ఒక్కటే అని సోదరభావంతో కలిసి కట్టుగా జీవించాలనే సందేశాలను అందించిన ప్రవక్త మార్గాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఓర్పు,సహనం, శాంతి సద్గుణాలను అలవర్చుకొని తోటి ప్రాణులకు సహాయం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కవి కరిముల్లా, 19వ వార్డు కౌన్సిలర్ బాషా, ఎంఎస్ ఐరన్ షాప్ బాజీ, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పట్టణ ఉపాధ్యక్షునిగా సుధాగణేష్ నియామకం

**వినుకొండ,అక్టోబర్9,ప్రభాతవార్త:** బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులుగా పట్టణానికి చెందిన సుధాగణేష్‌ను నియమించినట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆడిటర్ రాఘవులు ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. సుధాగణేష్ 2011 నుంచి 2019 వరకు పట్టణ బీజేపీ యువమోర్చా అధ్యక్షునిగా పని చేయడంతోపాటు పలు పదవులు నిర్వహించారు. సమర్ధవంతమైన యువ నాయకులుగా సుధాగణేష్‌కు మంచి పేరుంది. ఈ సందర్భంగా పెండ్యాల శ్రీనివాసరావు, గోరంట్ల సత్యనారాయణ, పి.వి చలపతిరావు, యార్లగడ్డ లెనిన్‌బాబు, చంద్రశేఖర్, అచ్యుత వెంకటమూర్తయ్య, చందలూరు సుబ్బారావు,జొన్నలగడ్డ బాబ్జి తదితర బీజేపీ ప్రముఖ నాయకులు సుధాగణేష్‌కు అభినందనలు తెలియజేశారు.



## శాంతి ఆశ్రమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ఆదర్శనీయం

**వినుకొండ,అక్టోబర్9,ప్రభాతవార్త:** శాంతి ఆశ్రమ ట్రస్ట్ హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో మండలంలోని విఠంరాజుపల్లి గ్రామంలోని సాయి బృందావనం వద్ద దేవీ శరన్నవరాత్రుల విజయోత్సవ సభ ఆదివారం ఘనంగా జరిగింది. ముందుగా గురూజీ జ్యోతి ప్రజ్వలనంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నవరాత్రుల మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని గురూజీ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ప్రశంసా పత్రాలు అందించారు. అదే విధంగా పలువురు పుర ప్రముఖులు గురూజీ సేవా ధృక్పదాన్ని, ట్రస్ట్ కార్యక్రమాలను కొనియాడి ఘనంగా సన్మానించారు. ఎంపిపి పగడాల జయశ్రీ వెంకట్రామిరెడ్డి, ట్రస్ట్ సభ్యులు పెండ్యాల పుల్లారావు, గణిగండ్ల కోటేశ్వరరావు, పెండ్యాల మోహన్‌రావు, స్వామి, ఎన్ పాపారావు, రమేష్, మల్లిఖార్జున, పెనుగొండ ఆంజనేయులు, వంగపల్లి బ్రహ్మం, హనుమంతరావు, యార్లగడ్డ లెనిన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## అదుపు తప్పితే అనంత లోకాలకే ...
## 'వార్త కథనానికి' స్పందన

**పెదకూరపాడు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** పెదకూరపాడు అమరావతి మండలాల మధ్య అడుగుకోగుంట. వాహనచోదకులకు ప్రమాదకరంగా మారిన ఆర్అండ్‌బి కాలచక్ర రహదారి



గుంతలను డస్టు కంకర్‌రాళ్ళతో చదును చేస్తున్న దృశ్యం

కథనంపై స్పందించిన అధికారులు ఆదివారం గుంతలను డస్టు కంకర్‌రాళ్ళతో చదును చేసి రోలర్‌తో చదును చేసి వాహన చోదకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుంతలు పూడ్చే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. తక్షణమే స్పందించి ప్రయాణికుల అవసరాలను గుర్తించిన అధికారులకు, కథనాన్ని ప్రచురించిన 'వార్త దినపత్రికకు' ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తెదేపా మండల విస్తృతస్థాయి సమావేశం

**పెదకూరపాడు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు ఇన్‌ఛార్జి, మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ఆదివారం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీధర్ మాట్లాడుతూ బూత్‌లెవల్ స్థాయి నుంచి మండలస్థాయి నాయకుల వరకు పార్టీ కోసం పని చేయాలన్నారు. సభ్యత్వ నమోదులో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆర్తిమళ్ళ రమేష్, పల్నాడు జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి షేక్.ముంతాజ్, రాష్ట్ర బిసి సంఘం ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, నరసరావుపేట పార్లమెంటరీ తెలుగు మహిళ కార్యదర్శి గంగినేని లీలావతి, పాటిబండ్ల శివమ్మ, షేక్.అజుముల్లా, కంచర్ల సుధాకర్, తాళ్ళూరు వీరవసంతరావు, జంగాల ప్రసాద్, మక్కెన సాగర్, మల్లి, మిలటరీ మౌలాలి, మండల తెదేపా కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**నకరికల్లు, అక్టోబర్ 9 ప్రభాతవార్త :** గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన నకరికల్లులో చోటు చేసుకుంది. ఆదివారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. నకరికల్లులోని జానకిరామ రైస్‌మిల్లు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఒక వ్యక్తిని ఢీ కొంది. ఈ సంఘటనలో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. సంఘటనకు సంబంధించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలియజేశారు.

# శుభసూచికంగా భావిస్తున్నా: చిరంజీవి

భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించిన చిత్రం గాడ్ ఫాదర్.. మోహన్‌రాజా దర్శకత్వం వహిం చారు. తమన్ సంగీతం అందించారు.. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్‌ఫిలింస్ బ్యానర్లపై ఆర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మించారు.. అక్టోబర్ 5న ఈచిత్రం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఈసందర్భంగా యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్ నిర్వహిం చింది.. మెగాస్టార్ చిరంజీవి





మాట్లాడుతూ, ఈచిత్రానికి ప్రపంచ వ్యాప్తం గా మంచి స్పందన వస్తోంద న్నారు. నా జీవితంలో ఇంద్ర, ఠాగూర్ తర్వాత ఆస్థాయి విజయం అం టుంటే ఆనందంగా ఉందన్నారు. ఈ రోజుల్లో కంటెంట్ బాగుంటే సినిమా కు వస్తారని నేనే చెప్పానని అన్నారు. గాడ్ ఫాదర్‌తో నమ్మకం నిజమైం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రానికి బ్రహ్మ రథం పడుతున్నారన్నారు. ఆదరి స్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు అని తెలిపారు. మహిళలకు కూడ ఈ చిత్రం అమితంగా నచ్చటం ఒక శుభసూచికంగా భావిస్తున్నానని అన్నారు. సల్మాన్‌ఖాన్ మాపై ప్రేమ, ఆప్యాయతతో ఈ సినిమా చేశారన్నారు. పారితోషికాన్ని కూడ తిరస్కరించారన్నారు.. అయితే చరణ్‌బాబు సల్మాన్‌భాయ్‌కి తగిన కానుక ఏర్పాటు చేస్తారన్నారు.. తమన్ సంగీతం ఈచిత్రానికి ఆరోప్రాణం అన్నారు.. నాజీవితంలో అత్యద్భుతమైన చిత్రాలు పదిహేను ఉంటే అందులో గాడ్ ఫాదర్ ఒకటి అన్నారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్, దర్శకుడు మోహన్‌రాజా, సత్యదేవ్, మెహర్‌రమేష్, బాబీ తదితరులు మాట్లాడారు.





న్యూ ఈవెంట్ పిక్
ఫిల్మ్‌ఫేర్ బెంగళూరుకు హాజరవుతున్న బన్నీ, పూజాహెగ్డే, ప్రియా ప్రకాష్‌వారియర్



# రిషబ్‌శెట్టి 'కాంతారా' మూవీ



హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌లో వచ్చిన తొలి సినిమా పునీత్‌రాజ్‌కుమార్ నటించిన నిన్నిండలే.. దీనికి జయంత్ సి.పరాన్జీ దర్శకత్వం వహించారు. ఆ తర్వాత యష్‌తో మాస్టర్ పీస్ తీశారు.. మూడో సినిమాగా పునీత్‌తో తీసిన రాజకుమారిఆ ఏడాది టాప్‌గ్రాసర్‌గా నిలిచింది.. అపై చరిత్ర మొదలైంది.. యష్ ప్రశాంత్‌నీల్‌తో కేజీఎఫ్ తీశారు. అది బ్లాక్ బస్టరన హిట్‌ను సొంతం చేసుకుంది.. కేజీఎఫ్2 కి ముందు పునీత్ చివరి సినిమాగా వచ్చిన యువరత్నను నిర్మించి కూడ హోంబలే ఫిల్మ్స్ సంస్థే.. ఈ ఏడాది వచ్చిన కేజీఎఫ్2 ప్రపంచ వ్యాప్తంగా సంచలన విజయం సాధించింది.. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ సంస్థ తీస్తున్న సినిమాల్లో ఎక్కువగా పాన్‌ఇండియా రేజ్ సినిమాలే ఉండటం గమనార్హం. తాజాగా హోంబలే ఫిల్మ్స్, రిషబ్ శెట్టి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం కాంతారా.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్, ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. కన్నడలో సెప్టెంబర్ 30న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం విడుదలైన ప్రతి చోటా భారీ స్పందనను అందుకుంది.. ప్రస్తుతం ఈసినిమాను ఇతర భాషల్లో కూడ డబ్ చేసి విడుదల చేయనున్నారు. ఈసినిమా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సొంతం చేసుకున్నారు. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా కాంతారా సినిమాను రిలీజ్ చేయనున్నారు. కాంతారా అంటే సంస్కృత భాషలో అడవి.. ప్రేమ చూపిస్తే అంతకు మించిన ప్రేమను , విధ్వంసం సృష్టిస్తే అంతకంటే ఎక్కువ విధ్వంసాన్ని రిటర్న్ గిఫ్ట్‌గా ఇవ్వటం అడవి తల్లి నైజం. ప్రేమ భావోద్వేగాలు, గ్రామీణ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా చూపించిన ఈచిత్రం తెలుగు ట్రైలర్‌ను అధికారికంగా రిలీజ్ చేశారు. అక్టోబర్ 15న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రిషబ్‌శెట్టి, ఈచిత్రానికి నటనే కాకుండా స్వయంగా దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అచ్యుత్ కుమార్, ప్రమోద్‌శెట్టి కీలకపాత్రల్లో కన్పించారు. హోంబలే ఫిల్మ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించారు.

# 'శాసన సభ'లో సూర్యగా ఇంద్రసేన

హీరోగా పలు చిత్రాల్లో నటించి మెగాస్టార్ చిరంజీవి సైరా, మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ ధృవ చిత్రాలతో మంచి గుర్తింపు పొందిన ఇంద్రసేన శాసన సభ చిత్రంతోపాన్‌ఇండియా హీరోగా రీఎంట్రీ ఇస్తున్నారు.. ఈ చిత్రంలో సూర్య అనే పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో హీరోగా కన్పించబో తున్నారు. ఈ సందర్భంగా న్యూలుక్ పోస్టర్‌ను విడుదల చేశారు..ప్రముఖ సంగీత దర్శకుడు రవిబసుర్ సంగీతం అందిస్తున్నారు.. ఐశ్వర్య రాజ్ హీరోయిన్‌గా



నటిస్తోంది.. ఈచిత్రంలో సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్, సోనియా అగర్వాల్, పృథ్వీరాజ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో తెరకెక్కు తోంది.. ఈచిత్రానికి వేణు మడికంటి దర్శ కుడు.. తులసీరామ్ సాప్పని,షణ్ముగం సాప్పని సాబ్రో పొడక్షన్స్ పతాకంపై నిర్మిస్తున్నారు.. ఈచిత్రం నిర్మాణా నంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈచిత్రం విశే షాలను నిర్మాత తెలిపారు. పాన్‌ఇండియాస్థాయిలో నిర్మిస్తున్నట్టు తెలిపారు. పొలిటికల్ థ్రిల్లర్ మూవీగా ఉంటుం దన్నారు.. యూనివర్సల్ కథాంశంతో రూపొం దుతోందని తెలిపారు.. ఈచిత్రం తప్పకుండా మా బ్యానర్ ప్రతిష్టను పెంచేవిధంగా

# భారీ వసూళ్ల పర్వం

vaartha.com

కోలీవుడ్ నుంచి ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్‌చిత్రా ల్లో ఇపుడు భారీ చిత్రం పొన్నియిన్ సెల్వన్ కూడ నిలిచింది.. ఈచిత్రం భారీ



వసూళ్ల నమోదు చేయటం సంచలనంగా మారింది.. విక్రమ్, మణిరత్నం కాంబినేషన్‌లో ఈచిత్రం తెరకెక్కింది.. ఈచిత్రం తమిళ వెర్షన్‌కు ప్రపం చ వ్యాప్తంగా శరవేగంగా రికార్డు నంబర్లు నమోదు అవుతున్నాయి.. తమిళనాట అత్యం త వేగంగా 100 కోట్ల గ్రాసర్‌గా నిలిచింది.. ఇపుడు 300 కోట్ల క్లబ్‌లో ఈచిత్రం చేరిందని తెలిసింది. దీంతో కోలీవుడ్ నుంచి 300 కోట్ల క్లబ్‌లో చేరిన అతి తక్కువ చిత్రాల్లో పొన్నియన్ సెల్వన్ రికార్డు నెలకొల్పిందని తెలుస్తోంది.. ఈచిత్రానికి ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. లైకా ప్రొడక్షన్స్ నిర్మిం చింది. ఇదిలా ఉండగా ఈచిత్రానికి సంబం ధించి పార్ట్2 త్వరలో రాబోతోందని తెలిసింది.

# త్రివిక్రమ్‌ను దర్శకుడిగా పరిచయంచేసిన 'నువ్వేనువ్వే'కు 20 ఏళ్లు



అమ్మ.. ఆవకాయ్.. అంజలి.. ఎపుడూ బోర్ కొట్టవు... నువ్వే నువ్వే సినిమాలో ఓ డైలాగ్ ఇది.. త్రివిక్రమ్ శ్రీని వాస్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ స్రవంతి మూవీస్ పతాకంపై స్రవంతి రవికిశోర్ నిర్మించిన చిత్రం 'నువ్వే నువ్వే'.. తరుణ్ , శ్రియా శరణ్ జంటగా నటించారు. కాగా ఈచిత్రం విడుదలై ఈనెల 10వ తేదీ నాటికి 20 ఏళ్లు పూర్తిచేసుకుంది.. కాలంతో సంబంధం లేకుం డా కొన్ని సినిమాలు మన మనసులను తాకుతాయి. అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి.. అలాంటి సినిమాల్లో నువ్వే నువ్వే కూడ ఉంది.. ఇరవై ఏళ్లయినా ఇప్పటికీ ఈసినిమా టీవిలో వస్తే ప్రేక్షకులు సోఫాలో కూర్చొని చూస్తారు.. మళ్లీ మళ్లీ సినిమాలోని డైలాగులను యూట్యూబ్‌లో వీడియో పెట్టుకుని మరీ వింటారు. ప్రేమ, కుటుంబ అనుబంధాలను వినోదం మేళవించి రూపొందిన చిత్రమిది.. కూతురిపై తండ్రి ప్రేమను మాత్రమే కాదు. బాధ్యతను కూడ హృ ద్యంగా చూపిం చారు.. వెండితెరపై ఓ కథను కాకుండా జీవితాన్ని చూసిన భావన కలగటం వల్ల ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది ఈ సినిమా.. టాప్ రైటర్‌గా ఎదిగిన త్రివిక్రమ్‌ను ఈచిత్రం తో స్రవంతి రవికిశోర్ దర్శకుడిగా పరిచయం చేశారు. ఈచిత్రంతో దర్శకునిగా త్రివిక్రమ్ తన ప్రతిభను చాటారు. ఈసందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, నా మనసుకు దగ్గరైన సినిమా నువ్వే నువ్వే అన్నారు. షూటింగ్ వనమాలి గెస్ట్‌హౌస్‌లో చేస్తున్నాం.. దాని పక్కన ఖాళీస్థలం ఉంది.. అందులో గంటన్నరపాటు త్రివిక్రమ్ ఈ కథ చెప్పాడు.. చెబుతు న్నంతసేపు నడుస్తూ ఉన్నాం. మా నడక ఎక్కడా ఆగలేదు.. త్రివిక్రమ్ నేరేషన్‌లో ఫ్లో కూడ.. నాకు నచ్చటంతో ఈ కథకు నువ్వే దర్శకుడివి అని చెప్పేశానని అన్నారు.



## ప్రేక్షకుల ఆదరణ పొందిన డైలాగులు

'కన్నతల్లిని, దేవుడిని మనమే వెళ్లి చూడాలి.. వాళ్లు మన దగ్గరకు రావాలని కోరుకోవటం మూర్ఖత్వం .'

'ఆడపిల్లలు పుట్టినపుడు వాళ్లు ఏడుస్తారు.. పెళ్లి చేసుకుని వెళ్లేటపుడు మనల్ని ఏడిపిస్తారు'

'ప్రేమించే వయసులో పోషించే శక్తి ఉండదు.. పోషించే శక్తి వచ్చేసరికి ప్రేమించే టైం ఉండదు'

# మాన్‌స్టర్: ప్రయోగాత్మక థ్రిల్లర్

'పులిమురుగన్' మూవీతో వారేంటోనిరూపించుకున్నన జోడీ లాల-వైశాఖ్ తాజాగా తెరపైమరో ప్రయోగం చేస్తున్నారు. మాన్ స్టర్ అనే ప్రయోగాత్మక థ్రిల్లర్ కోసం కలిశారు. ఈసినిమాకు సంబంధించిన థియేట్రికల్ ట్రైలర్ తాజాగా విడుదలైంది.. ఆద్యంతం ఆకట్టుకుంది. ఇందులో రెండు విషయాలు విశేషంగా అలరించాయి. ట్రైలర్‌లో మంచు లక్ష్మి ఓ కీలకపాత్రలో కన్పించారు.



నేరం చేసిన లక్ష్మిని విచారిస్తున్న పోలీసు అధికారిణికి చెమటలు పట్టేస్తున్నాయి. ఇంతలోనే డాడీ లక్కీసింగ్ అంటూ లక్ష్మి డైలాగ్‌తో మోహన్‌లాల్ కొత్తగెటప్ రివీలైంది.. అతనే సింతగ్ ఈజ్ బ్లింగ్ గెటప్‌లో దిగివపోటంతో లక్ష్మీమంచు పాత్రకు వెయిట్ ఎక్కువే అని అర్ధమవుతోంది.. ఈచిత్రం మలయాళంలోలక్ష్మితనే డబ్బింగ్ చెప్పుకోవటం విశేషం. మాన్ స్టర్ పక్కా కమర్షియల్ ఎలిమెంట్‌తో కూడుకున్న ఇన్వెస్టిగేషన్ డ్రామాగా తెరకెక్కుతోంది. లక్కీసింగ్ అనే పాత్రలో మోహన్‌లాల్ కన్పించనున్నారు.. సిక్కుల గెటప్‌కు చక్కగా సూటయ్యారాయన.. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై అంటోనీ పెరుంబావూరు మాన్‌స్టర్ ను నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఆర్య 34 చిత్రం ప్రారంభం



ప్రముఖ నిర్మాణ సంస్థ జీస్టూడియోస్, డ్రమ్ స్టిక్స్ ప్రొడక్షన్స్, నిర్మాణ సంస్థల సంయుక్త నిర్మా ణంలో ఆర్య 34 వర్కింగ్ టైటిల్‌తో కొత్త ప్రాజెక్టును నిర్మిస్తున్నారు.. ఆర్య ఈచిత్రంలో హీరోగా నటిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సిద్ది ఇద్నాని చిత్రంలో హీరో యిన్‌గా నటించింది.. జీ స్టూడియోస్ సౌత్ మూవీ స్ హెడ్ అక్షయ్ కేజ్రీవాల్ మాట్లాడుతూ,ఆర్య హీరో గా ముత్త య్య దర్శకత్వం లో డ్రమ్‌స్టిక్స్ ప్రొడ క్షన్స్‌తో కలిసి పనిచే యటం ఆనందంగా ఉంద న్నారు. ముత్తయ్య ఈ ప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు.. జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు..

# 'న్యూఏజ్ కాన్సెప్ట్ మూవీ ఇది'

విశ్వంత్ దుద్దుంపూడి , మాళవిక సతీషన్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం బాయ్‌ఫ్రెండ్ ఫర్ హైర్.. స్వస్తిక సినిమా ప్రేమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వేణుమాధవ్ పెద్ది, కె. నిరంజన్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర



యూనిట్ మీడియాతో మాట్లాడింది.. విశ్వంత్ మాట్లాడుతూ, న్యూ ఏజ్ కాన్సెప్ట్ స్టోరీగా ఈచిత్రం ఉంటుందన్నారు. ఈచిత్రం కోసం రెండేళ్లపాటు అంకిత భావంతో పనిచేశామన్నారు.. దర్శకుడు సంతోష్ చాలా హార్డ్‌వర్క్ చేశారన్నారు. నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించా రన్నారు.. మాళవిక మాట్లాడుతూ,ఈసినిమా కోసం యూనిట్ చాలా హార్డ్‌వర్క్ చేసిందన్నారు.. యూనిక్ కాన్సెప్ట్ స్టోరీగా నిర్మించామన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు సంతోష్ కంభంపాటి, వేణుమాధవ్, వెంకట్‌చ డిఒపి బాల సరస్వతి, శ్రుతి తదితరులు మాట్లాడారు.


# థియేటర్లలోకి రాబోతున్న 'పంచతంత్రం'

కళాబ్రహ్మ బ్రహ్మానందం, సముద్రఖని, స్వాతిరెడ్డి, శివాత్మిక రాజశేఖర్, రాహుల్ విజయ్, నరేష్ అగస్త్య దివ్య శ్రీపాదల ప్రధాన తారాగణంగా నటిస్తున్నచిత్రం పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ,ఎస్ ఒరిజినల్స్ సంస్థలు కలిసి నిర్మిస్తు న్నాయి.. హర్ష పులిపాక రచన, దర్శక త్వంలో రూపొందు తోంది.. ఈచిత్రానికి అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మాతలు. ఈచిత్రాన్ని డిసెంబర్ 9న విడుదలచేస్తున్నట్టు యూనిట్ ప్రకటించింది.. ఈ మేరకు వీడియోను విడుదల చేసింది.. ఈ వీడియోలో బ్రహ్మానందం కాస్త సీరియస్‌గా , వ్యామో హంతో పంచతంత్రం అనే పదం రాసి ఉన్న క్యాసెట్‌ను చూస్తూ మొదలవుతుంది. నిర్మాతలు మాట్లాడుతూ, బ్రహ్మానందం గారు ఈచిత్రంలో వేదవ్యాస్‌గా ముఖ్య పాత్రలో నటిస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 9న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నట్టు తెలిపారు.





# కూతురుతో 'శ్రియ' జలరాగాలు



ప్రముఖ నటి శ్రియాశరణ్ నటన గురించి తెలియంది కాదు. సినిమాల విషయం పక్కనపెడితే నెటిజనులు, అభిమానుల్లో నిరంతరం హాట్ టాపిక్‌గా ఉండటం ఈ భామ ప్రత్యే కతగా చెప్పాల్సిందే.. నిత్యం ట్రెండీ ఫొటో లను షేర్ చేస్తూ క్రేజీ భామాగా వైరల్ అవుతూ ఉంటుందనే సంగతి తెలిసిందే. కాగా ఈ భామ స్విమ్ సూట్‌లో చిలౌట్ అవుతున్న వీడియో, ఫొటోలు ఇపుడు వైరల్‌గా మారాయి.. ఆమె స్వీట్ డాటర్ రాధతో కలిసి ఉన్న సరదా మూమెంట్స్ ఆకట్టుకుం టున్నాయి.. అమ్మడు బీలో స్విమ్ సూట్‌లో అదర గొట్టింది.. చిడ్డను ఎత్తుకుని పరిగెత్తే సీన్ వీడియోలో హైలెట్‌గా నిఇలచింది. కెరీర్ విషయానికొస్తే. బాలీవుడ్‌లో దృశ్యం-2లో శ్రియ నటిస్తోంది.. కన్నడ, తమిళంలో కొన్ని సినిమాలు చేస్తోంది..

## రూ.7.45 లక్షల కోట్లకు పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** దేశంలో ప్రత్యక్ష పన్నుల రాబడులు గణనీయంగాపెరిగాయి. 2022:23 సంవత్సరంలో దేశంలో ప్రత్యక్షపన్నుల నికర వసూళ్లు 7.45 లక్షలకోట్లకు పెరిగాయని, అక్టోబరు ఎనిమిదవ తేదీనాటికి ఈ ఏడాది బడ్జెట్ లక్ష్యాల్లో సగానికిపైగా సాధించినట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేకాలంలో వచ్చిన పన్నుల వసూళ్లతో పోలిస్తే 16.3శాతంపెరిగినట్లు తెలిపింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు 17.35శాతంపెరిగాయి. కార్పొరేట్ ఆదాయపు పన్ను వసూళ్లు 16.29శాతం పెరిగాయి. నికర రీఫండ్‌లకంటే వేగంగా వసూళ్లు పెరిగినట్లు కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. వ్యక్తిగత ఆదాయపు పన్ను రాబడులతోకలిపి సెక్యూరిటీస్ లావాదేవీలపన్ను అంటే ఎస్టీటీ వసూళ్లు 16.25 శాతంపెరిగినట్లు తేలింది. ప్రత్యక్షపన్నుల వసూళ్లలో స్థిరమైన వృద్ధిని నమోదుచేస్తున్నట్లు పన్ను రీఫండ్‌లు గత ఏడాదికంటే 81శాతం పెరిగాయని, 1.53 లక్షలకోట్లకు చేరినట్లు ఆర్థికశాఖ వివరించింది. స్థూల ప్రత్యక్షపన్నుల వసూళ్లు అక్టోబరు మొదటివారం నాటికి 8.98 లక్షలకోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే కాలం కంటే 23.8శాతం ఎక్కువగా ఉంది. రీఫండ్‌ల కోసం సర్దుబాటుచేసిన తర్వాత నికరవసూళ్లు ఇపుడు మొత్తం బడ్జెట్ అంచనాల్లో 52.46 శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే సెప్టెంబరు 17నాటికి ప్రత్యక్షపన్ను వసూళ్లు ఏడు లక్షలకోట్లు దాటాయి. గత ఏడాది అదే సమయంలో 23.3శాతం ఎక్కువ ఉన్నట్లు తేలింది. ఈ మధ్య మూడువారాల్లో పన్ను రాబడుల్లో కొంత వృద్ధిని నమోదుచేసింది. గతనెల 17న ప్రత్యక్షపన్నుల వసూళ్లతోచూస్తే 8,36,225కోట్ల వరకూ ఉంది. ప్రస్తుత కాలానికి 30.2 శాతం వృద్ధి నమోదయింది.

# కాంగ్రెస్‌కు రాహుల్ ఒక్కడే ప్రత్యామ్నాయం

### విభజన వాదాన్ని తరిమికొట్టేందుకే భారత్ జోడోయాత్ర, అడుగడుగునా పాదయాత్రకు విశేష స్పందన: మల్లికార్జున ఖర్గే



**శ్రీనగర్, అక్టోబరు 9:** దేశంలో విభజనరాజకీయాలతో విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజల్లో చీలక తెచ్చే పార్టీలకు చెక్‌పెట్టి, ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకే భారత్ జోడో యాత్ర జరుగుతోందని, అడుగడుగునా జోడోయాత్రకు అపూర్వస్పందన లభిస్తోందని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థి మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. శ్రీనగర్‌లో తనను అధ్యక్షునిగా గెలిపించాలని కోరుతు చేస్తున్న ప్రచారంలో భాగంగా ఆయన శ్రీనగర్‌లో ఆదివారం పార్టీకార్యకర్తలు, సీనియర్‌నాయకులతో మాట్లాడారు. జోడోయాత్రద్వారా దేశ ప్రజలందరినీ సమైక్యంగా సమిష్టిగా ఏకతాటిపైకి తెచ్చి ప్రస్తుత పాలకులు అనుసరిస్తున్న విధానాలపై సమిష్టిపోరుకు సమాయత్తం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. శశిథరూర్‌తో తాను కూడా పోటీ చేయడం సంస్థాగత ప్రజాస్వామ్యానికి నిదర్శనమని, పార్టీనేతలు, కార్యకర్తలు కూడా తమ అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పవచ్చని అన్నారు. ఇదేమీ ఎన్నికల ప్రచారం కాదని, పార్టీ సంస్థాగత వ్యవహారమని పార్టీ అధ్యక్షుడుగా తాను ఎన్నికైతే ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను అమలుచేస్తానని ఖర్గే వివరించారు. దేశంలోప్రస్తుత వాతావరణం మరింతగా దిగజారుతోందని, శాంతి, సమైక్యత అంతరించిపోయే ప్రమాదం ఏర్పడిందని, అందువల్లనే భారత్‌జోడో యాత్ర కొనసాగుతున్నదని అన్నారు. అధ్యక్షుడుగా తాను ఎన్నికైతే ఉదయ్‌పూర్‌డిక్లరేషన్‌ను పూర్తిగా అమలుచేస్తానని, సమగ్ర చర్చల తర్వాతనే ఈ డిక్లరేషన్ చేసారని, ఈ డిక్లరేషన్‌కార్యకర్తల అభిమతంగా ఉన్నందున అమలుకు పూర్తిస్థాయిలో కృషిచేస్తానన్నారు. ప్రతి ఒక్కరి సలహాలను తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని, పిసిసి అధ్యక్షులు ఇతర కీలక నేతల అభిమతం, అభిప్రాయాలతో ముందుకువెళతానన్నారు. తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఆయన కోరారు. పార్టీ పటిష్టంగా శక్తివంతంగా మారేందుకు రాహుల్ గాంధీ ఒక్కరే ప్రత్యామ్నాయమని ఖర్గే అన్నారు. సోనియాను తాను కలిసినప్పుడు కూడా ఇదే అభిప్రాయం వెల్లడించానని, రాహుల్ మినహా మరో ప్రత్యామ్నాయం లేనేలేదని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యతకోసమే ఇపుడు రాహుల్ రోడ్డెక్కారని, 3500 కిలోమీటర్లు పాదయాత్రకు ముందుకు వచ్చి ఆయన వీధుల్లో పాదయాత్రచేస్తున్నారని, అదే ఆయన అంకితభావానికి నిదర్శనమన్నారు. రాహుల్ రోడ్లపై నడుస్తూ ప్రజలను కలుస్తున్నారని, ఎసి ఛాంబర్లలో కూర్చుని నిర్ణయాలు తీసుకోవడంలేదన్నారు. లక్షలాదిమంది రాహుల్ భారత్‌జోడో యాత్రలో చేరుతున్నారని, ఈ యాత్రతోనే దేశ ప్రజల ఆలోచనా సరళి ఏమిటన్నది అర్థం అయిందన్నారు. కాంగ్రెస్‌పార్టీ కారణంగానే ఇపుడు దేశం సర్వతోముఖాభివృద్ధిదశలో ఉందని అన్నారు. దేశానికి మా నేతలు ఎంతో చేసారన్నారు. దేశాన్ని విభజించారని పదేపదే అర్థరహిత విమర్శలుచేయడం ఎక్కడకు వెళ్లినా విమర్శలుచేయడం అమిత్‌షాకు అలవాటేనన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో మీరేమైనా పాల్గొన్నారా? ఆసమయానికి మీరు అసలు పుట్టనేలేదని గుర్తుచేసారు. మహాత్మాగాంధీ స్వాతంత్ర్యం కోసం పోరాడారని, జవహర్‌లాల్‌నెహ్రూ తొమ్మిదేళ్లపాటు జైలులో ఉన్నారని, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలుప్రాణత్యాగాలుచేసారని దేశంకోసం మీరేం త్యాగంచేసారని ఆయన ప్రశ్నించారు. ఈ 70 ఏళ్లలో ఏమీ చేయకపోతే దేశంలో ఇన్ని ఎయిమ్స్ అనేవి ఉండేవా, ఎంతోమంది వైద్య నిపుణులు, ఇంజనీరింగ్‌నిపుణులు వచ్చేవారా అని ప్రశ్నించారు. దేశప్రజలను విభజించి పాలించడమే వారి నైజమని దేశంకోసం వారుచేసేది ఏమీ ఉండదని అన్నారు.



## జపోరిజియాపై రష్యా భీకర క్షిపణి దాడులు

### 17 మంది మృతి, 40మందికి పైగా క్షతగాత్రులు

**కీవ్:** ఉక్రెయిన్‌లోని జపోరిజియా నగరంపై రష్యా భీకర క్షిపణి దాడులు జరిపింది. శనివారం రాత్రి జరిపిన ఈ దాడుల్లో 17మంది చనిపోగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ఉక్రెయిన్ రక్షణశాఖ రష్యా దాడులు నిజమేనని తెలిపింది. రాత్రివేళ రష్యా జరిపిన దాడుల్లో 50కిపైగా అపార్ట్‌మెంట్లు, 20 ఇళ్లు దెబ్బతిన్నాయని, 4 విద్యాసంస్థలు ధ్వంసమయ్యాయని ఉక్రెయిన్ తెలిపింది. శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారని పేర్కొంది. సహాయక చర్యలు చేపట్టామని ఉక్రెయిన్ అధి కారులు తెలిపారు. రష్యా దాడులపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి జపోరిజియాను లక్ష్యంగా చేసుకొని దాడులు జరిపారని, శాంతియుతంగా నివాసముంటున్న ప్రజలపై అర్ధరాత్రివేళ కనికరంలేకుండా క్షిపణులు ప్రయోగించారని జెలెన్స్కీ మండిపడ్డారు. ఈ దాడుల్లో గాయపడిన ఆరుగురు చిన్నారులు సహా 49 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. దాడులకు పాల్పడినవారు ఉగ్రవాదులని ఆయన అభివర్ణించారు. ఇది క్రూర మైనచర్య, ఈ దాడులకు అనుమతి ఇచ్చిన వ్యక్తి, అమలు చేసిన ప్రతి ఒక్కరు ఉక్రెయిన్‌వాసులకు జవాబుదారీగా ఉండాలని హెచ్చరించారు. ఇలాంటి క్షిపణిదాడులను ఎదుర్కొనేందుకు తమకు పశ్చిమదేశాల నుంచి క్షిపణి నిరోధక వ్యవస్థలు అందివుంటే బాగుండేదని ఉక్రెయిన్ సైన్యం ట్వీట్ చేసింది.

# అమెరికా తరహాలో యుపి రోడ్లు

### ఆ రాష్ట్రానికి రూ.7000 కోట్ల ప్రాజెక్టులు : కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్ రోడ్లను అమెరికా తరహాలో తీర్చిదిద్దుతామని కేంద్ర రోడ్డు రవాణాశాఖమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. 2024కు ముందే ఈ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. లక్నోలో జరిగిన ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ ( ఐఆర్‌సి) 81వ సదస్సులో గడ్కరీ ప్రసంగించారు. యుపికి రూ.7000 కోట్ల విలువ చేసే రోడ్డు, రైల్వేలైన్ ప్రాజెక్టులను ఆయన ప్రకటించారు. యుపి రోడ్లను బాగు చేయడానికి రానున్న రోజుల్లో ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు మంజూరు చేయనున్నదని గడ్కరీ తెలిపారు.

మంచి రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర నిధుల కొరత లేదని గడ్కరీ భరోసా ఇచ్చారు. రోడ్ల నిర్మాణంలో పాల్గొనే అన్ని వర్గాలవారు చురుగ్గా పని చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, భద్రత, నాణ్యతలాంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని రహదారుల నిర్మాణం చేపట్టాలన్నారు. వ్యర్థాల నుంచి రోడ్లను నిర్మించాల్సిన అవసరం ఉన్నదని పారిశ్రామిక వర్గాలకు పిలుపునిచ్చారు. పెట్రోల్, డీజిల్‌తో కాకుండా సిఎన్‌జి, ఇథనాల్, మిథనాల్‌తో నడిచే వాహనాలను ఉపయోగించాలని సూచించారు. అలాగే విద్యుత్ వాహనాల వినియోగాన్ని పెంచాలన్నారు. ఫలితంగా రవాణా వ్యయాలు తగ్గుతాయన్నారు. ప్రస్తుతం పంట వ్యర్థాల నుంచి లక్షల లీటర్ల బయోఇథనాల్ తయారు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బయో సిఎన్‌జిని ఉత్పత్తి చేసే ప్రక్రియ కొనసాగుతున్నదన్నారు.



## కెర్చ్ వంతెనకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు

## భారీ భద్రతకు పుతిన్ ఆదేశాలు

**మాస్కో:** క్రిమియాను రష్యాతో కలిపే కెర్చ్ వంతెన మరమ్మతులను రష్యా యుద్ధ ప్రాతిపదికన చేపట్టింది. శనివారం జరిగిన ట్రక్కు బాంబు దాడిలో వంతెన 19వ కిలోమీటర్ వద్ద చాలా భాగం కుప్పకూలినట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా తెలుస్తోంది. ఈ దాడిపై ఇప్పటివరకూ ఎలాంటి ప్రకటనలు చేయని రష్యా, ప్రస్తుతం వంతెన రక్షణ బాధ్యతలను ఫెడరల్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు అప్పజెప్పింది. అందుకు సంబంధించిన ఆదేశాలను రష్యా అధ్యక్షుడు పుతిన్ జారీ చేశారు. వంతెనపై దెబ్బతిన్న భాగాలను కూల్చివేయాలని, డైవర్లు వెంటనే దర్యాప్తు ప్రారంభించాలని రష్యా ఉపప్రధాని మరాత్ ఖుస్నులిన్ మరోవైపు ఆదేశాలు జారీ చేశారు.

కెర్చ్ వంతెనను రష్యన్లు ఈ శతాబ్దపు అత్యున్నత నిర్మాణంగా భావిస్తారు. తమ ఆధీనంలోని క్రిమియాకు ఆయుధాలు, మందుగుండు, యుద్ధ పరికరాలతోపాటు సైనికదళాలను తరలించడానికి ఈ వంతెనను రష్యా వినియోగిస్తోంది. యుద్ధం మొదలైనప్పటినుంచి ఉక్రెయిన్ సైన్యం ఈ వంతెనను టార్గెట్ చేస్తూనే ఉంది. శనివారం రాత్రి ఓ కార్యక్రమంలో పాల్గొన్న జెలెన్స్కీ ఈ విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. పరిస్థితి మరీఅంత చెడుగా ఏమీలేదు. మన దేశంలో ఎండగానే ఉంది. దురదృష్టవశాత్తూ క్రిమియాలో మబ్బు పట్టినట్లుగా ఉంది. అయినా, వెచ్చగానే ఉంది అంటూ వంతెనపై జరిగిన పేలుడు గురించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ పార్లమెంట్ సభ్యుడు డేవిడ్ అక్రహమియా కూడా జరిగిన ఘటనపై వ్యాఖ్యానించారు. రష్యాఅక్రమ నిర్మాణం అగ్నికి ఆహుతై కూలిపోయిందన్నారు. ఏదైనా పేలుడు పదార్థాన్ని వేడి చేస్తుంటే కొద్దిసేపటి తర్వాతనైనా అది పేలడం ఖాయమన్నారు. కాగా, ఈ ఘటనపై స్పందించిన క్రిమియా గవర్నర్ అక్సోయ్‌నోవ్ మాత్రం తమ పరిస్థితి మరీ అంత ఇబ్బందికరంగా ఏమీ లేదన్నారు. తమ ద్వీపకల్పంలో కొన్ని నెలలకు సరిపడా ఇంధనం, ఆహారం నిల్వలు ఉన్నాయని ఆయన తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2740, మృతులు 5

### దేశంలో మొత్తం బాధితులు 4,46,12,013

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2740 కేసులు నమోదయ్యాయి. 5 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,12,013కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,54,621 మంది కోలుకోగా 28,593మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,799కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.75 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,24,299కి చేరగా, 79,73,675మంది వరకు కోలుకున్నారు. 1,48,357మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,12,537కి చేరింది. అందులో 67,35,392మంది కోలుకు న్నారు. 71,250 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,65,622కి చేరింది. అందులో 40,22,714మంది కోలుకున్నారు. 40,287మంది మరణించారు. తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,86,584కి చేరింది. అందులో 35,43,691 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 62.65 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 65.60 లక్షలకు చేరుకున్న మరణాలు



**జెనీవా, అక్టోబరు 9:** ప్రపంచదేశాల్లోకరోనా కొత్తకేసులు తగ్గుతున్నాయి. ఐదులక్షలవరకూ నమోదయిన కొత్తకేసులు గత 24 గంటల్లో కేవలం 1,16,810 మాత్రమే నమోదయ్యాయి. అయితే కేసులుమరణాలు మాత్రం పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 62.65 కోట్లమందికికరోనాసోకి వారిలో 65.60 లక్షల మంది చనిపోయారు. మరో 38,687 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.61 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా 1.61 కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.95 కోట్లమందికికరోనాసోకి 19.25 లక్షలమంది చనిపోయారు. మరో 9983 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.23కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.31 లక్షలమందివరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.68 కోట్లమందికి కరోనా సోకి 15.43 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 11.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.09 కోట్లమందికిపైగా బాధితులు నమోదుకాగా వారిలో 14.82 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 18.50 కోట్లవరకూ ఉన్నాయి. మరో 43.63 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాలపరంగా చూస్తే మొత్తం 6.42 కోట్ల మందికి వైరస్‌సోకి వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,201 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.25 కోట్లకుపైగా నమోదు కాగామరో 3.79,826 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,672 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ ఉంటే మరో 4.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.24 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 21,154 మందిచనిపోయారు. రికవరీలు 1.23 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1,28,221 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో చేరారు.

## నటి సోనాలీ హత్య వెనుక రూ.10 కోట్ల డీల్

### మాజీ ఎమ్మెల్యే కుల్‌దీప్ బిష్ణోయ్‌పై అనుమానాలు

### రెండు రహస్య లేఖలు తమకు అందాయన్న కుటుంబసభ్యులు

### ఆరోపణలున్న వ్యక్తి కుమారుడికి బిజెపి టికెట్



**హిసార్:** బిజెపి నేత, నటి సోనాలీఫోగాట్ (42) హత్య వెనుక రూ.10 కోట్ల డీల్ ఉన్నదని ఆమె కుటుంబసభ్యులు తాజాగా ఆరోపించారు. అందుకు సంబంధించిన రెండు రహస్య లేఖలు తమకు అందాయని ఆమె కుటుంబసభ్యుల్లో ఒకరైన అమన్‌పూనియా తెలిపారు. ఓ లేఖలో ఆమె హత్య కోసం కుదిరిన రూ.10 కోట్ల డీల్ గురించి ఉన్నదని, మరో లేఖలో హత్యతో సంబంధమున్న రాజకీయ నేతల పేర్లున్నాయని ఆయన తెలిపారు. ఈ లేఖల్లో కీలక సమాచారమున్నందున దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆగస్టులో గోవా పర్యటనకు వెళ్లిన సోనాలీ అనుమానాస్పదస్థితిలో మరణించారు. ఆమె గుండెపోటుతో మరణించినట్లు మొదట భావించారు. శవపరీక్ష నివేదికలో ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నట్లు తేలింది. దాంతో, పోలీసులు దర్యాప్తు జరిపారు. సోనాలీకి సహాయకులుగా ఉన్న సుధీర్ సంగ్వాన్, సుఖ్వీందర్‌తోపాటు పలువురిని అరెస్ట్ చేశారు. ఆమె మరణంపై కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ వచ్చారు. సోనాలీ మరణంపై సెప్టెంబర్‌లో హిసార్‌లో నిర్వహించిన ఖాప్ మహాపంచాయత్‌లో ఆమె సోదరుడు రింకూఢాకా మాట్లాడుతూ తన సోదరిని బిజెపి నేత కుల్‌దీప్ బిష్ణోయ్ హత్య చేయించారని ఆరోపించారు. దాంతో, బిజెపిలోని అంతర్గత కుమ్ములాటల గురించి చర్చ జరిగింది. కుల్‌దీప్ బిష్ణోయ్ 2019 హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆదంపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎన్నికయ్యారు. ఆ తర్వాత పార్టీ వ్యతి రేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న ఆరో పణలతో బిష్ణోయ్‌ని కాంగ్రెస్ పార్టీ బహిష్కరిం చింది. దాంతో, ఆయన ఇటీవలే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన సోనాలీ రెండోస్థానంలో నిలిచారు. ఉప ఎన్నికల్లో అదే స్థానం నుంచి సోనాలీ సోదరి రుకేశ్ పోటీ చేస్తారని అమన్‌పూనియా తెలిపారు. తమకు ఆమ్ ఆద్మీ పార్టీతో సంబంధాలు లేవని, తాము బిజెపిలోనే ఉన్నామని ఆయన తెలిపారు. కాగా, ఇప్పటికే ఈ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా కులదీప్ కుమారుడు భవ్య బిష్ణోయ్‌ని ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ కూడా తమ అభ్యర్థిని ప్రకటిం చింది. దాంతో, సోనాలీ సోదరి స్వతంత్ర అభ్య ర్థిగా బరిలోకి దిగుతారా.? లేదా కాంగ్రెస్ అభ్య ర్థిగానా..? అన్నది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ ఇంకా తమ అభ్యర్థిని ప్రకటించలేదన్నది గమనార్హం.

## సామూహిక మతమార్పిడిలో పాల్గొన్న ఆప్ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ రాజీనామా

**న్యూఢిల్లీ,అక్టోబరు 9:** ఢిల్లీ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి రాజేంద్రపాల్ గౌతమ్ ఆదివారం రాజీనామా చేసారు. ఢిల్లీలో గత శుక్రవారం జరిగిన సామూహిక బౌద్ధమతస్వీకరణ కార్యక్రమంలో పాల్గొనడంపై బిజెపినుంచి వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ముందుగానే మేల్కొని ఆయన రాజీనామా చేసారు. బిఎస్‌పి వ్యవస్థాపకులు కాన్షీరామ్ వర్థంతిరోజు, మహర్షి వాల్మీకి శివైక్యంపొందిన రోజుల్లో తాను రాజీనామా చేసానని, ఇకపై తాను మళ్లీ కొత్త జన్మఎత్తి నట్లయిందని, ఎలాంటి ఆంక్షలు లేకుండా అట్టడుగు వర్గాలపై జరుగుతున్న దాడులు , అరాచకాలను అడ్డుకునేందుకు తనకు పూర్తిస్వేచ్ఛ లభించి నట్లయిందని అన్నారు. గౌతమ ఒక ప్రకటన విడుదలచేస్తూ బిజెపి తనపై విషం చిమ్ముతోందని, తానెవ్వరినీ బాధించలేదని, తన వైఖరివల్ల ఎవ్వరికీ ఇబ్బందులు కలగలేదని తాను పూర్తిగా ఆధ్యాత్మిక వాదినని అందరు దేవుళ్లను, దేవతలను గౌరవిస్తానని, ఎట్టిపరిస్థితుల్లోను హిందూ దేవుళ్లను ఎప్పుడూ కించపరచబోనని, ఇప్పటివరకూ కించపరచలేదని ఆయన అన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, ధరలపెరుగుదల, సామాజిక సమానత్వం వంటివాటినే తన ప్రసంగంలో ప్రస్తావించానని, బిజెపి నాయకులు మాత్రం పుకార్లను ప్రచారంచేస్తున్నారని ఆరోపించారు. అయితే ఆనాటి కార్యక్రమంలో గౌతమ్ తనకు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులంటే నమ్మకం లేదని, తానెప్పుడూ వారిని ఆరాధించబోనని కూడా చెప్పారు. ఈ కార్యక్రమం సాకుతో బిజెపి కేజ్రీవాల్‌పై విమర్శల దాడిని పెంచింది. గౌతమ్‌కు వ్యతిరేకంగాను కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగాను పోస్టర్లను వేలాడదీసింది ఆతర్వాత వాటిని వదోదర ర్యాలీకి ముందు తొలగించారు. అయితే బిజెపి విమర్శలకు ప్రతిగా కేజ్రీవాల్ స్పందించారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలుచేసి తాను హనుమంతుని భక్తుడినని, వారంతా కంసుని వారసులని పేర్కొన్నారు. తాను జన్మాష్టమిరోజున పుట్టిన వ్యక్తినని, దేవుడు తనను ప్రత్యేక లక్ష్యం కోసం పంపించాడని, కంసుని వారసులందరినీ, అవినీతికిపాల్పడే ఇలాంటి ఇలాంటి నేటితరం నేతలను అంతంచేయాలని చెప్పాడని కేజ్రీవాల్ బిజెపి నేతలను ఎద్దేవా చేసారు.



## న్యూజిలాండ్‌లోని భారత విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

### దేశ ప్రధాని జెసిండాకు విదేశాంగమంత్రి జైశంకర్ విజ్ఞప్తి

**వెల్లింగ్టన్, అక్టోబరు 9:** కొవిడ్ సమయంలో న్యూజిలాండ్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని భారత విదేశాంగమంత్రి ఎస్ జైశంకర్ కోరారు. న్యూజిలాండ్‌లో తన మొట్ట మొదటిపర్యటనను కొనసాగించిన విదేశాంగ మంత్రి భారతీయ సంతతితో తాను ముఖాముఖి నిర్వహించినపుడు తమ సమస్యలను, కష్టాలను ఏకరువుపెట్టారని, న్యూజిలాండ్‌ప్రధానమంత్రి జెండా ఆర్డర్న్, విదేశాంగమంత్రి ననయ్యా మహుతాలు సానుభూతితో పరిశీలించాలని అభ్యర్థించారు. న్యూజిలాండ్‌లో భారత హైకమిషన్ ఛాన్సరీని ఆయన వెల్లింగ్టన్‌లోప్రారంభించారు. కొవిడ్ కాలంలో భారతీయ విద్యార్థులు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నట్లు తెలిపారన్నారు. న్యూజిలాండ్‌లో ఉన్నత విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల్లో భారతీయులే అత్యధికంగా ఉన్నారన్నారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఆతిథ్యరంగం, సైన్స్, ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ విభాగాల్లో ఎంతోమంది విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. న్యూజిలాండ్ విదేశాంగమంత్రితో వీసాల సమస్యను కూడా ప్రస్తావించారు. భారతీయ విద్యార్థులకు వీసా సమస్యలను సత్వరమే పరిశీలించాలని కోరారు. భారత్‌కు వచ్చే విద్యార్థులకు వీసాల జారీలో జరుగుతున్న జాప్యం నివారించాలని ఆయన సూచించారు. అలాగే భారత్ న్యూజిలాండ్‌లకు నేరుగా విమానసర్వీసులపైనా చర్చలుజరిపారు. ఇదే విషయమై భారత్ తగు చర్చలుచేపడుతుందని విదేశాంగ మంత్రికి హామీ ఇచ్చారు. న్యూజిలాండ్‌లోసుమారు 2.50 లక్షలమందివరకూ భారతీయ సంతతిచెందిన విద్యార్థులు, ఎన్ఆర్ఐలు ఉన్నారని, వీరిలో అత్యధికులు న్యూజిలాండ్‌ను తమ స్వదేశంగా మార్చుకున్నారన్నారు. జైశంకర్ తన పర్యటనలో వెల్లింగ్టన్‌లోని టెపాపా మ్యూజియంను కూడా సందర్శించారు. గల్లిపోలి ప్రచారం గుర్తుగా ఏర్పాటుచేసిన ఈమ్యూజియంలోని చిత్రాలు ఆనాటి పరిస్థితులను తేటతెల్లంచేస్తాయని జైశంకర్ పేర్కొన్నారు. న్యూజిలాండ్‌పర్యటన తర్వాత జైశంకర్ ఆస్ట్రేలియాలోని కాన్‌బెర్రా, సిడ్నీ నగరాల్లో కూడా పర్యటిస్తారు.

## బీహార్ సిఎం నితీశ్‌పై ప్రశాంత్‌కిషోర్ తీవ్ర వ్యాఖ్యలు

### వృద్ధాప్యం వల్ల మతితప్పి మాట్లాడుతున్నారన్న ఎన్నికల వ్యూహకర్త



**పాట్నా:** బీహార్ ముఖ్యమంత్రి, జెడియు అధినేత నితీశ్‌కుమార్‌పై ఎన్నికలప్రచార వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్‌లో వృద్ధాప్య లక్షణాలు కనిపిస్తున్నాయని ప్రశాంత్‌కిషోర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాను ఒకటి చెప్పాలనుకొని, మరొకటి చెబుతున్నారని నితీశ్ గురించి ప్రశాంత్‌కిషోర్ విశ్లేషించారు. ఇటీవల నితీశ్ తనపై చేసిన విమర్శలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు. జెడియును కాంగ్రెస్‌లో విలీనం చేయాలని గతంలో ప్రశాంత్‌కిషోర్ తనకు సూచించారని నితీశ్ ఇటీవల వెల్లడించారు. మరోవైపు ప్రశాంత్‌కిషోర్ బిజెపి ఎజెండా కోసం పని చేస్తున్నారని నితీశ్ విమర్శించారు. దాంతో, తనపై నితీశ్ చేసిన వ్యాఖ్యల్ని ప్రశాంత్‌కిషోర్ తిప్పి కొట్టారు. తాను బిజెపి కోసం పని చేసే వాడినైతే జెడియును కాంగ్రెస్‌లో కలపాలని ఎందుకు సూచిస్తానని ప్రశాంత్‌కిషోర్ ప్రశ్నించారు. నితీశ్‌కు మతి భ్రమించే ఇలా పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశాంత్‌కిషోర్ దుయ్యబట్టారు. రాజకీయంగా ఒంటరివాడినవుతున్నానన్న బాధలో నితీశ్ ఇలా మతితప్పి మాట్లాడుతున్నారని ప్రశాంత్‌కిషోర్ అన్నారు. ఓవైపు వృద్ధాప్యం, మరోవైపు ఒంటరితనం నితీశ్‌ను బాధిస్తున్నాయని ప్రశాంత్‌కిషోర్ కామెంట్ చేశారు. ప్రశాంత్‌కిషోర్ అక్టోబర్ 2న జనసురాజ్ పాదయాత్ర చేపట్టారు. బీహార్‌లో 3500 కిలోమీటర్లమేర ఈ పాదయాత్ర జరగనున్నట్లు తెలిపారు. తనను నితీశ్ గతంలో జెడియు నాయకత్వం చేపట్టాలని కోరారని ప్రశాంత్‌కిషోర్ చెబుతున్నారు. అయితే, అదంతా ఉత్తమాటేనని నితీశ్ వివరణ ఇచ్చారు. ప్రశాంత్‌కిషోర్ 2018లో జెడియులో చేరారు. ఆ సమయంలో ప్రశాంత్ కిషోర్‌కు జెడియు ఉపాధ్యక్ష పదవికట్టబెట్టారు. ఆ తర్వాత పౌరసత్వసవరణ చట్టానికి జెడియు మద్దతు ఇవ్వడాన్ని ప్రశాంత్ తప్పుపట్టారు. దాంతో ప్రశాంత్‌కిషోర్‌ను జెడియు నుంచి బయ టకు పంపారు. అప్పటినుంచి వీరిద్దరి మధ్య విభేదాలు రాజుకొని ఇప్పుడు తారాస్థాయికి చేరుకున్నాయి.



# ఉపఎన్నిక కోసం థాకరే వర్గం మూడు గుర్తులు ఎంపిక

**ముంబయి, అక్టోబరు 9:** శివసేన గుర్తును వివాదం తేలేంతవరకూ ఎవ్వరూ వినియోగించవద్దని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడంతో థాకరే నేతృత్వంలోని శివసేన అంధేరి తూర్పు నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికలకోసం ఎన్నికల గుర్తులు మూడింటిని ఎంపికచేసుకుంది. ఉదయించే సూర్యుడు, త్రిశూల్, ప్రజ్వలిస్తున్న జ్యోతి గుర్తులను కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటివరకూ ఉన్న విల్లు, బాణం గుర్తుపై ఎప్పటికీ తమకే కేటాయించాలన్న బలమైన పట్టుదల తమకు ఉందని భారతీయ జనతాపార్టీ ఒత్తిడికి లోనయి కేంద్ర ఎన్నికల సంఘం పనిచేస్తోందని, విల్లుబాణం గుర్తు ఎప్పటికీ మాదేనని శివసేన ప్రతినిధి ఎంపి అరవింద్ సావంత్ తెలిపారు. నవంబరు3వ తేదీ జరిగే అంధేరి తూర్పునియోజకవర్గ ఉప ఎన్నికలో మాజీ ముఖ్యమంత్రి థాకరే ప్రస్తుత మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే నాయకత్వంలోని శివసేన వర్గాలు పార్టీపేరు, ఎన్నికల గుర్తు విల్లుబాణం చిహ్నం ఉపయోగించకుండా ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీచేసిన సంగతి తెలిసిందే. అంధేరి ఉప ఎన్నిక సమీపిస్తున్నందున గుర్తును తమకు కేటాయించాలని షిండే వర్గంచేసిన అభ్యర్థనపై ఎన్నికలసంఘం ముందురోజే తాత్కాలిక స్తంభన ఉత్తర్వులు జారీచేసింది.


తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను పరామర్శిస్తున్న ఏలూరు ఆర్‌డిఓ పెంచల్ కిషోర్

## అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం : ఆర్‌డిఓ

**ప్రభాతవార్త-ఏలూరు:** దసరా ఉత్సవాల ముగింపు ఊరేగింపులో అగ్ని ప్రమాదానికి గురైన పిల్లలను అన్ని విధాలా ఆదుకుంటామని ఏలూరు ఆర్‌డిఓ పెంచల్ కిషోర్ అన్నారు. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం వెల్లమిల్లి గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఊరేగింపులో చోటు చేసుకున్న ప్రమాద ఘటనలో గాయపడిన పిల్లలను జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పిల్లలను ఏలూరు ఆర్‌డిఓ పెంచల్ కిషోర్, ఉంగుటూరు తహశీల్దార్ వెంకట రమణలు పరామర్శించారు. ప్రమాద ఘటనపై వివరాలను బాధితుల తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందిగా ఆసుపత్రి నిర్వాహకులను ఆర్‌డిఓ ఆదేశించారు. ప్రమాద ఘటనలో తీవ్రగాయాలపాలైన వెల్లమిల్లి గ్రామానికి చెందిన దుర్గ చందు, గోడి వివేక్‌లకు తాడేపల్లిగూడెంలోని హాస్పిటల్‌లో చికిత్స అందిస్తున్నారని, చిన్నపాటి గాయాలతో బయటపడిన కొక్కిరపాటి మహేంద్రవర్మ, కొక్కిరపాటి శశిధర్, అడబాల కారుణ్య, మేడపాటి వికాస్ కుమార్‌లకు చికిత్స అందించిన అనంతరం ఇంటికి వెళ్ళిపోయారని ఆర్‌డిఓ చెప్పారు. ప్రస్తుతం ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితి నిలకడగా వుందని, పిల్లలకు అందిస్తున్న చికిత్సను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చికిత్స పొందుతున్న ఇద్దరు పిల్లల కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్క కుటుంబానికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయాన్ని తహశీల్దార్ అల్లాడి వెంకట రమణ ఆదివారం ఆసుపత్రిలో అందించారు. సదరు ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న చికిత్స వివరాలను ఆసుపత్రి వైద్యులను కలిసి వెంకట రమణ అడిగి తెలుసుకున్నారు. వెల్లమిల్లి అగ్ని ప్రమాద ఘటన తెలిసిన వెంటనే సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ఆరా తీశారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, గట్టి నిఘా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు సంభవిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కనీస భద్రతా చర్యలు పాటించకుండా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని, భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు.

# అభివృద్ధికి రాజమార్గం వైఎస్సార్సీ ప్రభుత్వం: మంత్రి పెద్దిరెడ్డి

**గుడిపాల, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** అభివృద్ధికి రాజమార్గంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర అటవీ, విద్యుత్, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా గుడిపాల మండల పరిధిలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ సెంటర్లను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు డిప్యూటీ సిఎం నారాయణస్వామి, ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్యేలు ఆరణి శ్రీనివాసులు, జడ్పీచైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా క్షేత్రస్థాయిలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే అగ్రగామిగా రాష్ట్రాన్ని ముందుకు నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల దేశంలో వివిధ రంగాల్లో ప్రకటించిన అభివృద్ధి సూచీల్లో రాష్ట్రం అగ్రస్థాయిలో నిలిచిందన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారన్నారు. ఎంపి రెడ్డెప్ప మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. జడ్పీచైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు మాట్లాడుతూ దేశంలోనే ఏపిని అన్ని రంగాల్లో నెంబర్‌వన్‌గా నిలిపేందుకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాగల్లు పంచాయతీలో 40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 21.80లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం, 17.50లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. అలాగే 197 రామాపురంలో గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీచైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్సీ భరత్, చిత్తూరు మేయర్ అముద, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర ముదలియార్ కార్పోరేషన్ ఛైర్మన్ బుల్లెట్ సురేష్, చుడా ఛైర్మన్ పురుషోత్తంరెడ్డి, జడ్పీవైస్ ఛైర్మన్ భూమిరెడ్డి ధనుంజయరెడ్డి, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, డిపిఓ లక్ష్మి, ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్, ఎంపిడిఓ ఉపేంద్ర, పిఎసిఎస్ ఛైర్మన్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు జనార్ధన్, రజనీకాంత్, చిట్టిబాబు, సుధాకర్‌నాయుడు, సచివాలయ ఉద్యోగులు, వైకాపా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గుడిపాల మండలంలో సచివాలయ భవనం ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పోటీ

### కర్నూలులో టిజి వెంకటేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి



**కర్నూలు, అక్టోబరు 9, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయబోతుంది... త్వరలోనే అభ్యర్థిని ప్రకటిస్తామని మాజా రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్,పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాదర్శి విష్ణువర్దన రెడ్డిలు ప్రకటించారు. కర్నూలులో వారు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కొంత మంది ఎమ్మెల్యేలు రాజీనామా డ్రామా తెరపైకి తెచ్చారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం రాజీనామా అన్నారు. దీనికి జగన్ అనుమతి ఎందుకు అని ప్రశ్నించారు. రాజీనామాకు సిద్ధపడిన వారు స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేయాలి అన్నారు. సీఎం జగన్ అసెంబ్లీని రద్దుచేసి ప్రజాలోకిరండన్నారు. రాష్ట్ర ప్రజల పై నమ్మకం ఉంటే మీ అజెండాతో ప్రజలోకీ రండి ఏపీలో టీడీపీ నాయకులు సవాల్ చేస్తున్నారు, టీడీపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మీరు కూడా రాజీనామా చేయాలని వారికి హితవు పలికారు. ఉత్తరాంధ్ర రాజధాని కోసం ఎమ్మెల్యేలు రాజీనామాకు సిద్ధం అన్నారు, మరి రాయలసీమ ఎమ్మెల్యేలు,మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదు అని ప్రశ్నించారు. రాయలసీమ ద్రోహులు ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, మం త్రులు అన్నారు. ఏపీని కాంగ్రెస్ పార్టీ తగలపెట్టింది అన్నారు .కెసిఆర్ సిగ్గు లేకుండా ఓ పార్టీ పెట్టాడు, ఏపీకి రావాల్సిన నిధులు,నీళ్లు రాకుండా చేసిన వ్యక్తి కెసిఆర్ పక్క రాష్ట్రం నుంచి వచ్చిన అంబులెన్స్‌ను తెలంగాణలోకి రానివ్వలేదు. అయన జాతీయ పార్టీ ప్రకటిస్తే ఇక్కడ సిగ్గు లేకుండా ఫ్లెక్స్ కట్టారు..వైసీపీ నాయకుల ఎందుకు మాట్లాడం లేదన్నారు. కేసీఆర్ ప్రకటించిన జాతీయ పార్టీపై తెలంగాణ బీజేపీ నేతలే కాదు.. ఏపీ కమలం నాయకులు కూడా సెటైర్లు వేస్తున్నారు. పెద్ద గాలి వస్తే కేసీఆర్ కొట్టుకుపోతారు.. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ కూడా కొట్టుకుపోతుందని వ్యాఖ్యానించారు. కేసీఆర్ రాయలసీమ ప్రాంత ప్రాజెక్టులను అడ్డుకున్నారని ఆరోపించారు. ఏపీలో కేసీఆర్‌కు బ్యానర్లు కట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొవిడ్ సమయంలో కరోనా బాధితుల అంబులెన్స్‌లను తెలంగాణకు రాకుండా కేసీఆర్ అడ్డుకున్నారని.. టీజీ వెంకటేష్ ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఏపీకి ఏ ముఖం పెట్టుకొని వస్తారని ప్రశ్నించారు. వైసీపీ పార్టీ,బిఆర్ఎస్ మధ్య ఏదో ఒప్పందం ఉంది అన్నారు.రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పి రాష్ట్రంలో అడుగు పెట్టాలి రాహుల్ గాంధీ మొదటి సంతకం ఈడి ఆఫీస్‌లో పెడతారు అని ఎద్దేవా చేశారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఉందా కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారిని రాబట్టడానికి యాత్ర చేస్తున్నారు...ఏపీ ఆలయాల్లో అభిషేకం, ఇతర సేవలు చేస్తున్నారని విమర్శించారు. ధరలను పెంచింది....శ్రీశైలం ఆలయంలో 5వేల అభిషేకం టికెట్ ను పేరు మార్చి లక్ష రూపాయలు చేశారని, ఏపీ దేవాదాయ, ధర్మాదాయ శాఖను ఏపీ దేవాదాయ ఆదాయ శాఖ గా పేరు మార్చుకోండి అన్నారు. రాష్ట్రంలోని దేవాలయాల్లో సేవల ధరలను రద్దు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖకు ఎంత మాత్రం నిధులు ఇస్తున్నారో చెప్పాలి. దేవాలయల నుంచి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇందులో పూర్తిగా మార్పు రావాల న్నారు. మైనర్ బాలిక ఆత్మహత్యకు కారణమైన ఇంతియాజ్‌ను ఆ పార్టీ ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు..యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్ ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో నేరాలను తగ్గించాలన్నారు.


ఏలూరులో వసతి గృహ అధికారులతో సమీక్షిస్తున్న సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ హర్షవర్ధన్

## విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పించండి

### ఏలూరులో వసతి గృహాలు తనిఖీ చేసిన సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్

**ప్రభాతవార్త-ఏలూరు:** వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతో పాటు ఉన్నత విలువలు నేర్పించాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కె.హర్షవర్ధన్ సంబంధిత అధికారులకు సూచించారు. ఆదివారం ఏలూరులోని పలు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగ సంస్కరణల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ పాలనలో' మన బడి-నాడు నేడు' కార్యక్రమం ద్వారా వాటి రూపురేఖలు ఎలా మార్చిందే అదే విధంగా త్వరలో మొదటి విడత 'సంక్షేమ వసతిగృహాల నాడునేడు' కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టనున్నార న్నారు. ఇందులో భాగంగా మౌలిక వసతులు మెరుగుపడి పిల్లల అభ్యున్నతికి దోహద పడు తుందని చెప్పారు. వసతి గృహాల్లోని విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. అదే విధంగా వసతి గృహాల్లోని విద్యార్థులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం క్రమ తప్పకుండా మెనూ అందజేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌ల విషయంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఏలూరులో గల వసతి గృహాలను పరిశీలించి అనంతరం స్థానిక సిఆర్ఆర్ ఫార్మశీ కళాశాలలో జిల్లాలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికా రులు, వసతి గృహ సంక్షేమాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సంక్షేమ శాఖ కార్యా లయ సిబ్బందితో శాఖా పరమైన సమీక్షా సమా వేశం నిర్వహించారు. డైరెక్టర్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎస్. మధుసూధనరావు తదితరులు వున్నారు.

## ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాత వార్త:** నేటికి అధిక శాతం చిల్లరమల్లర వృత్తుల్లోనే దుర్భరమైన జీవనం గడుపుతున్నారని ముస్లీమ్‌లు అన్ని రంగాల్లో ఎదగాలంటే అందరు కలసిమెలసి పనిచేయాలని టిడిపి సీనియర్ నాయకులు ఎమ్మెస్ బేగ్ తెలిపారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు రియాజ్ దాదా అధ్యక్షతన ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఎమ్మెస్ బేగ్ మాట్లాడుతూ సైకిళ్లకు పంక్చర్లు, గొడుగులు, తాళాలు బాగుచేయడం, సైకిళ్లపై చిన్నచిన్న వ్యాపారాలు, హమాలీ పనులు లాంటి చిల్లరమల్లర వృత్తుల్లో దుర్భరమైన జీవనం గడుపుతూ, చిన్న చిన్న ఇళ్లలో నివాసముంటూ మిగతా వెనుకబడిన వర్గాలకంటే ముస్లీంలు ఏ విధంగాను మెరుగ్గాలేరని సర్వేలో వెల్లడైనదని, అభివృద్ధి కార్యచరణ సాధనకై ప్రకటించిన నూతన కమిటీలో ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షుడుగా షేక్ రియాజ్ దాదా, కార్మిక సంఘం అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కుద్దుస్, యువత అధ్యక్షుడు షేక్ నయీమ్, మహిళా గౌరవ అధ్యక్షుడు పఠాన్ ఖుర్షీద్, సలహాదారులుగా అబ్దుల్ సత్తార్, మహబూబ్ బాషా'లు ఎనికయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడురఫీ,ప్రధాన కార్యదర్శి మీర్జాబాబు, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి ఎండి వజీర్ హాజరయ్యారు.

## స్వశక్తితో మరికొందరికి ఉపాధి కల్పించాలి

### --విశ్రాంత డిఎంఅండ్‌హెచ్‌ఓ పద్మజారాణి

**గుంటూరు విద్య, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**

విద్యావంతులు ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా వారికున్న తెలివితేటలతో స్వశక్తిగా సొంతవ్యాపారాలను స్థాపించి,మరికొంతమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించటంలో ఆలోచన చేయాలని విశ్రాంత డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ తిరుమలశెట్టి పద్మజారాణి హితవు పలికారు.విద్యావంతుడు సాయిశ్రీకర్ ఆర్టీసి కాలనీలో ఐస్ బ్లిస్ అండ్ బేకర్స్ చిరు వ్యాపార షాపు ప్రారంభ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసి పద్మజారాణి మాట్లాడారు.ఈ సందర్భంగా సాయిశ్రీకర్‌ను ప్రతిఒక్కరూ అభినందించారు.సెయింట్ లారెల్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ అధినేత మేకల రవీంద్రబాబు,ప్రిన్సిపాల్ మేకల శేషకుమారి,రేడియాలజీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ ఎన్.పి.చిట్టిబాబు,ప్రముఖ న్యాయవాది జి.సాయి కృష్ణ శ్రీనివాస్,స్థానిక ప్రముఖులు కాంట్రాక్టర్ యర్రం శ్రీనివాసరెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ ప్రాంతవాసులకు నాణ్యమైన ఫుడ్ సరసమైన ధరకు అందించటమే ధ్యేయంగా దీన్ని ఏరా ్పటు చేయడం అభినందనీయమని మేకల రవీంద్రబాబు పేర్కొన్నారు.గుంటూరు నగరంలోని వివిధ పాఠశాలల డైరెక్టర్లు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## రెండవసారి గరుడునిపై మలయప్ప దర్శనం

**తిరుమల,అక్టోబర్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** చిరు జల్లులు కురుస్తుండగా సాయంసంధ్యవేళ చల్లటి గాలుల నడుమ గరుడాద్రివాసుడు పున్నమి గరుడసేవన ఆదివారం రాత్రి ఆలయ మాఢ వీధుల్లో విహరించాడు. ఈనెలలో రెండవసారి మలయప్పస్వామి రాత్రి 7గంటలకు గరుడునిపై విహరించాడు. చల్లటివాతావరణంలో కారు మబ్బులమధ్య విద్యుత్‌దీపాల వెలుగుల్లో విం జామరలు చల్లగా విసురుతుండగా భక్తుల గోవిందనామ్మరణల మధ్య మలయప్పస్వామి దర్శ నంతో భక్తకోటి పులకించారు.

# కేంద్ర నిధులపై రాష్ట్రప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి

### బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు డిమాండ్

**కోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి విడుదల చేసిన రూ.700 కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి, ఏ పద్దుకు మళ్లించారో చెప్పాలని బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం కోటలోని తన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన ఏడు జిల్లాలకు కేంద్రం నిధులు విడుదల చేసిందని చెప్పారు. ఆ నిధులను వైసీపీ ప్రభుత్వం స్వప్రయోజనాలకు వినియోగిస్తూ వెనుకబడిన ప్రాంతాలను మోసం చేస్తోందన్నారు. రాయలసీమ దుర్భిక్ష నివారణ కార్యక్రమం కింద చేపట్టిన 34 ప్రాజెక్టులు ఏ దశలో ఉన్నాయో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్‌కు కేంద్రం విడుదల చేసిన ఆర్థిక సంఘం నిధులను రాష్ట్రప్రభుత్వం దారి మళ్లించడంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు ఉనికి కోల్పోతున్నాయని ఆరోపించారు. ఈ ప్రభుత్వం సర్పంచులను భిక్షగాళ్లలా చూస్తోందని ధ్వజమెత్తారు. రాజ్యాంగబద్ధమైన తమ హక్కుల కోసం పార్టీలకు అతీతంగా గళమెత్తిన వారిని అణచివేయాలని చూడటం దారుణమని మండిపడ్డారు. చట్టబద్ధంగా రావాల్సిన నిధులను పం చాయతీలకు కేటాయించాలని శాంతియుత వాతావరణంలో ఆందోళన చేస్తున్న సర్పంచులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేంద్రం విడుదల చేసే నిధులతో పథకాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో ఖచ్చితంగా ఉండాలని సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం పేరుతో చేస్తున్న కార్యక్రమంలో ఎన్ని సమస్యలు పరిష్కరించారో రాష్ట్రప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. జరగబోయే ఎంఎల్‌సీ ఎన్నికల్లో మేధావులు, విద్యావంతులు బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఆయన వెంట మండల శాఖ అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబరీష్ తదితరులు ఉన్నారు.



## దేశంలో బిఆర్ఎస్ పార్టీ వందశాతం విజయవంతమవుతుంది

### శ్రీవారి ఆశీస్సులు కోరానన్న తెలంగాణ మంత్రి ఈశ్వర్



**తిరుమల,అక్టోబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ దేశంలో వందశాతం విజయవంతం అవుతుందని, ప్రజలను మెప్పించే సామర్థ్యం ఉంటే, ఏ పార్టీ అయినా సక్సెస్ అవుతుందని తెలంగాణ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. టిఆర్ఎస్ పార్టీ స్థాపించినపుడు కూడా అనేక అనుమానాలు ఎదురయ్యాయని,అయితే కెసిఆర్ తన చాకచక్య పరిపాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని, దేశంలోని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అవకాశం ఇవ్వాలని ఏడుకొండల వెంకన్నను వేడుకున్నట్లు ఈశత్వర్ తెలిపారు. బిఆర్ఎస్‌ను దేశప్రజలు ఆదరిస్తే దేశానికి దిక్సూచిగా నిలుస్తుందన్నారు. రైతులకు 24గంటల విద్యుత్, రైతుబంధు, దళితబంధు అమలుచేస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఆదివారం ఉదయం తెలంగాణామంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబంతో కలసి తిరుమల ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. వెంకన్న దర్శనంతో మనసు ఎంతో సంతృప్తిగా ఉంటుందన్నారు.

## రాష్ట్రం మీదుగా నేడు పలు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్-యశ్వంతపూర్-సికింద్రాబాద్, పూర్ణా-తిరుమల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07151 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 10న సోమవారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి యశ్వంతపూర్‌కు మంగళవారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07152 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 11న మంగళవారం సాయంత్రం 5:00 గంటలకు యశ్వంతపూర్ నుంచి యబల్దేరి సికింద్రాబాద్‌కు బుధవారం ఉదయం 7:30 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్),అనంతపురం,ధర్మవరం, హిందూపురం, యలహంక, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. అలాగే మహారాష్ట్రలోని పూర్ణానుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07633 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10న సోమవారం రాత్రి 11:30 గంటలకు పూర్ణా నుంచి బయల్దేరి, మంగళవారం రాత్రి 10:10 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైలు పర్భనీ, గంగాఖేర్, పర్లి వైనాథ్, లాతూర్‌రోడ్, ఉద్గీర్, భల్కీ, బీదర్, జహీరాబాద్, వికారాబాద్, లింగంపల్లి, సికింద్రాబాద్, కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, మహబూబ్ నగర్, కడప, రాజంపేట, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది.

# పౌర్ణమి పూజలకు తరలి వచ్చిన భక్త జనం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం వేకువ జాము నుంచి భక్తులతో కిట కిటలాడింది. ఆదివారం మధ్యాహ్నం నుంచి రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకోవటానికి భక్తులు కిట కిటలాడారు. భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓవైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిటలాడింది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కడలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం ఒక్కరోజే సుమారు పాతిక వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం తిరుమలేశుని సన్నిధి నుంచి భక్త తండోపతండడాలుగా కదలిల వచ్చారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు, సూపరింటెండెంట్ అయ్యన్న, ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రాజు , వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.ఇక ఎప్పటి కప్పుడు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భక్తులకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు. వచ్చిన భక్తులు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఇఓకు సూచించారు.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**భక్తుల ఇక్కట్లు**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులను స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తు న్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఓ పోలీసు అధికారి ఇక్కడ దళారులను అదుపు చేసారు. భక్తులకు రక్షణ కల్పించుటకు చర్యలు తీసుకున్నారు. అయితే ఇక్కడ ఎవరికి తోచిన విధంగా వారు దోచు కోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రి కుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు. దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది.లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తు న్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. స్పీడ్ యుగంలో త్వర త్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించు కుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

# సమాజానికి దిశానిర్దేశం చేసిన మహర్షి వాల్మీకి

## ఘనంగా రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతి మహోత్సవంలో మంత్రి జయరాం




**కర్నూలు ,అక్టోబర్,9ప్రభాతవార్త బ్యూరో :** కర్నూలులో ఘనంగా రాష్ట్ర స్థాయి వాల్మీకి మహర్షి జయంతి మహోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరమని కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. కర్నూలు కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాల్మీకి మహర్షి జయంతోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరైన కార్మిక శాఖ మంత్రి వర్యులు గుమ్మనూరు జయరాంతో పాటు కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జెడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ మేయర్ బివై.రామయ్య, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసన సభ్యులు హఫీజ్ ఖాన్, వాల్మీకి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ రాజు, వాల్మీకి ఛైర్మన్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్రస్థాయి వాల్మీకి మహర్షి జయంతోత్సవాలను మన కర్నూలు జిల్లాలో జరుపుకోవడానికి ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు ఎటువంటి విలువను ఇవ్వాలనే చారితాత్మకమైన రామాయణాన్ని మనకు అందించిన మహాకవి వాల్మీకి మహర్షిని మనం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలన్నారు. రామాయణం రచించి పురాణ పురుషుడైన శ్రీ రాముని కుమారులైన లవకుశలకు విద్యాబుద్ధులు నేర్పించిన ఘనత వాల్మీకి మహర్షిదన్నారు. అదేవిధంగా మనం కూడా మన పిల్లలకు ఎన్నో విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానాలలో ఉంచడానికి కృషి చేయడం వలన భవిష్యత్తులో వాల్మీకి వారసులను మరెందరినో తయారు చేయాల్సిన బాధ్యత మన మీద ఎంతో ఉందన్నారు. అదేవిధంగా వాల్మీకి మహర్షి ద్వారా మనం ఎంతో నేర్చుకోవాల్సిందని వారిని ఆదర్శంగా తీసుకొని మనం మేధో మధనం ద్వారా మనం ఎంతో అభివృద్ధి చెందాల్సి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఇక్కడకు వచ్చిన ప్రజలందరికీవాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన ఒక గొప్ప కావ్యాన్ని మనకు అందించిన మహాకవి అని, బోయ అంటే భయం లేనివారు అని అన్నారు. వారు నమ్మితే ఎందాకైనా వస్తారని వారి కోసం పోరాడి వారి హక్కుల్ని సాధిస్తామన్నారు. అందుకుగాను మీకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. అందుకు మనం ఇప్పుడు ఐకమత్యంతో ముందుకు పోవాలన్నారు. ముందుగా చదువు మీద దృష్టి పెట్టడం వలన ఉన్నతంగా ఎదిగి సమాజానికి ఎంతో మేలు చేయాలన్నారు. సమాజ నిర్మాతలే బీసీలు అన్నారు. జీవన విధానం నేర్పించిన మహాకవి వాల్మీకి అని అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి జయంతికి విచ్చేసిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మానవ జీవన శైలి ఎలా ఉండాలో రామాయణ కావ్యం ద్వారా తెలిపిన ఒక మహాకవి వాల్మీకి మహర్షి గారిని, సమాజాన్ని ఏ విధంగా మార్చాలి అన్న రూపకర్త, ఏ విధంగా విద్యను అభ్యసించి ఆయన ఒక గొప్ప స్థానంలో ఈరోజు మనమందరం స్మరించుకుంటున్నామో అదేవిధంగా మీరు కూడా మీ పిల్లలకు విలువలతో కూడిన ఉన్నత విద్యను అందించి వారి ఉన్నత స్థాయికి మీరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఛైర్మన్ మధుసూదన్, వాల్మీకి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, గ్రంథాలయ ఛైర్మన్ సుభాష్ చంద్రబోస్, హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్, ఆర్డిఒ హరిప్రసాద్, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేశ్వరరావు, కుల సంఘాల నాయకులు, పులివెందుల కుబేర స్వామి, లక్ష్మన్న, జగ్గాపురం ఈరన్న, గడ్డం రామ కృష్ణ, వినోద్‌కుమార్,నాగేశ్వరినాయుడు, మురళీ కృష్ణ,పొగాకు రామచంద్ర, శ్రీనివాసులు నాయుడు, ఈశ్వరయ్య, రమణ, శేష సాయి, శ్రీనివాసులు, రామకృష్ణ, ప్రవీణ్, తదితరుల పాల్గొన్నారు.

# బెజవాడలో వ్యక్తి దారుణ హత్య

### పాత కక్షలతో కారుతో గుద్ది హత్య చేసిన వైనం

### పోలీసుల అదుపులో నిందితుడు?

### ఘటనలో నలుగురు పాల్గొన్నట్లు వెల్లడి


నిందితుడు చౌడేష్ (ఫైల్)

**విజయవాడ క్రైం,అక్టోబరు 9,ప్రభాతవార్త:** పాత కక్షల నేపథ్యంలో కారుతో ఢీ కొట్టి ఒక వ్యక్తిని హత్య చేసిన ఉదంతంపై మాచవరం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేశి సురేష్ అనే వ్యక్తిని పాత కక్షల నేపథ్యంలో చౌడేష్ అనే వ్యక్తిని రోడ్డు దాటుతుండగా శనివారం రాత్రి సుమారు 8 గంటలకు కారుతో ఢీ కొట్టాడు. కారు కొంత దూరం వరకు దేశి సురేష్ మృతదేహాన్ని లాక్కెళ్ళింది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం చౌడేష్ పోలీసు స్టేషన్‌లో లొంగిపోయినట్లు సమాచారం. పోలీసుల విచారణలో కారులో చౌడేష్‌త పాటు మరో ముగ్గురు ఉన్నట్లు అందరూ మద్యం సేవించినట్లు తెలిసింది. మద్యం మత్తులోనే కారు నడుపుతూ చౌడేష్,తన ప్రత్యర్థి అయిన సురేష్‌ను ఢీ కొట్టి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. హత్యకు వాడిన ఐ-20 కారును పోలీసులు సీజ్ చేశారు. మృతుడు సురేష్, నిందితుడు చౌడేష్‌లు ఇద్దరికి బ్యానర్లు కట్టే విషయంలో గతంలో వివాదం తలెత్తిందని,వివాదం నేపథ్యంలో చౌడేష్‌పై సురేష్ చేయి చేసుకున్నాడని,దీనిపై అప్పుడే పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. దానితో కక్ష పెంచుకున్న చౌడేష్ తన సహచరులతో కలిసి సురేష్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేటతెల్లమైంది. ఘటనపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# వికేంద్రీకరణే లక్ష్యం అంటున్న ప్రభుత్వం

## ఏకైక రాజధాని అమరావతే అంటున్న ఐకాసా


కేంద్రనిధులతో రాజధాని అమరావతిలో నిర్మించి ఉన్న ఏపీ హైకోర్టు

**సచివాలయం, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** వికేంద్రీకరణపై వెనక్కి తగ్గేది లేదంటున్న రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు ప్రకటనలు చేస్తుండగా ఏకైక రాజధాని అమరావతిని ఇంచె కూడా కదపలేరంటూ ఐకాసా తెలియజేస్తుంది. న్యాయస్థానాలు సైతం వికేంద్రీకరణకు సాంకేతిక ఇబ్బందులు ఉన్నాయంటూ ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది. ఐనప్పటికీ పరిపాలనా రాజధానిగా విశాఖకు తరలించితీరుతామని ప్రకటనలు అధికార పార్టీ నుంచి వెల్లువెత్తుతున్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతుల సమస్యలు పరిష్కరించకుండా రాజధాని తరలించడం అసాధ్యమని న్యాయస్థానాలు తీర్పు ఇచ్చాయని ఐకాసా సభ్యులు వివరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్ర రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించామని రాజధానిలోనే పరిపాలనా భవనాలు, న్యాయస్థానాలు, శాసనసభ ఉండాలని ఇప్పటికే స్పష్టం చేసిన విషయం విదితమే. రాష్ట్ర రాజధాని నిర్ణయం అధికార ప్రభుత్వానికి ఒక పక్క ప్రకటనలు చేస్తూనే ఎక్కడైతే ప్రభుత్వ భవనాలు శాశ్వతంగా నిర్మించారో అక్కడి నుంచి కదిలించడం సరికాదని మరో పక్క కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వడంతో అటు అధికార పక్షం ఇటు ప్రతిపక్ష పార్టీలు ఎవరికి తోచిన రీతిలో వారు ప్రకటనలు చేస్తున్నారు. న్యాయస్థానం పరిధిలో రాష్ట్ర రాజధాని నిర్ణయం నలుగుతుండడంతో ఆంధ్రప్రదేశ్ రాజధానిపై స్పష్టత లేక గందరగోళం నెలకొంది. దీంతో వికేంద్రీకరణ, ఒకే రాజధానిగా కొనసాగింపా అనే విషయంపై స్పష్టత వచ్చే వరకు ఇష్టానురాజ్యంగా ప్రకటనలు చేసి ప్రజలను గందరగోళంలోకి నెట్టొద్దని ప్రజానికం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### మునుగోడు ఉపఎన్నిక వేళ

# హైదరాబాద్‌లో హవాలారాయుళ్ల అరెస్టు

**రెండున్నర కోట్ల రూపాయల జప్తు**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా వేడి పుట్టిస్తున్న మునుగోడు ఉపఎన్నికల వేళ హైదరాబాద్‌లో ముగ్గురు హవాలారాయుళ్లు పట్టుబడ్డా రు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి రెండు కోట్ల 50 లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. శనివారం అర్ధరాత్రి సమయంలో జూబ్లీహిల్స్ ప్రాంతంలో నలుగురు వ్యక్తులు ఒక కారు, మరో మోటార్ సైకిల్‌పై భారీగా నగదుతో వెళుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించారు. అయితే పో లీసులు తమను వెంబడిస్తున్న విషయాన్ని గ్రహించిన హవాలారాయుళ్లలో ఒకతను కారులో పారిపోగా మోటార్‌సైకిల్‌పై వెళుతున్న ముగ్గురు వ్యక్తులు దొరికిపోయారు. వీరి వద్ద రెండు కోట్ల 50 లక్షల రూపాయలు వుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు మోటార్ సైకిల్‌ను కూడా జప్తు చేశారు. ఈ నగదు గురించి పట్టు బడ్డ వ్యక్తులు సరైన సమాధానం ఇవ్వలేక పోయారు. ఇదే సమయంలో నగదుకు సంబంధించిన రసీదులు, ఇతర వివరాలు చెప్పలేక పోయారు. పట్టుబడ్డ వ్యక్తుల్లో బచ్చురాం (45) హైదరా బాద్‌లోని కూకటపల్లి వాసి కాగా అశోక్ సింగ్ (30), ఈశ్వర్‌లాల్ (56) గుజరాత్‌కు చెందిన వారు. వీరు ఈ నగదును బేగంబజార్‌లోని గుజరా త్‌కు చెందిన లలిత్ అనే వ్యక్తికి ఇచ్చేందుకు వెళుతుండగా పట్టుబడ్డారు. కాగా ఈ కేసులో కీలకంగా వున్న లలిత్ కూడా పోలీసులకు దొరకకుండా పారిపోయాడు. లలిత్‌తో పాటు కారుతో సహా పారిపోయిన మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అప్పగించారు. శుక్రవారం రాత్రి పాత బస్తీలో కొందరు వ్యక్తుల నుంచి టాస్క్‌ఫోర్స్ పోలీసులు 79 లక్షల రూపాయల నగదును జప్తు చేసిన ఘటన మరు వక ముందే శనివారం రాత్రి జూబ్లీహిల్స్‌లో ఏకంగా రెండున్నర కోట్ల రూపాయలు పట్టుబడడం గమనార్హం. మునుగోడు ఉప ఎన్నికల వేళ పలుచోట్ల భారీగా నగదు పట్టుబడుతుండడంతో శనివారంరాత్రి జూబ్లీహిల్స్‌లో పట్టుబడ్డ డబ్బులు మునుగోడు ఎన్నికల్లో పాల్గొంటున్న అభ్యర్థుల తరపున ఖర్చు చేసేందుకు తరలిస్తున్నారా..? అనే కోణంలోనూ పోలీసులు విచారిస్తున్నారు.

## ఎంఐఎం ఆధ్వర్యంలో దారుసలాంలో బహిరంగ సభ

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 9, ప్రభాతవార్త :** మిలాద్-ఉన్-నబీ సందర్భంగా శనివారం రాత్రి ఎంఐఎం ఆధ్వర్యంలో దారుసలాంలోని ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యాలయంలో బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ మాటా ్లడుతూ మైనార్టీలు తమ హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఎంఐఎం శాసన సభ్యులు సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి,ముంతాజ్ అహ్మద్ ఖాన్, జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ అమీనుల్ హసన్ జాఫ్రీ, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తనయుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ, ముస్లిం మత ప్రముఖులు డాక్టర్ సయ్యద్ షాబుద్దీన్, ముఫ్తీ నిజామియా,నిజాముద్దీన్‌తో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఉచిత నీట్ కోచింగ్

## శిక్షణ ఇవ్వనున్న పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను ఉచితంగా ఇవ్వనున్నారు. వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు ఉచితంగా నీట్ లాంగ్‌టర్మ్ కోచింగ్‌ను ఇవ్వనున్నట్టు పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వివరాలను పొలాస విశ్వనాథం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ డెరక్టర్ పొలాస మూర్తి ఆదివారం మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ డైరక్టర్లు పొలాస రమ, పరమేశ్వర్, వీణ, సభ్యులు రేఖ, అడ్వాన్స్‌డ్ బ్లాక్ బోర్డు డైరక్టర్ పి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విదయను అభ్యసించేందుకు ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు. ఈ ఏడాది నీట్ యూజీ-2023కి సన్నద్ధమవుతున్న వారిలో ప్రతిభావంతులైన పేద విద్యార్థుల్లో 25 మందికి అడ్వాన్స్‌డ్ బ్లాక్ బోర్డు (ఏబీబీ) అకాడమీలో ఉచితంగా లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇస్తామన్నారు. ఈ అకాడమీలో గత ఏడాది కోచింగ్ తీసుకున్న విద్యార్థుల్లో 50 మంది మెడికల్ సీట్లు సాధించినట్టు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నీట్ యూజీ-2022లో ఎస్సీలు 300 మార్కులు, ఎస్టీలు, బీసీలు, ఈడబ్ల్యూఎస్‌తోపాటు మైనారిటీలు 350 స్కోర్ సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు.

## వాటర్ చెక్ డ్యాంలో పడి ఇద్దరు గల్లంతు

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), అక్టోబరు 9, ప్రభాతవార్త :** అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం బార్కాస్ షాహిన్‌నగర్‌కు చెందిన నలుగురు యువకులు ఆదివారం సాయం త్రం


చెక్ డ్యాంలో గల్లంతయిన సుర్ఫియాన్, వసి (ఫైల్)

పెద్ద అంబర్‌పేట ఔటర్ రింగు రోడ్డు వద్ద ఉన్న చెక్ డ్యాంవద్దకు వచ్చారు. తరచుగా చెక్‌డ్యాం వద్ద ప్రమాదాలు జరుగుతుండడంతో పోలీసులు చెక్‌డ్యాం వైపు దారిని ఆపివేసి పోలీసులు గస్తీ నిర్వహి స్తున్నారు. కాగా నలుగురు యువకులు చెక్ డ్యాం అవతలివైపు నుండి ఉన్న మరో దారిగుండా వచ్చి నీటి వద్ద ఆడుతున్న సమయంలో ఇద్దరు యువకులు సుర్ఫియాన్ (16), వసీ (17) నీటిలో మునిగిపోయారు. మరో ఇద్దరు ఒడ్డున నిలుచు న్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చెక్ డ్యాంలో ఇద్దరు యువకులు గల్లంతయినట్లు తెలుసుకుని గజ ఈతగాళ్లను దింపి రెస్క్యూ నిర్వహించనప్పటికీ ఆచూకి లభ్యం కాలేదు. దీంతో చీకటి పడడంతో పోలీసులు రెస్క్యూను ఆపివేసారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.

# వీరసావర్కర్‌పై రాహుల్ మాటల్లో తప్పు లేదు

**కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వీర సావర్కర్‌పై మాట్లాడిన దాంట్లో తప్పులేదని ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్య సాధనలో నెహ్రూ, గాంధీ జైలుకు వెళ్లారన్నారు. ఇందిరాగాంధీ సైతం జైలు జీవితం గడిపారన్నారు. రాహుల్‌గాంధీ నిజం చెప్పారని అన్నారు. ఆర్ఎస్ఎస్ బ్రిటీష్‌కి ఏజెంట్‌గా ఉందని అనేక పుస్తకాలలో రాశారన్నారు. వీరసావర్కర్ కూడా అంటే అన్నారు. అభియోగం కాదు, రాహుల్‌గాంధీ చెప్పింది నిజం అన్నారు. గాంధీని చంపిది కూడా ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ గాడ్సేకదా అంటూ ప్రశ్నించారు. గాడ్సేని పొగిడిన బిజెపి నేతలది తప్పు అని ఎందుకు చెప్పలేదన్నారు. గాడ్సేని సమర్థించే బిజెపి ఏం చెప్తుందని ప్రశ్నించారు. సావర్కర్ మీద చెప్పిది తప్పేం లేదన్నారు. రాహుల్‌గాంధీ ఫోటోను చెప్పులతో కొట్టాలంటూ కర్నాటక బిజెపి చెప్పిందని, మా వద్ద చెప్పులు లేవా అంటూప్రశ్నించారు. దేవుళ్ల పేరు, హిందూ అని రాజకీయంగా బతకడం తప్పితే బిజెపికి ఏం తెలుసునన్నారు. మీరు రాహుల్‌గాంధీ మా చెప్పులు వేస్తే మోడి, అమిత్ షాల మీద చెప్పులు పడతాయన్నారు.

# సురేష్ షెట్కార్ వర్సెస్ సంజీవరెడ్డి

### నారాయణఖేడ్‌లో ఓటమికి కారణం నువ్వంటే నువ్వే

### భారత్ జోడో యాత్ర ఏర్పాట్ల సమీక్షలో నేతల మధ్య వాగ్వాదం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ఏర్పాట్లపై నగరంలో కాంగ్రెస్ నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మెదక్, సంగారెడ్డి పార్లమెంటు నియోజకవర్గ నేతలు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి సురేష్ షెడ్కర్, సంజీవరెడ్డి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. ఓటమికి నువ్వంటే నువ్వే అంటూ నేతలు దూషణలు చేసుకున్నారు. ఆదివారం నగరంలో ఒక ప్రైవేటు హోటల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో భారత్ జోడో యాత్రకు సంబంధించి ముఖ్యనేతలు హాజరు అయ్యారు. ఈ క్రమంలోనే మాజీ ఎంపి సురేష్ సెట్కార్, సంజీవరెడ్డిల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది. నారాయణఖేడ్‌లో కాంగ్రెస్ ఓటిమికి మీరంటే మీరు అంటూ ఒకరికొకరు దూషించుకున్నారు. ఈ క్రమంలో సమావేశం మొత్తం రసాబసాగా మారింది. ఇద్దరు నేతలు మధ్య వాగ్వాదం తీవ్రస్థాయికి చేరడంతో ఏఐసిసి కార్యదర్శి నదీమ్‌జావిద్, దామోదర రాజనర్సింహలు జోక్యం చేసుకుని, ఇద్దరికి సర్దిచెప్పారు. దీంతో వివాదం సద్దుమణిగింది. మీడియా ప్రతినిధులు ఉన్నారని, ఎవైనా ఉంటే బయట చూసుకుందామంటూ దామోదర రాజనర్సింహచెప్పడంతో వివాదం చోటు సద్దుమణిగింది.

## ఎంపిల పార్టీ మార్పు పేరిట మంత్రి కెటిఆర్ ప్రకటన.. రాజకీయ జిమ్మిక్కు

**ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణాలో ఇద్దరు కాంగ్రెస్ ఎంపిలు పార్టీ మారుతున్నట్లు మంత్రి కె.తారకరామారావు చేసిన ప్రకటన ఒక రాజకీయ జిమ్మిక్కు అంటూ భువనగిరి ఎంపి, టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ లబ్ధి పొందాలని చూడటం హుందా రాజకీ యం అనిపించుకోదన్నారు. మా ఐక్యతకు భారత్ జోడో యాత్ర నిదర్శనం అంటూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ట్వీట్ చేశారు.

## క్రిమిసంహారకమందు క్లోరోపైరీఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మెస్సర్స్ పిఆర్ ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌పై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయం తీసుకుంది. బ్యాచ్ నెంబర్ సిఎల్ఎస్2కె2101 అనే ఈ క్రిమిసంహారిక పురుగు మందు రాజేంద్రనగర్ పరీక్షా కేంద్రంలో నాసిరకంగా తేలిందని గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బ్యాచ్‌కు చెందిన క్లోరోఫైరీఫాస్‌ను విక్రయించడం, నిల్వ చేయడాన్ని నిలిపివేసినట్లు వెల్లడించారు. ఈ విషయాన్ని రైతులు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

# విడియో మార్ఫింగ్‌తో మునుగోడు ప్రజలను ఏమార్చలేరు

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** రాజకీయ నైతికతకు కట్టుబడి రాజీనామా చేసి బిజెపిలో చేరిన రాజగోపాల్‌రెడ్డిని బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండి పడ్డారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడులో టిఆర్ఎస్ ఓటమని ఖాయమని తెలిసాక కెసిఆర్ జిత్తుల మారివేశాలు వేస్తున్నారన్నారు. వీడియో మార్ఫింగ్‌తో మునుగోడు ప్రజలను ఏమార్చలేరన్నారు. రాజగోపాల్‌రెడ్డి అనని మాటలను అన్నట్లుగా వీడియోలను మార్ఫింగ్ చేసి ఆయన మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆ మార్ఫింగ్ వీడియోలతో ఎన్నికల సంఘాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపిలోకి రాక ముందు నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాని నరేంద్రమోడి పథకాలను సమర్ధించారన్నారు. బిజెపిలో చేరడానికి కాంట్రాక్టులకు, కాంట్రాక్టు పనులకు సంబంధం లేదని ఎప్పుడో చెప్పారన్నారు. టిఆర్ఎస్ నుంచి వందల కోట్ల రూపాయలను మునుగోడులతో ఖర్చు పెట్టబోతుందన్నారు. దాని నుంచి ఎన్నికల కమిషన్ దృష్టిని మరల్చేందుకు కుట్రలో భాగంగా రాజగోపాల్‌రెడ్డి మీద తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ చేస్తున్న ఈ ప్రయత్నాలను చూస్తుంటే వారిలోని ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. టిఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా మునుగోడులో బిజెపి గెలువడం ఖాయం అన్నారు.

## పోలీసు పహారాలో సాగిన మిలాదున్ నబీ వేడుకలు

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ముస్లింలు జరుపుకునే మిలాదున్ నబీ వేడుకలు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా భారీ పోలీసు పహారా మధ్య ప్రశాంతంగా ముగిసింది.

# దారుణ హత్య

>> ఈ ఘటన తెలుసుకున్న అనంతపురం రేంజ్ డిఐజి రవికుమార్ సీరియస్‌గా పరిగణిస్తూ సిఐ జిటి నాయుడు, ఎస్ఐ కరీంను విఆర్‌కు పంపుతున్నట్లు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. విచారణ అధికారిగా టూటౌన్ సిఐ వెంకటేశ్వర్లును నియమించారు. హత్య జరిగిన చోట క్లూస్ టీం రంగంలోకి దిగి పలు ఆధారాలు సేకరించినట్లు తెలిసింది. నాలుగు ప్రత్యేక పోలీసు బృందాలను ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు తీసుకున్నామని ఇన్‌చార్జ్ డిఎస్‌పి రమాకాంత్ తెలిపారు. కాగా ఆదివారం ఉదయం రాము మృతదేహానికి పోస్టుమార్టం అయిన అనంతరం 9 గంటల సమయంలో స్వగ్రామానికి తరలిస్తూ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో వైఎస్సార్సీ కార్యకర్తలు రాస్తారోకోకు దిగారు. ఘటనకు కారణమైన దోషులను వెంటనే పట్టుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్కడి నుండి స్వగ్రామానికి తరలించి ఇంటి వద్ద మృతదేహాన్ని వుంచారు.

రాము సోదరి కెనడా నుండి రావాల్సి వుండడంతో సోమవారం అంత్యక్రియలు చేయనున్నారు. సత్యసాయి జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు, పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి మాధవ్, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, సరిహద్దు కర్నాటకలోని గౌరిబిదనూరు ఎమ్మెల్యే శివశంకర్‌రెడ్డి, పెనుకొండ నాయకురాలు, మృతుడు రాముకు వరుసకు వదిన అయిన గంగుల భానుమతి, ఏపి ఆగ్రోస్‌చైర్మన్ నవీన్‌నిశ్చల్, సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, ఏపి రెడ్డి సంఘం అధ్యక్షులు నరేష్‌కుమార్‌రెడ్డి, తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. శంకర్‌నారాయణ తదితరులు మాట్లాడుతూ హత్య వెనుక ఎంతటి వారు వున్నా ప్రభుత్వం ఉపేక్షించబోదని సూత్రదారులు, పాత్రదారులను పట్టుకుని కఠినంగా శిక్షపడేటట్లు చేస్తుందన్నారు. మృతదేహాన్ని సందర్శించేందుకు నాయకులు గ్రామంలోకి వచ్చినప్పుడు భారీ సంఖ్యలో వున్న మహిళలు, స్థానికులు, రాము వర్గీయులు, కార్యకర్తలు నాయకులకు అడ్డు తగిలారు.

ఎంఎల్‌సి ఇక్బాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాము మాతృమూర్తి నారాణయమ్మను ఫోన్‌లో పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం అండగా వుంటుందని సిఎం చెప్పినట్లు తెసింది. అయితే ఫోన్‌లో నారాయణమ్మ స్పందిస్తూ హిందూపురం ప్రాంతంలో వైసిపి జెండా పట్టిన మొట్టమొదటి వాడు నా కుమారుడిని హత్య చేశారని ఎక్కడి నుండో ఇక్కడికి పంపిన ఆ వ్యక్తి ఇందుకు కారణమని పేర్లతో సహా సిఎంతో ఆమె ఆక్రోశంతో మాట్లాడినట్లు తెలిసింది. ఇదిలా వుండగా హత్య కేసులో ఆరుగురిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఎంఎల్‌సి పిఎ గోపితో పాటు రవి, వరుణ్, నాగుడు, మురళి, నంజుండరెడ్డి పేర్లు వున్నాయి. వీరిలో ముగ్గురిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సుమారు రెండున్నర దశాబ్దాల క్రితం హిందూపురం నియోజకవర్గంలో పరిగి మండలంలోని శాసనకోట గ్రామంలో టిడిపి, కాంగ్రెస్ పార్టీల మధ్య మారణహోమం జరిగింది. సొంత బంధువులు అయినప్పటికి రెండు పార్టీల్లో వున్న నరసింహారెడ్డి, సంజీవరెడ్డి, అంగడి నరసింహారెడ్డిలు దారుణహత్యలకు గురికావడం జరిగింది.

హిందూపురం ప్రాంతంలో ఆనాడు రక్తచరిత్ర సంఘటన జరగగా మరోసారి ఇలాంటి సభ్యసమాజం తలదించుకునేలా నీచమైన దారుణ సంఘటన రాము హత్య అని చెప్పవచ్చు. పోలీసుల నిర్లక్ష్యం, పరోక్ష సహకారంతో హత్య జరిగిందని వైసిపిలో అసమ్మతినాయకులు, మృతుని కుటుంబీకులు తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. రాష్ట్రంలోనే తీవ్ర కలకలం రేపిన ఘటనకు అసలు కారణం రాజకీయ విభేదాలేనా లేక మరే ఇతర కారణాలు కూడా వున్నాయా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా హిందూపురం పట్టణం, చౌళూరు గ్రామంలో అదనపు పోలీసు బలగాలను మొహరించి కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# భారత్ జోడో..

>> చేశానని, 2009లో సోనియి గాంధీ సూచనల మేరకు లోక్‌సభ ఎన్నికలో పోటీ చేసానన్నారు. సోనియా, రాహుల్,ప్రియాంక గాంధీలు ఎఐసిసి అధ్యక్షులుగా ఉండటానికి నిరాకరించడంతో ఎన్నిక అనివార్యమైందాని, అధ్యక్ష స్థానంలో గాంధీ కుటుంబ వ్యక్తులు లేకపోవడం బాధాకరమన్నారు. అందని సూచనల మేరకు అధ్యక్ష స్థానానికి అభ్యర్థిగా నిలిచానని, ఎపి నుండి వచ్చిన వాళ్లు దేశాన్ని నిర్దేశం చేశారన్నారు. బిజెపీ, ఆర్సెస్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడే బలం తనకివ్వాలని కోరుతున్నానని, ఉదయపూర్ డిక్లరేషన్ అమలు చేస్తానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 50 శాతం సీట్లను 50 ఏళ్ల లోపు వారికే ఇస్తామని, యువతను ప్రోత్సహిస్తానన్నారు. రూపాయి మారకం విలువ దారుణంగా పడిపోయిందని, కుల,మతాల వారీగా బిజెఓపి దేశాన్ని విభజిస్తోందని విమర్శించారు. భారత్ తోడో యాత్ర అని విమర్శలు చేయడం సరికాదని,మతోన్మాద శక్తుల నుండి దేశాన్ని కాపాడేందుకే రాహుల్ గాంధీ యాత్ర చేపట్టారన్నారు. దేశం కోసం బిజెపీ,ఆరెస్సెస్ నేతలు ఏమైనా బలిదానాలు చేయలేదని, ఇందిరా,రాజీవ్ వంటి వారు దేశం కోసం ప్రాణ త్యాగం చేశారనే విషయాన్ని ప్రజలు కూడ తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎపిసిసి తరపున శైలజానాథ్,కెవిపిలు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.




# సిరీస్ సమంచేసిన భారత్

## దక్షిణాఫ్రికాపై ఏడు వికెట్ల తేడాతో విక్టరీ
## విజేతను తేల్చనున్న ఢిల్లీ మూడోమ్యాచ్

**రాంచి:** దక్షిణాఫ్రికాతో భారత్ తలపడుతున్న మూడు వన్డేల సిరీస్‌లో రెండో వన్డేలో భారత్ రాంచి మ్యాచ్‌లో సులువుగా నెగ్గింది. దీనితో సిరీస్‌ను సమంచేసినట్లయింది. సిరీస్‌లో నిలిచేందుకు తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా బ్యాటింగ్‌ను శ్రేయస్ అయ్యర్, ఇషాన్‌కిషన్‌లు చెలరేగిపోయి ఆడటంతో విజయం సులువయింది. దీనితో రెండో వన్డేలో భారత్ ఏడు వికెట్లు తేడాతో దక్షిణాఫ్రికాపై ఘనవిజయం సాధించింది. కష్టమైన పిచ్‌పై 279 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 45.5 ఓవర్లలో మూడు వికెట్లు నష్టానికి 282 పరుగులుచేసి గెలిచింది. శ్రేయస్ అయ్యర్ 111 బంతుల్లో 113 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. 15 ఫోర్లు చేసాడు. ఇషాన్‌కిషన్ 84 బంతుల్లో 93 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు, ఏడుసిక్సర్లు బాదాడు అయితే తృటిలో శతకం మిస్ అయ్యాడు. ఇపుడు మూడు మ్యాచ్ల సిరీస్ 1:1తో సమం అయింది. ఇక సిరీస్ విజేతను ఢిల్లీలోజరిగే మూడో మ్యాచ్ తేల్చాల్సి ఉంది. ఈ మ్యాచ్ 11వ తేదీ జరుగుతుంది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా టీమ్ ఏడు వికెట్లు నష్టానికి 278 పరుగులుచేసింది.

ఆ టీమ్‌లో మార్‌క్రమ్ 89 బంతుల్లో ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో 79 పరుగులుచేసాడు. హెండ్రిక్స్ 89 బంతుల్లో 79 పరుగులు చేసాడు. ఇద్దరూ అర్ధసెంచరీలు నమోదుచేసారు. మూడో వికెట్‌కి 129 పరుగులు భాగస్వామ్యం సాధించారు. చివరిలో డేవిడ్‌మిల్లర్ 35 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో మహ్మద్‌సిరాజ్‌మూడు వికెట్లు, వాషింగ్టన్ సుందర్, షబాజ్ అహ్మద్, కుల్దీప్‌యాదవ్, శార్దూల్‌ఠాకూర్‌లు తలోవికెట్‌తీసారు. ఇక లక్ష్యఛేదనలో టీమిండియా సభ్యులు శుభమన్‌గిల్ 28, శిఖర్‌ధావన్ 13 తక్కువస్కోరుకే పెవిలియన్‌కు చేరారు.

మూడోవికెట్‌కి ఇషాన్‌కిషన్‌తో కలిసి 161 పరుగుల భాగస్వామ్యం చేసిన శ్రేయస్ అయ్యర్ వన్డేకెరీర్‌లో రెండోసెంచరీ నమోదుచేసాడు. టీమ్‌స్కోరు 209వద్ద ఇషాన్‌కిషన్ సెంచరీ ముంగిట ఔట్ అయిపోగా చివరిలో సంజుశాంసన్ 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. 36 బంతుల్లో ఒకబౌండరీ, ఒక సిక్సర్‌సాధించి గెలుపు లాంఛనాన్ని 45.5 ఓవర్లలో చివరిగా శ్రేయస్ అయ్యర్ తన బౌండరీతో పూర్తిచేసాడు.

# బౌలర్‌క్యాచ్‌కు అడ్డుతగిలిన బ్యాటర్



## మాథ్యూవేడ్ వైఖరిపై ఇంగ్లండ్ అక్కసు

**పెర్త్:** ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌మధ్య ఆదివార ంజరిగిన తొలి టి20 మ్యాచ్‌లో వివాదం రాజుకుంది. మొదట బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ టీమ్ ఆరువికెట్ల నష్టానికి 208 పరుగులుచేసింది. అనంతరం లక్ష్యఛేదనలో ఆసీస్ తొమ్మిది వికెట్ల నష్టానికి 200 పరుగులుమాత్రమేచేసపింది. దాంతో ఇంగ్లండ్ 9 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియా విజయానికి 24 బంతుల్లో 40 పరుగులు అవసరమైన దశలో మాథ్యూవేడ్ వ్యవహరించిన తీరు వివాదాస్పదం అయింది. ఇన్నింగ్స్ 17వ ఓవర్‌వేసిన మార్క్‌వుడ్‌బౌలింగ్‌లో మడోబంతిని మాథ్యూవేడ్ పుల్‌చేసేందుకు యత్నించాడు. బ్యాట్ టాప్ ఎడ్జ్ తాకిన బంతి అనంతరం ఆతని హెల్మెట్‌ని తాకి గాల్లోకి లేచింది. దాంతో బంతి గమనాన్ని పట్టించుకోనిమాథ్యూవేడ్ సింగిల్ కోసంముందుకు పరుగెత్తాడు. కానీ నాన్‌స్ట్రైక్ ఎండ్‌లో ఉన్న డేవిడ్‌వార్నర్ బంతి అక్కడే ఉందని హెచ్చరించడంతో పిచ్‌మధ్యలోనుంచి మళ్లీ మాథ్యూవేడ్ వెనక్కివచ్చేసాడు. గాల్లోకి లేచిన బంతిని క్యాచ్‌గా అందుకునేందుకు బౌలర్ మార్క్‌వుడ్ పరుగుతెత్తుకుంటూ స్ట్రైక్ ఎండ్‌వైపు రాగానే అదేసమయంలోమాథ్యూవేడ్‌కూడా క్రీజులోకి వచ్చేందుకు వెనక్కితిరిగాడు. ఈక్రమంలో మాథ్యూవేడ్‌చేయి మార్క్‌వుడ్‌కు తగిలింది. మార్క్‌వుడ్‌వేగంగా క్యాచ్‌కోసం ముందుకురాలేకపోయాడు. మాథ్యూవేడ్‌మాత్రం క్రీజులోకిరాగా క్యాచ్‌నేలపాలైంది. దాంతో క్యాచ్‌నిచేజార్చేందుకు మాథ్యూవేడ్ మార్క్‌వుడ్‌కి అడ్డుగా వచ్చాడని ఇంగ్లండ్‌టీమ్ ఆతడిపై ఫిర్యాదుచేసింది. అయితే థర్డ్ అంపైర్ పరిశీలనలో మాథ్యూవేడ్ ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని తేల్చాడు. అయినా ఇంగ్లండ్‌టీమ్ అసంతృప్తిని వెళ్లగక్కింది.

# డేనియల్‌బౌలింగ్‌లో ఎగిరిపడిన బెన్‌స్టోక్స్



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కు ముందు ఇంగ్లండ్‌స్టార్ ఆల్‌రౌండర్ బెన్‌స్టోక్స్‌కి పెద్దప్రమా దం తప్పింది. పెర్త్ వేదికగా ఆసీస్‌తో ఆదివారం జరిగినమొదటి మ్యాచ్‌లో రివర్స్ స్వీప్ ఆడబోయి బెన్‌స్టోక్స్ బంతిని కనెక్ట్‌చేయడంలో విఫలం అయ్యాడు. దాంతో బంతినేరుగా ఆతని శరీరంపైకి దూసుకువచ్చింది. బంతి తగిలిన తీరుకి క్రీజులో బెన్‌స్టోక్స్ ఎగిరి కిందపడ్డాడు. మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 14వ ఓవర్‌వేసిన ఫాస్ట్‌బౌలర్ డేనియల్‌శామ్స్ మొదటి బంతిని స్లోడెలివరీరూపంలో సంధించాడు. దాంతో ఆబంతిని మిడాన్‌దిశగా హిట్‌చేసిన బెన్‌స్టోక్స్ రెండుపరుగులుచేసాడు. తర్వాత బంతిని కూడా స్లోడెలివరీరూపంలో విసురుతాడని ఊహించిన స్టోక్స్ రివర్స్ స్వీప్‌షాట్ ఆడబోయాడు. కాని డేనియల్‌శామ్స్ బంతివేగం పెంచి గుడ్‌లెంగ్త్‌రూపంలో సంధించాడు. బంతిని కాస్తలోపలికి టర్న్‌చేసాడు. దాంతో బెన్‌స్టోక్స్ బంతినికనెక్ట్‌చేయలేకపోయాడు. దీనితో బంతిస్టోక్స్ పైకి దూసుకువెళ్లి ఆతనిహెల్మెట్‌కిందభాగంలో తగిలింది. తప్పించుకునేందుకు యత్నించినా లాభంలేకపోయింది. బంతితగిలిన తీరుకు స్టోక్స్ గాల్లోనే ఓరౌండ్‌వేసి కిందపడ్డాడు. ఇంగ్లండ్ ఫిజియో మైదానంలోకి వెళ్లి బెన్‌స్టోక్స్ గాయం పరిశీలించాడు. కొద్దిసేపటికే బెన్‌స్టోక్స్ మళ్లీ బ్యాటింగ్‌ని కొనసాగించినా 9పరుగులతో నిమిషాల్లోనే ఔట్ అయ్యాడు.



# వెంటాడుతున్న ఊర్వశి

## టి20 ప్రపంచకప్‌మ్యాచ్‌లుచూస్తానని ఆసీస్‌కు పయనం

**ముంబయి:** టి20 ప్రపంచకప్‌కోసం టీమిండియా ఇటీవలే ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లింది. ఆసీస్‌గడ్డపై ఆటగాళ్లప్రాక్టీస్‌కూడా ప్రారంభించారు. బాలివుడ్‌నటి ఊర్వశి రౌతేలా ఈ మ్యాచ్‌లోకోసం ఇపుడు ఆస్ట్రేలియా వెళ్లింది. తాను విమానంలో వెళ్లే ఫోటోను దిగిన ఫోటోను ఇన్‌స్టాలోపోస్టుచేసింది. నామనసుమాట విన్నాను. ఆస్ట్రేలియా బయలుదేరాను అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఆమె పంత్‌కోసమే ఆస్ట్రేలియా వెళ్లిందని ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. నువ్వెక్కడుంటే నేనక్కడుంటా అన్నట్టుగా పంత్‌నువెతుక్కుంటూ మరీ ఆసీస్‌వెళ్లిన నటిని రిషబ్‌ఫ్యాన్స్ ట్రోల్‌చేస్తున్నారు. కొంతకాలంగా ఈజోడీ సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్ అయ్యారు. మిస్టర్ ఆర్పీ నాకోసం పదిగంటలపాటు హోటల్ లాబీలో వెయిట్‌చేసాడు. తాను షూటింగ్‌నుంచి వచ్చి నిద్రపోయానని, 17 మిస్డ్‌కాల్స్ ఆర్పీవే ఉన్నాయని, నాకు బాధ అనిపించిందని పోస్టులు కూడా పెట్టింది. మరోసారి ముంబైలో కలుస్తానని చెప్పానని అలాగే కలిశామని రౌతేలా ఒక ఇంటర్వ్యూలోకూడా చెప్పింది. దీనిపై పంత్‌కూడా సీరియస్ అయ్యాడు. పాపులారిటీకోసం హెడ్‌లైన్లలో నిలిచేందుకు ఇలా అలవోకగా అబద్దాలు ఆడతారని, నన్ను వదిలేయ్ అక్క నీకో దండం అంటూ ఇన్‌స్టాస్టోరీ పోస్టుచేసాడు. తర్వాత ఇద్దరూసైలెంట్‌అయ్యారు. కానీ కథ అక్కడితోముగియలేదు. ఆసియాకప్‌లో కూడా ఊర్వశి మ్యాచ్‌లకోసం దుబాయ్‌వెళ్లింది. దీనితోమరోసారి వీరిద్దరిపైనా సోషల్‌మీడియాలో రచ్చలాంటి చర్చజరిగింది. భయ్యాను దీదీ వదలడంలేదని ఒక నెటిజన్ స్పందిస్తే పంత్ ఏకాగ్రతను దెబ్బతీసేందుకు రౌతేలా ఆసీస్‌కు వెళుతుందా అని మరొకరు ప్రశ్నించారు. పబ్లిసిటీకోసమే ఊర్వశి పంత్‌వెనుక పడుతోందన్న ట్రోలింగ్స్ ఎక్కువపెరిగాయి.

# చెలరేగిన బట్లర్,హేల్స్

## తొలిమ్యాచ్‌లో ఆసీస్‌పై ఇంగ్లండ్ గెలుపు

**పెర్త్:** టి20 ప్రపంచకప్‌కు ముందు మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడేందుకు ఆస్ట్రేలియాలోపర్యటిస్తున్న ఇంగ్లండ్‌జట్టుకు మంచి సక్సెస్ వచ్చింది. ఆతిథ్యజట్టుతో ఆదివారం జరిగిన తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 పరుగులతేడాతో విజయం సాధించింది. చివరినిమిషంవరకూ ఉత్కంఠభరితంగా సాగిన ఈమ్యాచ్‌లో భారీ స్కోరుచేసిన ఇంగ్లండ్ ఎట్టకేలకు గెలిచింది. టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్‌జట్టులో ఓపెనర్లు జోస్ బట్లర్ 32 బంతుల్లో 68 పరుగులుచేసాడు. ఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లుసాధించాడు. అలెక్స్ హేల్స్ 51 బంతుల్లో 84 పరుగులుచేసాడు. 12ఫోర్లు, మూడు సిక్స్‌లు చేసి ఇద్దరూ చెలరేగిపోయారు. నిర్ణీత ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 208 పరుగుల భారీస్కోరుచేసింది. ఇద్దరూ తొలివికెట్‌కు 11.2 ఓవర్లలో 132పరుగులుజోడించగా తర్వాతవచ్చిన బ్యాటర్లు విఫలం అయ్యారు. చివరిలో క్రిస్‌వోక్స్ ఐదు బంతుల్లో 13పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఇంగ్లండ్‌స్కోరు 200దాటేసింది. ఆసీస్‌బౌలర్లలో స్వెప్సన్‌మూడు, కేన్‌రిచర్డ్‌సన్ డేనియల్‌సామ్స్, స్టోయినిస్ తలోవికెట్ తీసారు. లక్ష్యఛేదనకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా తొలినుంచేప్రత్యర్థిపై ఎదురుదాడికి దిగింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 44 బంతుల్లో 73 పరుగులుచేసాడు. ఎనిమిదిఫోర్లు, రెండుసిక్సులుసాధించాడు. మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 36 పరుగులుచేసాడు. స్టోయినిస్ 15 బంతుల్లో 35పరుగులుచేసి చెలరేగారు. ఓదశలో ఆసీస్‌సులువుగా గెలుస్తుందనిపించింది. చివరిలోమార్క్‌వుడ్ 3 వికెట్లుతీసాడు. ఆసీస్ లక్ష్యానికి తొమ్మిదిపరుగుల దూరంలోనే నిలిచిపోయింది. ఇంగ్లండ్ బౌలర్లలో మార్క్‌వుడ్ ఆసీస్‌పతనం శాసించాడు. రీస్‌టాప్లే,శామ్‌కరన్ తలో రెండువికెట్లు, ఆదిల్‌రషీద్ ఒకటివికెట్‌తీసారు. ఇక ఇంగ్లండ్‌బ్యాటర్ హేల్స్‌కు మాన్ ఆఫదిమ్యాచ్ అవార్డువచ్చింది. తదుపరిమ్యాచ్ బుధవారం జరుగుతుంది.



# వెండి నగలు, నాణేలకు హాల్‌మార్కింగ్?


**ముంబై, అక్టోబరు 9:** బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ అవసరం. ఈ నియమాలు మనందరికీ తెలుసు. అయితే వెండి ఆభరణాలు, నాణేల హాల్‌మార్కింగ్ కూడా తప్పనిసరి కాదా? అనే ప్రశ్న తలెత్తుతోంది. పండుగసీజన్ నేపథ్యంలో బంగారం, వెండి ఆభరణాలు జోరుగా కొనసాగుతున్నాయి. వెండి ఆభరణాలకు హాల్‌మార్క్ ఎందుకు లేదన్న ప్రశ్న కూడా తలెత్తవచ్చు. విని



యోగదారులు స్వచ్ఛమైన ఆభరణాలను పొందాలంటే హాల్‌మార్క్ తప్పనిసరి చేసింది కేంద్రం. ఈ నిబంధనలు జూన్ 1, 2022న అమల్లోకి వచ్చింది. ఈ తేదీ తర్వాత ఏ నగల వ్యాపారి హాల్‌మార్క్ లేకుండా బంగారు ఆభరణాలను విక్రయించలేరు. బ్యూరోఆఫ్‌ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) ప్రకారం నగల వ్యాపారి హాల్‌మార్క్ ఉన్న వెండి ఆభరణాలను మాత్రమే విక్రయించడం తప్పనిసరి కాదు. ఎవరైనా స్వర్ణకారుడు హాల్ మార్కింగ్‌తో వెండి ఆభరణాలు విక్రయించాలనుకుంటే విక్రయించుకోవచ్చు. కానీ ప్రభుత్వం నుంచి తప్పనిసరిగా ఉండాలనే నిబంధన లేదు. దీంతో ఆభరణాల స్వచ్ఛత పెరిగి కస్టమర్లలో నగల వ్యాపారిపై నమ్మకం పెరుగుతోంది. కస్టమర్ కోరుకుంటే అతను ఆభరణాల వ్యాపారి నుంచి హాల్‌మార్కింగ్ కోరవచ్చు. దీని కోసం స్వర్ణకారుడు హాల్ మార్కింగ్ కోసం కొంత రుసుము వసూలు చేస్తారు. కస్టమర్‌కు హాల్‌మార్కింగ్ కావాలనుకుంటే నగల వ్యాపారి ఆభరణాలను తయారు చేసి హాల్‌మార్క్ పరీక్షా కేంద్రానికి పంపుతాడు. అప్పుడు హాల్ మార్కింగ్ ఛార్జీని జోడించి ఆభరణాలు కస్టమర్‌కు అందచేస్తాడు. బంగారంపై హాల్ మార్కింగ్ గుర్తు ఉన్నట్లే, వెండి ఆభరణాలకు కూడా హాల్‌మార్కింగ్ గుర్తు ఉంటుంది. బిఐఎస్ గుర్తుతో ఆభరణాలపై సిల్వర్ అని రాయబడుతుంది. వెండి స్వచ్ఛత గ్రేడ్ లేదా ఫైన్‌నెస్ కూడా రాయబడుతుంది. హాల్ మార్కింగ్ చేసే కేంద్రం, ఆ కేంద్రం గుర్తింపు గుర్తును వెండి నగలకు అతికిస్తారు. దీంతో పాటు వెండి ఆభరణాలపై నగల వ్యాపారి గుర్తు లేదా తయారీదారు గుర్తింపు గుర్తును కూడా ముద్రించాల్సి ఉంటుంది. వెండి ఆభరణాల హాల్ మార్కింగ్‌తో, ఏ గ్రేడ్ ఆభరణా లను కొనుగోలు చేశారో వినియోగదారుడికి తెలుస్తుంది. స్వర్ణకారులు తరచుగా వెండికి సీసం పదార్థాన్ని జోడిస్తారు. ఇది వెండి నగలు లేదా పాత్రలను తయారు చేయడానికి సులభతరం అవుతుంది. చాలా మంది ప్రజలు తినడానికి, తాగడానికి వెండి పాత్రలను ఉపయోగిస్తారు. అంటువంటి పరిస్థితిలో ఆ పాత్రలో ఎక్కువ సీసం ఉంటే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. హాల్‌మార్కింగ్ చేస్తే వెండి ఆభరణాలు, పాత్రల్లో సీసం ఎంత ఉందో తెలుస్తుంది. దీంతో వెండిస్వచ్ఛత గురించి కూడా కస్టమర్లకు సమాచారం అందుతుంది.


# యుఎస్ ఐటి దిగ్గజం రివర్స్ గేర్

**వాషింగ్టన్, అక్టోబరు 9:** ప్రస్తుతం ఐటి కంపెనీల్లో కోల్డ్ వార్ నడుస్తోంది. ఉద్యోగులకు యజమాన్యాలకు మధ్య ఇది గ్యాప్ పెంచుతోంది. ఇదే క్రమంలో అమెరికాకు చెందిన ప్రఖ్యాత టెక్ కంపెనీ కూడా జతకట్టింది. కరోనా తర్వాత పరిస్థితులు నార్మల్ అవుతాయని భావించిన కంపెనీలకు అనుకోని కష్టాలు వచ్చిపడ్డాయి. ఆర్థిక ప్రభావం ఉన్నప్పటికీ భారత్‌లోని ఐటి రంగం మాత్రం గత 3 యేళ్లుగా అభివృద్ధి చెందుతూనే ఉంది. కానీ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఐటి రంగాన్ని పరోక్షంగా ప్రభావితం చేస్తోంది. ఇవిగో ఉద్యోగాలు అంటూ చేతిలో ఆఫర్ లెటర్లు పెట్టిన కంపెనీలు ఇప్పుడు వాటిని క్యాన్సిల్ చేసేస్తున్నాయి. అసలు ఎంపిక చేసుకున్న తర్వాత వారిని ఎందుకు పిలవడం లేదు? భారతీయ ఐటి కంపెనీలకు ఏమైంది? కొత్త ప్రాజెక్టులకు గ్లోబల్ మందగమనం, ఇప్పటికేఉన్న ప్రాజెక్ట్‌లలో తగినంత నగదు ప్రవాహ మార్జిన్‌ల కారణంగా భారతీయ ఐటి కంపెనీలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నాయి. దీని వల్ల విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రాలు ఎంపిక చేసుకున్న ఉద్యోగులను కూడా తిరస్కరిస్తున్నాయి. అమెరికాకు చెందిన యాక్సెంచర్ కూడా క్యాంపస్ ప్లేస్‌మెంట్ ద్వారా అక్టోబరు 2021లో ఎంపిక చేసుకుంది. వివిధ కారణాల చేత వారికి అందించిన ఆఫర్ లెటర్లను కంపెనీలు రిజెక్ట్ చేస్తున్నాయి. చేస్తున్నాయి. చాలా నెలల తర్వాత ఆన్‌బోర్డింగ్ లేకుండానే సెప్టెంబరు 30 ఇచ్చిన లేఖలో వారి నియామకాన్ని 2023కి వాయిదా వేసింది. ఈ విషయంపై యాక్సెంచర్ కానీ, కళాశాలలు యాజమాన్యాలు కానీ బాధ్యత స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని బాధిత గ్రాడ్యుయేట్లు చెబుతున్నారు. ఇక విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, యాక్సెంచర్ కంపెనీల్లో చేరేందుకు తమ పాత కంపెనీని వదిలి వెళ్లిన చాలా మందికి ఇప్పుడు ఉద్యోగం లేకుండా పోవడం బాధాకరం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గడ్డు పరిస్థితుల కారణంగా కేవలం భారతీయ ఐటి కంపెనీలకే కాకుండా, గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజాలు కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ కంపెనీలు కొత్త ఉద్యోగుల నియామకాన్ని పూర్తిగా నిలిపివేశాయి.




# ఇకపై చెక్ బౌన్స్ కేసుల్లో కొత్త రూల్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** చెక్ బౌన్స్ విషయంలో కఠినచర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రిత్వ శాఖకు పరిశ్రమల విభాగం పిహెచ్‌డిసిసిఐ సూచించింది. చెక్ బౌన్స్ విషయంలో బ్యాంకు నుంచి చెక్కు జారీచేసిన వారి ఉపసంహరణను కొన్ని రోజుల పాటు నిలిపి వేయాలని పరిశ్రమ సంఘం తెలిపింది. ప్రభుత్వం అటువంటి చట్టాన్ని తీసుకురావాలని, చెక్కు చెల్లించని తేదీ నుంచి 90 రోజుల లోపు ఇరు పక్షాల మధ్య మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించాలని పిహెచ్‌డిసిసిఐ తెలిపింది. ఓ నిర్ధిష్ట బ్యాంకులో నిర్ధిష్టవ్యక్తికి నిర్ణీత మొత్తంచెల్లించాలని కోరుతూ బేషరతుగా ఇచ్చిన లిఖిత పూర్వక ఆర్డరు చెక్కు అంటారు. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్ చట్టం



సెక్షన్ 6 ప్రకారం బ్యాంకు పేరిట రాసి ఇచ్చిన బిల్ ఆఫ్ ఎక్ఛేంజ్. చెక్కు గ్రహీతకు బ్యాంకు వారు చెక్కు రాసి ఇచ్చిన వ్యక్తి ఖాతాలో సరిపడ డబ్బు ఉన్నప్పుడు దానిని స్వీకరించి డబ్బు చెల్లిస్తారు. చెక్కును ఎండార్స్‌మెంట్ ద్వారాగాని స్వాధీనం చేయడం ద్వాఆర గానీ బదిలీ చేయవచ్చు. ఆర్థిక వ్యవస్థలో లావాదేవీలు నిర్వహించబడ డానికి చెక్కు అనేది చాలా ముఖ్యమైనదిగా సాధనం. ఆర్థిక లావాదేవీల్లో ఈ చెక్కు కీలక పాత్ర పోషిస్తోంది. వివిధ రకాల కొనుగోలుదారులు చేసే చెల్లింపుల కోసం దీనిని ఉపయోగిస్తారు. చెక్కునువ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వాలు వినియోగిస్తుంటాయి. అంతర్గతంగా ఒక ఖాతా నుంచి మరొక ఖాతాకు నగదును బదిలీ చేయడానిక లేదా నగదును తీసుకోవడానికి ఈ చెక్కును వినియోగిస్తారన్న విషయం విదితమే. సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతా కలిగిన వ్యక్తి చెక్కులను బ్యాంకు నుంచి తీసుకోవచ్చు. పలు రకాల చెల్లింపుల కోసం ఈ చెక్కులను వినియోగించవచ్చు. అయితే కొన్ని సందర్భాల్లో జారీచేసిన చెక్కు బౌన్స్ అవుతుంటుంది. ఇందుకు పలు రకాల కారణాలు ఉంటాయి.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 291 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

# వీనస్ పైప్స్ అండ్ ట్యూబ్స్ ఇన్వెస్టర్లకు భారీ రిటర్న్‌లు

**ముంబై, అక్టోబరు 9:** వీనస్ పైప్స్ అండ్ ట్యూబ్స్ కంపెనీ ఐపిఒ నాలుగు నెలల కింద మే 24న మార్కెట్లో లిస్ట్ అయింది. ఇష్యూ సమయంలో కంపెనీ షేరు ధర రూ.326గా ఉంది. అప్పట్లో 4శాతం ప్రీమియంతో రూ.337.50కు జాబితా చేయబడింది. ఈ క్రమంలో స్టాక్ 92 శాతం పెరిగింది. స్టాక్ తాజాగా యేడాది గరిష్టధర అయిన రూ.652కు చేరింది. రానున్న కాలంలో కూడా కంపెనీ షేరు ధర తన పరుగున కొనసాగిస్తుందని సెంట్రమ్ బ్రోకరేజ్ అంచనా వేసింది. అలా స్టాక్‌కు రూ.764 స్థాయికి చేరుకుంటుందని వెల్లడిస్తూ బై రేటింగ్ అందించింది. కంపెనీ ప్రస్తుతం దేశంలో రెండవ అతిపెద్ద తయారీదారుగా అవతరించిందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రస్తుతం కంపెనీ ఎబిటా మార్జిన్ రత్నమణి పైప్స్ కంటే తక్కువగా ఉందని వెల్లడించింది. ఐపిఒ నుంచి సేకరించిన నిధులను కంపెనీ ప్రాజెక్ట్‌ల కోసం ఉపయోగిస్తోంది. వీనస్ పైప్స్ అండ్ ట్యూబ్స్ గుజరాత్ కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ. ఇది స్టెయిన్‌లెస్ స్టీల్ పైప్స్, ట్యూబ్‌ల తయారీ, ఎగుమతి వ్యాపారంలో నిమగ్నమై ఉంది. ప్రస్తుతం కంపెనీ కెమికల్స్, ఇంజినీరింగ్, ఫెర్టిలైజర్స్, ఫార్మాస్యూటికల్స్, పవర్, ఫుడ్ ప్రాసెసింగ్, పేపర్, ఆయిల్ అండ్ గ్యాస్ వంటి రంగాల్లోని కంపెనీల అవసరాల కోసం వీనస్ బ్రాండ్ పేరుతో ఉత్పత్తులను సరఫరా చేస్తోంది.



# వాణిజ్యం

## క్వాంట్ మ్యూచువల్ ఫండ్స్ రిటర్న్స్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెరుగుతున్నాయి. క్వాంట్ మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్వాంట్ యాక్టివ్ ఫండ్, క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్, క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ ఉన్నాయి. ఈ మ్యూచువల్ ఫండ్‌లు గత 5 సంవత్సరాలలో 20శాతం, లేదా అంతకంటే ఎక్కువ కార్గ్‌ని అందించాయి. దాదాపు 3.5సంవత్సరాలలో పెట్టుబడిదారుడి డబ్బును రెట్టింపు చేశాయి. గత 5 సంవత్సరాలలో క్వాంట్ టాక్స్ ప్లాన్ గ్రోత్ ప్లాన్, క్వాంట్ యాక్టివ్ ఫండ్ 22 శాతం కంటే ఎక్కువ కార్గ్‌ని నమోదు చేశాయి. క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ గ్రోత్ ప్లాన్ గత 5 సంవత్సరాలలో సుమారు 20 శాతం కార్గ్ నమోదు చేసింది. క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్‌లో ఐదేళ్ల క్రితం రూ.లక్షల ఇన్వెస్ట్ చేసి ఉంటే ప్రస్తుతం 2.60లక్షలకు పెరిగి ఉండేది. క్వాంట్ యాక్టివ్ ఫండ్, క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్, క్వాంట్ మిడ్‌క్యాప్ ఫండ్ దాని పెట్టుబడిదారులకు 20శాతం లేదా అంతకంటే ఎక్కువ రాబడిని ఇచ్చిందని ప్రాఫిషియెంట్ ఈక్విటీస్ వ్యవస్థాపకుడు అండ్ డైరెక్టర్ అన్నారు. క్వాంట్ యాక్టివ్ ఫండ్ జనవరి 2013న ప్రారంభమైంది. క్వాంట్‌యాక్టివ్ ఫండ్ డైరెక్ట్-గ్రోత్ నిర్వహణలో ఉన్న ఆస్తులు జూన్ 30, 2022 నాటికి 2856.6 కోట్ల రూపాయలుగా ఉన్నాయి. ఫండ్ ఎక్స్‌పెన్స్ రేషియో




0.58శాతం, ఇది అదే కేటగిరీలోని మెజారిటీ ఇతర ఫండ్‌ల కంటే తక్కువగాఉంది. మునుపటి ఐద సంవత్సరాలలో ఫండ్ వార్షిక సిప్ రాబడి 31.88 శాతంగా ఉంది. గత సంవత్సరంలో ఫండ్ రాబడి 12.65 శాతం నమోదు చేసింది.

# సెబి నిర్ణయంతో పెరగనున్న స్టాక్ బ్రోకరేజ్ ఫీజులు !

**ముంబై, అక్టోబరు 9:** దేశంలోని స్టాక్‌మార్కెట్ల పనితీరు, పెట్టుబడిదారుల రక్షణకు సంబంధించిన విషయాలను సెబి చూసుకుంటుంది. ఇందులో భాగంగా సెబి తాజాగా కొత్త నిబంధనలను ప్రవేశపెడుతోంది. వీటి అమలు వల్ల ఇన్వెస్టర్లు బ్రోకరేజ్ ఛార్జీలు పెరగవచ్చని జెరోధా సంస్థ సిఇఒ నితిన్ కామత్ వెల్లడించారు. పెట్టుబడిదారుల భద్రతను పెంచే పనిలో భాగంగా కొత్త నిబంధనను అమ ల్లోకి తెచ్చింది. వీటి ప్రకారం బ్రోకరేజ్ సంస్థలు తమ డీమ్యాట్ ఖాతాలో వినియో గించని మొత్తాన్ని కస్టమర్‌ల బ్యాంకు ఖాతాకు తిరిగి చెల్లించాల్సి ఉంటుందని ప్రకటించాయి. దీని కారణంగా కంపెనీలకు ఖర్చులతో పాటు ఆపరేటింగ్ రిస్క్ పెరుగుతుందని నితిన్ కామత్ అన్నారు. దీని వల్ల ఆదాయంపై ప్రభావంపడుతుందని అన్నారు. ఇదే సమయంలో కంపెనీలురోజువారీ వర్కింగ్ కేపిటల్ కోసం మరింత సొమ్మును సమీకరించుకోవాల్సి రావచ్చని అభిప్రాయపడ్డారు. తాజా నిబంధనల ప్రకారం బ్రోకరేజ్ కంపెనీలు ప్రతి నెల మొదటి శుక్రవారం ఇన్వెస్టర్ల అకౌంట్లో మిగిలిన బ్యాలెన్స్ తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ రెండు ఎంపికల్లో ఏది కావాలనే విషయాన్ని కస్టమర్లే ఎంచుకోవచ్చని సెబి వెల్లడించింది. ట్రేడింగ్ ఖాతాల్లోని నిధులు సురక్షితంగా ఉన్నాయని ఇది నిర్ధారిస్తుంది. అయితే నిబంధన కస్టమర్ భద్రతకు మంచివే అయినప్పటికీ, ఫలితంగా బ్రోకరేజ్‌రేట్లపై ఒత్తిడి పెరుగుతుందని కామత్ చెప్పారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14